

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★

సంపుటి 08, సంచిక: 131 | శుక్రవారం | 11-04-2025 | ఖమ్మం

Published from: **Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar**

పేజీలు: 12+8 | వెల రూ. 5.00

మహాత్మా ఫూలే భారత ఆత్మగౌరవ శిఖరం

శపథాలు చెల్లుబాటుకు చేతలు ప్రధానం

లోపలి పేజీల్లో

యంగ్ ఇండియా స్కూల్
నా బ్రాండ్

త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం

- విద్యార్థుల్లో స్కిల్స్ పెంచేందుకే యంగ్‌ఇండియా స్కూల్
- దేశానికే రోల్‌మోడల్‌లా ఉండేలా ఏర్పాటు చేస్తాం
- తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు
- కెజి నుంచి పిజి వరకు నిధులకు ఇబ్బందులు ఉండవు
- యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. కిలో బియ్యం రెండు రూపాయలకే ఇచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌ది. ఐటిని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుది. ఆరోగ్యశ్రీని తీసుకొచ్చిన ఘనత వైఎస్‌ఆర్‌ది. అలాగే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ అంటే అందరికీ నేనే గుర్తుకొస్తా. ఇదే నా బ్రాండ్. మరికొందరు తెలంగాణ ఉద్యమాన్ని తమ బ్రాండ్‌గా చెప్పుకుని పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఒలింపిక్స్‌లో చిన్న చిన్న దేశాలు కూడా మెడల్స్ సాధిస్తున్నాయి. మనం దేశం ఎందుకు సాధించలేకపోతుంది?

– సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

త్వరలో ప్రభుత్వ స్కూళ్లలో కూడా ప్రీ స్కూల్ విధానం ప్రారంభిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలోని గ్రేహౌండ్స్ క్యాంపస్ సమీపంలో నిర్మించిన 'యంగ్ ఇండియా పోలీసు స్కూల్'ను గురువారం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థుల్లో స్కిల్స్ పెంచేందుకే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్స్ తీసుకొస్తున్నామని అన్నారు. సైనిక్ స్కూల్స్ తరహాలో ఈ స్కూల్స్ నిర్మిస్తామని ప్రకటించారు. దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పోలీస్ స్కూల్ అంటేనే ఓ బ్రాండ్‌గా తయారు కావాలని ఆకాంక్షించారు. యంగ్ ఇండియాలో తరువాయి 2లో

ఎల్లో అలర్ట్

- రాష్ట్రంలో మూడు రోజులు వర్షాలు
- గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
- పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వడగళ్ల వాన
- అక్కడక్కడా క్యుములోనింబస్ మేఘాలు

వాతావరణ శాఖ వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాగల రెండు, మూడు రోజుల పాటు వాతావరణం ఇదే విధంగా ఉండే అవకాశం ఉందన్నారు. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్లతో తరువాయి 2లో

చరిత్రలోనే ప్రప్రథమంగా సన్నబియ్యం

ప్రతి గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ

నాణ్యమైన విత్తనం

03

కంచ గచ్చిబౌలి భూముల్లో
కేంద్ర సాధికారక కమిటీ

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన బృందం
- హెచ్‌సియు విద్యార్థుల కమిటీ, ప్రభుత్వ అధికారులతో భేటీ
- కమిటీకి నివేదిక సమర్పించిన ప్రభుత్వం

ప్రజాపక్షం/హైదరాబాద్/రంగారెడ్డి

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారుల భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీకి నివేదిక సమర్పించారు. భూమిని పరిశీలించేందుకు సిద్ధాంత్ దాస్ నేతృత్వంలో మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ చంద్రప్రకాశ్ గోయల్, మాజీ మహారాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ సునీల్ లిమయేలు సభ్యులుగా ఉన్న కేంద్ర సాధికారిక కమిటీ బుధవారం హైదరాబాద్‌కు విచ్చేయగా, గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ఇది కొనసాగింది. సిఎస్ శాంతికుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టిజిఐఐసి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి, డిజిపి జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు కేంద్ర సాధికారిక కమిటీ సమావేశానికి హాజరయ్యారు. కాగా, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. గురువారం ఉదయం భూములను సందర్శించిన కమిటీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసిహెచ్‌ఆర్‌డిలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. తాజ్ కృష్ణలో బిఆర్‌ఎస్ నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, తరువాయి 2లో

నియమాలు ఉల్లంఘన

మాజీ మంత్రి హరీశ్‌రావు

కంచ గచ్చిబౌలి భూముల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియమ నిబంధనలను ఉల్లఘించిందని, పండుగ, సెలవు రోజుల్లో పర్యావరణ విధ్వంసం చేసిందని బిఆర్‌ఎస్ మాజీమంత్రి టి. హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చిన 'కేంద్ర సాధికారిక కమిటీ'ని వారు బస చేసిన హోటల్‌లో హరీశ్‌రావు నేతృత్వంలోని బిఆర్‌ఎస్ బృందం తమ నివేదికను సమర్పించింది. అనంతరం తరువాయి 2లో

దొంగే దొంగన్నట్లుగా...

బిఆర్‌ఎస్ తీరుపై బిజెపి ఫైర్

బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో భూములను అడ్డగోలుగా అమ్మేశారు. ఇప్పుడు దొంగనే దొంగ అని అరిచినట్లు ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు హెచ్‌సియు భూములపై ఎందుకు సమీక్ష చేయలేదు? వాటిని రికార్డుల్లోకి ఎందుకు ఎక్కించలేదు? భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. హెచ్‌సియు భూములను కాపాడాలని మేము కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశాం. ఇంచు భూమి పోకుండా విద్యార్థుల తరఫున పోరాడతాం' అని బిజెపి ఎంపి రఘునందన్ రావు మీడియాతో అన్నారు.

చిట్ ఫండ్ కంపెనీల భరతం పట్టేలా
కఠిన చట్టాలు చేయాలి

- అగ్రిగోల్డ్, సహారా వంటి కంపెనీల ఆర్థిక నేరాలపై సిట్‌తో విచారణ జరిపించాలి
- ఆ కంపెనీల ఆస్తులు, డిపాజిట్లను సీజ్ చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని డిమాండ్
- ఇందిరాపార్క్ వద్ద అక్షరా చిట్‌ఫండ్ కంపెనీల బాధితుల ధర్నా

ప్రజాపక్షం/హైదరాబాద్

సైబర్ నేరస్తుల కంటే ప్రమాదకరంగా చిట్టీల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న చిట్‌ఫండ్ కంపెనీల భరతం పట్టేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలను తీసుకురావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో చిట్‌ఫండ్ కంపెనీలు, అగ్రిగోల్డ్, సహారా వంటి కంపెనీల ఆర్థిక నేరాలపై సిట్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన కంపెనీల ఆస్తులు, డిపాజిట్లను సీజ్ చేసి మోసపోయిన అమాయక ప్రజలకు అందజేసి వారికి న్యాయం చేయాలని కోరారు. హైదరాబాదులోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద గురువారం అక్షర చిట్ ఫండ్ కంపెనీ బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనంనేని సాంబశివరావు, తరువాయి 2లో

గడచిన పదేళ్లలో...
దేవుడి సొమ్మూ దోచుకున్నారు

- యథేచ్ఛగా వందల కోట్లు దోపిడీ
- లడ్డు, పార్కింగ్, దర్శనం పేర్లతో నకిలీ టికెట్ల దందా
- రోజురోజుకు వెలుగు చూస్తున్న కుంభకోణాలు
- బల్కంపేట, చెర్వుగట్టు దేవాలయాల్లో బయటపడ్డ బాగోతం

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్‌ఎస్ హయంలో దేవాదాయ శాఖలో దేవుని సొమ్మును పదేళ్లపాటు దోచుకున్నారు. పదేళ్లలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.వందల కోట్లలో దోపిడి యథేచ్ఛగా కొనసాగించారు. క్షేత్రస్థాయి దేవాలయాల్లో నిధుల గురించి అడిగే నాథుడే లేకుండా పోయాడు. లడ్డూ, ప్రసాదాలు, పార్కింగ్ ఫీజు, దర్శనం, ప్రవేశ రుసుం కింద నకిలీ టికెట్ల దందాకు తెరలేపారు. కింది స్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోడమా లేక తమ ప్రభుత్వమే కదా అనే ధీమాతో గల్లీ నుంచి జిల్లా స్థాయి నేతలు ఈ కుంభకోణాలకు పాల్పడినట్లు తెలుస్తుంది. ఇందులో రాజకీయ నేతలతో పాటు దేవాదాయ శాఖ ఉద్యోగుల హస్తం కూడా ఉందని తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేవాదాయ శాఖ క్షేత్రస్థాయిలో దృష్టి సారించడంతో రాష్ట్రంలోని ఆయా దేవాలయాల్లో తరువాయి 2లో

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి
అడ్వయిజరీ కమిటీ

- చైర్మన్‌గా వినోద్‌కుమార్, వైస్ చైర్మన్‌గా మంద బీంరెడ్డి
- సమగ్ర ఎన్‌ఆర్‌ఐ పాలసీపై అధ్యయనం
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ప్రజాపక్షం/హైదరాబాద్

గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్‌ఆర్‌ఐ పాలసీపైన అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వయిజరీ కమిటీని నియమించింది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ చైర్మన్‌గా ఇండియన్ ఫారిన్ సర్వీస్ రిటైర్డ్ అధికారి, అంబాసిడర్ బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ గా గల్ఫ్ వలసల నిపుణులు మంద భీంరెడ్డిలను ప్రభుత్వం నియమించింది. జిఎడి ప్రోటోకాల్, ఎన్‌ఆర్‌ఐ విభాగానికి చెందిన తరువాయి 2లో

ఢిల్లీకి ఉగ్రవాది రాణా

- కట్టుదిట్టమైన భద్రత మధ్య అమెరికా నుంచి భారత్‌కు తరలింపు
- పటియాలా కోర్టులో హాజరుపర్చనున్న ఎన్ఐఎ
- ఆ తరువాత తీహార్ జైలుకు
- ఎన్ఐఎ తరఫున న్యాయవాదిగా నరేంద్రమాన్ నియామకం

న్యూఢిల్లీ : ముంబైలో ఉగ్రవాదులు జరిపిన దాడి కేసులో ప్రధాన సూత్రధారి, పాకిస్థాన్‌లో పుట్టిన కెనడా జాతీయుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా (64)ను కట్టుదిట్టమైన భద్రతమధ్య అమెరికా నుండి ఢిల్లీకి తీసుకువచ్చారు. పటియాలా ప్రత్యేక కోర్టులో హాజరుపరచి న్యాయపరమైన సాధారణ ప్రక్రియ పూర్తిచేశాక రాణాను తీహార్ జైలులో హై సెక్యూరిటీ ప్రిజన్‌వవార్డుకు తరలిస్తారు. తీహార్ జైలు అధికారులు ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లూ చేశారు. కోర్టు ఉత్తర్వులకోసం జైలు అధికారులు ఎదురుచూస్తున్నారు. ఈ కేసును పూర్తిచేయడానికి ఎన్ఐఎ తరఫున నరేంద్రమాన్‌ను ప్రభుత్వం న్యాయవాదిగా నియమించింది. ముంబైలో ఉగ్రవాదులు దాడులు చేసిన తర్వాత గడచిన 17 సంవత్సరాలుగా భారత ప్రభుత్వం రాణాను దేశానికి తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేస్తూ వచ్చింది. ఎట్టకేలకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ ఐఎ) అధికారులు గురువారంనాడు రాణాను ఢిల్లీకి తరలించారు. అక్కడినుండి అతడిని ఎన్ఐఎ కేంద్ర కార్యాలయానికి తీసుకువెళ్ళినట్లు సమాచారం. తర్వాత అతడిని ఎన్ఐఎ న్యాయమూర్తి తరువాయి 2లో

వక్ఫ్ సవరణ చట్టం పిటిషన్లపై
16న విచారణ

సుప్రీంకోర్టులో మొత్తం పది పిటిషన్లు

సిపిఐ, ఎంఐఎం, ఆప్ సహా పలువురు వ్యాజ్యాలు దాఖలు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన వివాదాస్పద వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పది పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిల్లో ఎఐఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ దాఖలు చేసిన పిటిషన్ కూడా ఉంది. ఈ పిటిషన్లన్నింటిపై ఈనెల 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం అవుతుంది. సుప్రీంకోర్టు వెబ్‌సైటు గురువారంనాడు ఈ విషయం వెల్లడించింది. 2025 వక్ఫ్ (సవరణ) బిల్లు రాజ్యాంగ చెల్లుబాటును ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో అనేకమంది పిటిషన్లు దాఖలు చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నాయకత్వానగల ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరుపుతుంది. జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ కూడా ఈ త్రిసభ్య ధర్మాసనంలో సభ్యులుగా ఉంటారు. భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా కూడా ఈ చట్టం రాజ్యాంగ తరువాయి 12లో

సమానత్వం, గౌరవం పాటిస్తేనే
అమెరికాతో చర్చలు

- లేకపోతే తాడోపేడో
- చైనా హెచ్చరిక
- బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ తమవద్ద చెల్లవని స్పష్టీకరణ

బీజింగ్ : సమానత్వం, గౌరవం, పరస్పర వాణిజ్య ప్రయోజాలకు విలువ ఇచ్చినప్పుడే సుంకాల విషయంపై అమెరికాతో చర్చలకు తాము సిద్ధపడతామని గురువారంనాడు చైనా ప్రకటించింది. బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ తమవద్ద చెల్లవని పేర్కొంది. సంకుచిత, సాధారణ రీతుల్లో చైనాపై మొత్తం 125 శాతం సుంకాలు విధించి, మిగిలిన దేశాలపై సుంకాలు అమలును 90 రోజులు వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం రాత్రి ప్రకటించారు. దీంతో చైనా తన పొరుగుదేశాలపైనా, యూరప్ దేశాలపైనా వ్యాపార దృష్టి మళ్ళించింది. వారి మద్దతు కోరుతోంది. యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వోండెర్ లేయన్‌తో చైనా ప్రధానమంత్రి లీ క్వియాంగ్ టెలిఫోన్ సంభాషణ జరిపారు. వారి మద్దతు కోరారు. యూరోపియన్ యూనియన్‌తో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా ఉందని ఆయన చెప్పినట్లు జిన్హువా వార్తాసంస్థ ప్రకటించింది. యూరప్‌తో అనాదిగా చైనాకు తరువాయి 12లో

పా(కా)ల కూట విషం

- విచ్చల విడిగా కల్తీ
- ఉత్పత్తికి, వినియోగానికి బోలెడంత తేడా
- పాల కల్తీపై కరువైన నిఘా
- కానరాని ఫుడ్‌సెఫ్టీ అధికారుల తనిఖీలు



ప్రజాపక్షం/భద్రాచలం

కనిపించే తెల్లనివన్ని పాలూ కూడా.. నల్లనివన్ని నీళ్లు కాదన్నట్లు ప్రస్తుత పరిస్థితులు దాపురించాయి. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా కల్తీపాల వ్యాపారం రాజ్యమేలుతోంది. విషపూర్తి పాలను తయారు చేస్తూ వేలాది లీటర్లు విక్రయిస్తున్నారు. జిల్లాలో ఉత్పత్తి అయ్యే పాలకు, నిత్యం వినియోగించే పాల లెక్కలు బోలెడంత వ్యత్యాసం ఉంది. కల్తీ పాలను పోస్తూ పిల్లలు, పెద్దల పాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ వ్యవహారంపై నిఘా పెట్టాల్సిన అధికారులు ఏ ఒక్కరోజు కూడా తనిఖీలు చేసినట్లు కనిపించడం లేదు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జీవాల లెక్కల ప్రకారం సుమారుగా గేదెలు 1.25వేలు ఉండగా, ఆవులు 2 లక్షల వరకు ఉన్నాయి. వీటిలో పాలిచ్చేవి 1 లక్ష వరకు ఉంటాయి. ఒక్కొక్క పశువు సగటున 2 లీటర్ల పాలు ఇచ్చినా ప్రతీ రోజు 2 లక్షల లీటర్ల పాల మాత్రమే ఉత్పత్తి జరుగుతోంది. కానీ జిల్లా వ్యాప్తంగా ఇంటి అవసరాల, హోటళ్లు, మిఠాయి దుకాణాలు కలిపి సుమారు 3.50 లక్షల నుండి 4 లక్షల లీటర్ల పాల వాడకం జరుగుతున్నట్లు తెలుస్తోంది. పాలిచ్చే పశువులు, ప్రక్కన జిల్లాల నుండి వచ్చే పాలు సుమారు 2.10 లక్షల లీటర్లు మాత్రమే ఉంటే, పాలు అత్పత్తి చేసే కంపెనీలు సుమారుగా 30వేల నుండి తరువాయి 12లో

ప్రపంచం
WORLD NEWS

హసీనాకు బంగ్లాదేశ్ కోర్టు తాజా అరెస్టు వారెంట్

ఢాకా : పదవీచ్యుతురాలైన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనాకు ఆ దేశ కోర్టు ఒకటి తాజాగా మరో అరెస్టు వారెంటు గురువారంనాడు జారీ చేసింది. ఆమెతోపాటు ఆమె కుమార్తె సైమా వాజెద్ పుతుల్, మరో 17 మందికి కూడా ఈ వారెంట్లు జారీ అయ్యాయి. ఇప్పటికే హసీనా కుటుంబ సభ్యుల బ్యాంకు అకౌంట్లను కూడా స్తంభింపజేశారు. అల్లరిమూకలు బంగ్లాదేశ్‌లో వారి ఇళ్ళపై దాడులు చేసి వాటిని ధ్వంసం చేశారు. హసీనా ప్రస్తుతం భారత్‌లోని ఒక గుర్తుతెలియని ప్రదేశంలో తలదాచుకున్నారు. ఒక నివాసిత ప్రాంతాన్ని అక్రమ పద్ధతులలో స్వాధీనం చేసుకున్నారన్న ఆరోపణలపై సమర్పించిన ఛార్జ్‌షీటును ఢాకా మెట్రోపాలిటన్ స్పెషల్ జడ్జ్ జాకీర్ హుస్సేన్ గాలిబ్ విచారణకుగాను తీసుకున్నారు. బంగ్లాదేశ్ అవినీతి వ్యతిరేక కమిషన్ ఈ ఛార్జిషీటు కోర్టులో దాఖలు చేసింది.

ఉక్రేన్ యుద్ధంలో పట్టుబడిన ఇద్దరు చైనా సైనికులు

జెలెన్‌స్కీ ఆరోపణకు చైనా తీవ్ర ఖండన

కీవ్ : ఉక్రేన్‌కు వ్యతిరేకంగా రష్యా చేస్తున్న యుద్ధంలో 155 మంది చైనా సైనికులు కూడా భాగం పంచుకుంటున్నారని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. రష్యా తరపున యుద్ధంలో పాల్గొనేందుకు మానవ వనరులను చైనా సరఫరా చేస్తోందని ఉక్రేన్ మొదటిసారి అధికారికంగా ఆరోపించింది. ఉక్రేన్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న యుద్ధంలో చైనీయులు అనధికారికంగా పాల్గొంటున్నారన్న విషయాన్ని పునరుద్ఘాటించారు. తూర్పు ఉక్రేన్ డోనెట్స్క్ ప్రాంతంలో ఇద్దరు చైనీయులను యుద్ధంలో అరెస్టు చేసినట్లు జెలెన్‌స్కీ మంగళవారంనాడు చెప్పారు. ఉక్రేన్ రక్షణమంత్రి ఆండ్రీ సైబిహా కూడా చైనీయులు రష్యా తరపున పోరాడుతున్నారని ఆరోపించారు. చైనీయులు రష్యా తరపున యుద్ధంలో పాల్గొన్నారని చెప్పడం అర్థరహితమని చైనా కొట్టిపారేయగా, జెలెన్‌స్కీ మాత్రం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా చేసుకుని చైనాపై ఆరోపణలు చేశారు. తమ సైన్యం ఆరుగురు చైనీయులతో యుద్ధం చేశారని, వారిలో ఇద్దరిని పట్టుకుని జైల్లో పెట్టారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని నిర్ధారించుకోవడానికి ఇంకా లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. రష్యా ఆక్రమించిన అనేక ఉక్రేన్ ప్రాంతాలలో చైనా సైనికులున్నారని ఆయన ఆరోపించారు. ఉక్రేన్‌లో శాంతిని కోరుతున్న దేశాలు ఈ విషయంపై స్పందించాలన్నారు. అమెరికా,యూరప్ సహా ప్రపంచ దేశాలను ఆయన డిమాండ్ చేశారు. చైనాకు చెందిన ఇద్దరు పౌరులు రష్యా తరపున యుద్ధం చేస్తూ తమకు పట్టుబడ్డారని ఉక్రేన్ సాక్ష్యంగా చూపిస్తున్నది. ఈ వారారంభంలో వారిద్దరినీ పట్టుకున్నట్లు పత్రికాగోష్ఠిలో జెలెన్‌స్కీ తన వాదనను గట్టిగా సమర్థించుకున్నారు. ఇంకా అనేకమంది చైనీయులు రష్యా తరపున యుద్ధంలో పాల్గొంటున్నారని తమ ప్రభుత్వం ఈ మేరకు సమాచారాన్ని సేకరించిందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా జెలెన్‌స్కీ చేసిన ఈ ఆరోపణలపై చైనా గురువారంనాడు తీవ్రంగా స్పందించింది. ఉక్రేన్ అధ్యక్షుడు అత్యంత బాధ్యతారాహిత్యంగా ప్రకటనలు గుప్పిస్తున్నారని చైనా విదేశాంగమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ విమర్శించారు. ఉక్రేన్‌లో యుద్ధం లేకుండా శాంతిస్థాపనకోసం చైనా పోషిస్తున్న పాత్రను సంబంధిత నాయకులు, దేశాలు సక్రమంగా అర్థం చేసుకోవాలన్నారు. ''ఉక్రేన్ సంక్షోభాన్ని చైనా సృష్టించలేదు, ఆ యుద్ధంతో చైనాకు ఎలాంటి సంబంధం లేదు, ఈ సంక్షోభం శాంతి యుతంగా పరిష్కారం కావాలని చాలా గట్టిగా వాదిస్తున్న దేశాలలో చైనా అగ్రస్థానంలో ఉందని చైనా అధికార ప్రతినిధి చెప్పారు. చైనా పౌరులు ఏ దేశంలోనూ ఎక్కడా సాయుధ వివాదాలలో పాల్గొనబోరనీ, వారు వాటికి చాలా దూరంగా ఉంటారని చెప్పారు. ఉత్తర కొరియా సైనికులు రష్యా తరపున ఉక్రేన్ యుద్ధంలో పాల్గొన్న విషయం ప్రపంచం అందరికీ తెలిసిందే. పైగా ఈ యుద్ధంలో 1000 మంది ఉత్తర కొరియా సైనికులు మరణించారని కూడా ఉక్రేన్ ప్రకటించింది. ఇప్పుడు చైనాపై ఆరోపణలు చేస్తున్నది. 2022 ఫిబ్రవరిలో ఉక్రేన్‌పై రష్యా పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభించింది. ఈ మూడు సంవత్సరాలలో 20 శాతం ఉక్రేన్ భూభాగాన్ని స్వాధీనం చేసుకుంది.

200కు పెరిగిన నైట్‌క్లబ్ మృతులు

శాంటో డోమింగో : ఉత్తర అమెరికాదేశం డొమినికన్ రిపబ్లిక్‌లోని శాంటో డోమింగోలోని నైట్‌క్లబ్ పైకప్పు కూలిన ఘటనలో మృతుల సంఖ్య 200కు పెరిగింది. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ప్రముఖ పాపులర్ మెరెంగ్యూ (సమయాలీన సంప్రదాయ నృత్యగానాలు) సింగర్ రబ్బీ పెరెజ్ (69) క్లబ్‌లో అందరినీ ఉర్రూతలూగించేవిధంగా పాటలు పాడుతూ అలరిస్తున్న సమయంలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆకస్మికంగా నైట్ క్లబ్ పైకప్పు కూలిపోయింది. సింగర్‌తో పాటు మృతుల్లో మాంటే క్రిస్టీ గవర్నర్ నెల్సీ క్రజ్ సహా ప్రపంచ ప్రఖ్యాత బేస్‌బాల్ ప్లేయర్ ఆక్టావియో డోటెల్ కూడా ఉన్నారు. సజీవులు కోసం వెదకినప్పటికీ ఆ ఆశలు అడుగంటాయి. మొదట చిన్నగా దుమ్ము, ధూళి కిందకు రాలడం ప్రారంభమై గ్లాసుల్లోని డ్రింక్స్‌లో పడిందని, ఆ తర్వాత మెల్లిగా ఒకటీ రెండు రాళ్ళు పెద్దవి కిందకు రాలిపడ్డాయని, భయపడి అప్రమత్తమైనవారు పారిపోగా, ఇక ఆ తర్వాత పెద్ద శబ్దంతో పైకప్పు కుప్పకూలిపోయిందని సజీవసాక్షులు చెప్పారు. ఈ క్లబ్‌లో సీటింగ్ సామర్థ్యం 700 మాత్రమే ఉండగా, మరో 1000 మంది చుట్టూ నిలబడి ఈ కార్యక్రమాన్ని తిలకిస్తున్నారని స్థానిక మీడియా ప్రకటించింది.

కఠిన చట్టాలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ అక్షర చిట్ ఫండ్, అగ్రిగోల్డ్ తదితర ఆర్థిక కుంభకోణాల విషయాలను అసెంబ్లీలో లేవనెత్తి వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు. చిట్టీల పేరుతో అమాయక ప్రజలను పట్టపగలే మోసం చేసి వేల కోట్ల రూపాయలు దండుకుని ఆస్తులు కూడపెట్టుకున్నారని, ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసుకుని బాధితులకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నియంత్రణ సరిగ్గా లేకపోవడంతోనే అక్షర, భవితశ్రీ, శుభ నందిని, విజయ లక్ష్మి , అచల, కనకదుర్గ తదితర అనేక చిట్ ఫండ్ కంపెనీలు ఆర్థిక కుంభకోణాలకు పాల్పడుతున్నరన్నారు. ఇవే కాకుండా ప్రీలాంచ్ ఆఫర్స్ పేరుతో పలు కంపెనీలు ఇళ్లు నిర్మించి ఇస్తామని పేద ప్రజలను మోసం చేస్తున్నారని, వీటిని అరికట్టేందుకు కఠినమైన చట్టాలు లేకపోవడంతో దీనిని ఆసరాగా చేసుకుని బెయిల్ తీసుకుని యథేచ్ఛగా బయట తిరుగుతున్నారన్నారు. ఇలాంటి చర్యలను కట్టడి చేసేందుకు మరింత కఠిన చట్టాలను తీసుకురావాలని కోరారు. ప్రజల కోసం మాట్లాడే కమ్యూనిస్టులు, మేధావులు, సామాజిక ఉద్యమ కార్యకర్తలపై అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేస్తూ అక్రమంగా కేసులు పెడుతున్నారని, అదే వేలకోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడిన లలిత్ మోడీ, నీరవ్ మోడీ లాంటివారు విదేశాలలో స్వేచ్ఛగా తిరుగుతున్న కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేకపోవడం సిగ్గుచేటన్నారు. పశ్య పద్మ మాట్లాడుతూ అక్షర చిట్ ఫండ్ బాధితులు ఇతర చిట్ ఫండ్స్ బాధితులకు ఫీజు లేకుండా ఆర్బిట్రేషన్‌కు అవకాశం కల్పించాలని, అనంతరం బాధితులకు న్యాయబద్ధంగా వచ్చిన డబ్బు నుండి ఆర్బిట్రేషన్ ఫీజు చెల్లించే విధంగా అవకాశం కలిపించాలని డిమాండ్ చేశారు. చిట్ గ్రూప్స్ పూర్తయిన తర్వాత ఆడిట్ రిపోర్ట్ ఇవ్వాలని, బాధితుల ఒత్తిడి ఫలితంగా ఎఫ్‌డిఆర్‌లను సీజ్ చేసిన అధికారులు కరీంనగర్‌లో ఎలా రిలీజ్ చేశారని పశ్య పద్మ ప్రశ్నించారు. నిజ నిర్ధారణ కమిటీ ద్వారా చిట్ ఫండ్ కంపెనీల మోసాలను వెలికి తీస్తామని బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. అక్షర చిట్ ఫండ్ బాధితుల ప్రతినిధి దేవేందర్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు.

53 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటు : అక్షర చిట్ ఫండ్ బాధితులు కలిసి 53 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వజ్రాల అరుణ ఎనుకున్నారు. ఉపాధ్యక్షులుగా మొగిలయ్య, కాసర్ల తిరుపతిరెడ్డి, ఎల్ల స్వామి, అనిల్ కుమార్, కె.శ్రావణ్ కుమార్, గణేష్, సహాయ కార్యదర్శిగా శ్యామ్‌సుందర్, మురళి, గంటా రవికుమార్, ఎండి మస్తాన్, కోశాధికారిగా నరేష్ ఎన్నికయ్యారు. చిట్‌ఫండ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడంతో పాటు జిల్లాలలో సదస్సులు నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని కమిటీ తీర్మానించింది.

ట్రంప్ వాయిదా చర్యతో వెనక్కు తగ్గిన యూరప్

లండన్ : 'పరస్పర సమానస్థాయి సుంకాల వసూలు' పేరుతో భారీ వడ్డనలు చేసిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చైనా మినహా మిగిలిన దేశాలపై ఈ వసూళ్ళను 90 రోజులపాటు వాయిదా వేశారు. స్టాక్‌మార్కెట్లు ప్రపంచవ్యాప్తంగా పతనంకావడంతో ట్రంప్ ఈ ఆకస్మిక నిర్ణయం తీసుకున్నారు. ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో స్టాక్ మార్కెట్లు తిరిగి పుంజుకున్నాయి. నష్టాలను తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఐతే ట్రంప్ 90 రోజులు విరామం ప్రకటించడతో యూరోపియన్ యూనియన్ కూడా వెనక్కు తగ్గింది. కానీ ట్రంప్ నిర్ణయం ప్రకారం 10 శాతం బేస్‌లైన్ సుంకాలు మాత్రం అన్ని దేశాలపై యథాతథంగా అమలు అవుతాయి. ట్రంప్ చర్యవల్ల ఆసియాలో, యూరప్‌లో మార్కెట్లు గురువారంనాడు ఊపిరి పీల్చుకుని పైచేయి సాధించాయి. ట్రంప్ చర్యను ''వ్యూహాత్మక నిర్ణయం''గా అమెరికా ప్రభుత్వ యంత్రాంగం అభివర్ణించింది. కాగా యూరోపియన్ యూనియన్ ప్రస్తుతానికి ప్రతీకార చర్యలను స్తంభింపజేసింది. ఏప్రిల్ 15, మే 15, డిసెంబరు 1వ తేదీలలో మూడు విడతలుగా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించాలని మంగళవారం సాయంత్రం యూరోపియన్ యూనియన్ దేశాలు సమావేశమై నిర్ణయించాయి. అల్యూమినియం, స్టీల్ దిగుమతులపై 25 శాతం సుంకాలు వేసినందుకుగాను ఈ చర్యకు దిగాయి. ఐతే ఇప్పుడు ట్రంప్ నిర్ణయంతో సమానంగా 90 రోజులపాటు ఈ సుంకాలను వాయిదా వేయాలని ఇ.యు నిర్ణయించింది.

పాలస్తినా రాజ్యానికి ఫ్రాన్స్ గుర్తింపు

పారిస్ : పాలస్తినాను ఒక స్వతంత్ర రాజ్యంగా గుర్తిస్తామని ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రకటించింది. రాబోయే జూన్ నెలలో పాలస్తినా రాజ్యానికి ఫ్రాన్స్ అధికారిక గుర్తింపు ఇస్తుందని, ఆ మేరకు ఇజ్రాయెల్‌కు కూడా మధ్యప్రాచ్యంలో ఒక దేశంగా గుర్తింపు వస్తుందని ఆ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేట్ మేక్రాన్ అన్నారు. తాను ఎవ్వరి మెప్పు పొందడంకోసమే ఈ పని చేయడంలేదని, ఇలా గుర్తించడానికి ఫ్రాన్స్ కారణాలు ఫ్రాన్స్‌కు ఉన్నాయన్నారు. పాలస్తినాకు దేశంగా ఒక గుర్తింపు ఇవ్వడం సరైనదని, ఒక హక్కు అని తాము భావించామని ఒక ఇంటర్వ్యూలో ఆయన అన్నారు. బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, జర్మనీ వంటి ప్రధాన యూరప్ దేశాలకు పాలస్తినాను ఒక సార్వభౌమాధికార దేశంగా గుర్తించలేదని అమెరికా కూడా ఇప్పటివరకూ అలాంటి గుర్తింపు ఇవ్వలేదని, కానీ ప్రపంచవ్యాప్తంగా 150 దేశాలు పాలస్తినాకు ఒక దేశంగా గుర్తింపు ఇచ్చాయని మేక్రాన్ చెప్పారు. ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, సిరియా, యెమెన్ దేశాలు కూడా పాలస్తినాను ఒక సార్వభౌమాధికారదేశంగా గుర్తించలేదన్నారు.

ఎదుట హాజరుపరుస్తారు. ఈ సందర్భంగా ఎన్ఐఎ కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పట్టువదలకుండా అనేక సంవత్సరాలపాటు చేసిన కృషి చివరకు ఫలించిందనీ, ఎట్టకేలకు రాణాను విజయవంతంగా దేశానికి తీసుకువచ్చామని జాతీయ దర్యాప్తు సంస్థ ఒక ప్రకటనలో తెలియజేసింది. అమెరికా జస్టిస్ విభాగం (యుఎస్‌డిఓజె) సహాయంతో, అమెరికా స్థైర్యాల ఎన్ఐఎ, నేషనల్ సెక్యూరిటీ గార్డ్, ఇతర భారత్ ఇంటిలిజెన్స్ ఏజన్సీలు ఉమ్మడిగా సంయుక్త సహకారంతో క్రియాశీలంగా కలిసి పనిచేశాయి. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ ఈ మొత్తం ప్రక్రియను అతి జాగ్రత్తగా పర్యవేక్షించింది. భారత విదేశీ వ్యవహారాలు, హోంమంత్రిత్వశాఖ సమన్వయంతో వ్యవహరించి రాణాను భారత్‌కు తరలించేందుకు అమెరికా ప్రభుత్వ అధికారులతో లావాదేవీలు నిర్వహించాయి. చివరకు ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశామని ఎన్ఐఎ తన ప్రకటనలో తెలియజేసింది. రాణాను భారత్‌కు తరలించిన సందర్భంగా అతడిని నిర్ణీత ప్రకారం గురువారంనాడు పటియాలా హౌస్ కోర్టులో హాజరుపరచాల్సి ఉంది. దీంతో కోర్టు వద్ద భారీ భద్రత ముందుగానే ఏర్పాటు చేశారు. న్యూఢిల్లీ డిసిపి దేవేశ్ మహ్లాతోపాటు స్థానిక పోలీసులు భద్రతా ఏర్పాట్లలో భాగస్వామ్యమయ్యారు. అర్ధసైనిక బలగాలు, సిఐఎస్ఎఫ్ దళాలను కూడా మోహరించి అందరినీ తనిఖీలు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉండటం

ఢిల్లీకి ఉగ్రవాది రాణా

(మొదటి పేజీ తరువాయి)

కోసమే ఇంత భద్రత ఏర్పాటు చేస్తున్నారు. ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు కూడా విమానాశ్రయం మార్గంలో వాహనాలను దారిమళ్లించారు.

ఎవరీ రాణా? ఏం చేశాడు?: పాకిస్థాన్ పంజాబ్‌కు చెందిన తహవ్వుర్ రాణా అక్కడే కాలేజీలో చదువుతుండగా అమెరికాకు చెందిన డేవిడ్ హెడ్లే స్నేహం పట్టాడు. వారిద్దరూ దీర్ఘకాలిక స్నేహితులు. పాకిస్థాన్‌లో నివసించే అమెరికా ఉగ్రవాది డేవిడ్ హెడ్లే ద్వారా లష్కరే తోయిబా ఉగ్రవాదసంస్థలో చేరాడు. అతడి సలహాలతోనే ఎదిగాడు. పాకిస్థాన్ ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ఆ దేశ ఇంటర్ సర్వీసెస్ ఇంటిలిజన్స్‌లో పనిచేసిన హెడ్లేకు లష్కరే తోయిబా ఉగ్రవాద చర్యలు కొనసాగించడానికి రాణా పూర్తి సహకారం అందించాడు. పాకిస్థాన్ సైన్యం హెడ్లే ద్వారా రాణాను ఒక శక్తిబమంతమైన ఉగ్రవాద ఆయుధంగా తయారు చేసి ముంబైలో దాడులకు సాధనంగా ఉపయోగించింది. రాణాను భారత్‌కు తరలించడంద్వారా పాకిస్థాన్ సైన్యానికీ, ఉగ్రవాదులకు మధ్య ఉన్న అనుబంధానికి సంబంధించిన రహస్యాలు బట్టబయలవుతాయని పాకిస్థాన్ భయపడే అవకాశం ఉందని ఒక సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ సైనిక అధికారులుగా పనిచేసి తర్వాత ఉగ్రవాదులుగా మారిన వారితో రాణా,హెడ్లేలకు సంబంధాలు ఉన్నాయి. వీరిద్దరినీ భారత్‌కు తరలించేందుకు అధికారులు ప్రయత్నించారు. మహ్మద్ ప్రవక్తకు వ్యతిరేకంగా వ్యంగ్య చిత్రాలు ప్రచురించిన డేనిష్ పత్రికార్యాలయాన్ని ధ్వంసంచేసేందుకు 2005లో విఫలయత్నం చేశాడు. తర్వాత ముంబైలో 2008 నవంబరు 26వ తేదీన పది మంది ఉగ్రవాదులు దాడులు చేసి ఇష్టానుసారంగా 166 మందిని కాల్చి చంపారు. ఈ ప్రణాళికారచన చేసిన ఉగ్రవాదులకు అవసరమైన పూర్తి సామాగ్రిని సమకూర్చి వారికి అన్నివిధాలా సహాయసహకారాలు చేసిన రాణా ఈ ఘటన తర్వాత ఈ ఉగ్రవాదులకు అభినందనల సందేశం కూడా పంపాడు. అద్భుతమైన ప్రణాళికతో ప్రజలను హతమార్చినందుకు ఉగ్రవాదులను రాణా అభినందించాడు. కొపెన్‌హాగన్‌లో చేసిన దాడులతోపాటు అనేక దేశాలలో ఉగ్రవాద దాడులు చేయడంలో అతడిభాగస్వామ్యం ఉంది. పాకిస్థాన్ సైన్యంలో వైద్యవిభాగంలో జనరల్ డ్యూటీ ప్రాక్టీషనర్‌గా పనిచేసిన రాణా, అతడి భార్యా ఇద్దరూ వైద్యులే. 1997లో తర్వాత వారిద్దరూ కెనడా వెళ్ళిపోయారు. అక్కడి పౌరసత్వం తీసుకున్నారు. చివరకు 2001లో చికాగోలో స్థిరపడి అనేక ఉగ్రవాద కార్యకలాపాలు చేశారు. వ్యాపారస్థుడుగా చికాగో, టొరంటో, న్యూయార్క్‌లలో ఇమ్మిగ్రేషన్ సర్వీస్ ఏజన్సీలు నడిపాడు. డేనిష్ పత్రికపై దాడికేసులో అమెరికా ఫెడరల్ అథారిటీ అధికారులు పాకిస్థాన్ సైన్యానికీ, ఉగ్రవాదులకు మధ్య ఉన్న ప్రత్యక్ష సంబంధాలను మొదటిసారి కనిపెట్టారు. దీంతో దీర్ఘకాలంగా వారికున్న ఆ సందేహం తీరిపోయింది. రాణాను, డేవిడ్ హెడ్లేను ఉగ్రవాదం కేసుల్లో చికాగో విమానాశ్రయంలో 2009లో అరెస్టు చేశారు. ముంబై ఉగ్రవాద దాడిలో రాణా ప్రత్యక్ష జోక్యం లేదని, అతడు దోషి కాదనీ 2011లో అమెరికా న్యాయస్థానం తీర్పు చెప్పడంతో భారత్‌కు తీవ్ర ఆశాభంగం కలిగింది. తర్వాత 2020లో రాణాను అమెరికాలో మళ్ళీ అరెస్టు చేసినప్పుడు భారత్ విజ్ఞప్తుల మేరకు 14 సంవత్సరాలు జైలుశిక్ష పడింది. ఇక ఇప్పుడు రాణా భారత్ కోర్టు తీర్పును ఎదుర్కోవవలసి ఉంటుంది. ముంబయిలో 2008లో దాడులు జరగడానికి ముందుగా రాణా ముంబైవెళ్ళి తాజ్‌మహల్ హోటల్‌లో బసచేసి అక్కడి పరిస్థితులన్నీ బాగా గమనించి ఉగ్రవాదుల ప్రణాళిక రూపకల్పనకు దోహదం చేశాడు. డేవిడ్ హెడ్లే కూడా ఇందుకు సహకరించాడు. అందుకు అనుగుణంగానే లష్కరే తోయిబా ఉగ్రవాదులు పథకం ప్రకారం ముంబైలో దాడులు కొనసాగించారు. తాజ్‌మహల్ హోటల్‌ను ప్రధానలక్ష్యంగా చేసుకున్నారు. 2005, 2008లలో డెన్మార్క్, భారత్‌లలో దాడులు జరగడానికి ముందుగానే వారికి పూర్తి సమాచారం తెలుసు. తన వ్యాపారం ద్వారా దేశాలకు విమాన రాకపోకలు సాగించడానికి అనేక తప్పుడు పత్రాలను సృష్టించాడు. ముంబైతోపాటు భారత్‌లోని అనేక నగరాలలో రాణా పర్యటించి దాడులకు వీలైన అనుపానులను గమనించాడు. భార్య తో కలిసి ఢిల్లీ, హాపుర్, ఆగ్రా, కోచి, అహ్మదాబాద్, ముంబైలలో తిరిగాడు.

అడ్వయిజరీ కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

జాయింట్ సెక్రెటరీ స్థాయి ఐఎఎస్ అధికారి కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. ఈ 'గౌరవ కమిటీ సభ్యులు'గా మాజీ ఎంఎల్‌సి టి. జీవన్ రెడ్డి, వేములవాడ ఎంఎల్‌ఎ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎంఎల్‌ఎ మేడిపల్లి సత్యం, నిజామాబాద్ రూరల్ ఎంఎల్‌ఎ ఆర్. భూపతి రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్‌లను నియమించారు. సభ్యులుగా గల్ఫ్ వలసలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కలిగిన ప్రవాసీ కార్మిక నాయకులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, లిజీ జోసెఫ్, చెన్నమనేని శ్రీనివాస రావు, కొట్టాల సత్యంనారాగౌడ్, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల లను కమిటీ సభ్యులుగా నియమించారు. కాగా ఈ కమిటీకి రెండేళ్ల కాలపరిమితి విధించారు. గత సంవత్సరం ఏప్రిల్ 16న సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గల్ఫ్ తదితర గమ్యస్థాన దేశాలలోని అల్పాదాయ తెలంగాణ వలస కార్మికులకు ఆయా దేశాలలో లభిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. దేశంలోని కేరళ, పంజాబ్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో గల్ఫ్ కార్మికులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలను కమిటీ అధ్యయనం చేస్తుంది. ప్రవాసీ కార్మికుల సమస్యలను అర్థం చేసుకుని,వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు కమిటీ గల్ఫ్ దేశాలను కూడా సందర్శించనుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా సమగ్ర ప్రవాస భారతీయుల విధానం రూపకల్పనతో పాటు (గల్ఫ్ తదితర దేశాల్లోని తెలంగాణ ప్రవాసీ కార్మికుల సంక్షేమ బోర్డు) ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

నా బ్రాండ్

(మొదటి పేజీ తరువాయి)

చదువు, ఉపాధే నా బ్రాండ్ అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో పనిచేసిన ప్రతీ ముఖ్యమంత్రికి ఒక బ్రాండ్ ఉందని, తన బ్రాండ్ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ అని రేవంత్‌రెడ్డి అన్నారు. '16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు' తన బ్రాండ్ ఇదేనని మరోసారి గుర్తుచేశారు. కిలో బియ్యం రెండు రూపాయలకే ఇచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌ది, ఐటిని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుది, ఆరోగ్యశ్రీని తీసుకొచ్చిన ఘనత వైఎస్ ఆర్‌ది, అలాగే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ అంటే అందరికీ తానే గుర్తుకొస్తానని రేవంత్ రెడ్డి అన్నారు. మరికొందరు తెలంగాణ ఉద్యమాన్ని తమ బ్రాండ్‌గా చెప్పుకుని పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఒలంపిక్స్‌లో చిన్న చిన్న దేశాలు మెడల్స్ సాధిస్తున్నాయని, మన దేశం ఎందుకు సాధించలేకపోతుందో ఒకసారి ఆలోచించాలన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉందని, కెజి నుంచి పిజి వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సిఎం ప్రకటించారు. యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలన్నారు. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఏటా లక్షలాది మంది బిటెక్ పూర్తి చేస్తున్నారని, విద్యార్థుల్లో నాణ్యత ఎంతంటే ఎవరి దగ్గరా సమాధానం లేదని, బిటెక్ పూర్తి చేసిన విద్యార్థులు కనీసం అప్లికేషన్లు కూడా నింపలేకపోతున్నారని సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డిజిపి డాక్టర్ జితేందర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ సి.వి.ఆనంద్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, ఇంటిలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి, జైళ్ల శాఖ డిజి సౌమ్యమిశ్రా, ఐపిఎస్ అధికారులు స్టిఫెన్ రవీంద్ర, పలువురు అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు క్లాస్ రూమ్‌లను సిఎం పరిశీలించారు. కాసేపు గ్రౌండ్‌లో పిల్లలతో కలిసి ఫుట్ బాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు.

ఎల్లో అలర్ట్

(మొదటి పేజీ తరువాయి)

కూడిన వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వడగళ్ల వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశామన్నారు. శుక్రవారం కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, భూపాలపల్లి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో గాలిలో తేమ శాతం పెరిగి అక్కడక్కడా క్యూమిలో నింబస్ మేఘాలు ఏర్పడుతున్నాయి. మేఘాలు చల్లబడి గాలి దుమారంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అల్పపీడన ప్రభావం తెలంగాణపై స్పష్టంగా కనిపిస్తోంది. స

జనరల్
STATE & REGIONAL NEWS

నేడు సిరిసిల్లలో దుస్తుల పరిశ్రమ ప్రారంభం

ప్రజాపక్షం/హైదరాబాద్: సిరిసిల్లలోని పెద్దూరు ఆపేరెల్ పార్క్‌లో రూ.102 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక దుస్తుల పరిశ్రమను వ్యవసాయ, జౌళి, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటి, పరిశ్రమల మంత్రి డి.శ్రీధర్‌బాబులు శుక్రవారం ప్రారంభిస్తారు. ప్రారంభ కార్యక్రమం ఏర్పాట్ల గురించి గురువారం సచివాలయంలో ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ఇతర అధికారులతో మంత్రులు సమీక్ష జరిపారు. పారిశ్రామిక షెడ్లు, విద్యుత్ సరఫరా లాంటి మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించగా బెంగళూరుకు చెందిన టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ రూ.40 కోట్లతో యంత్రాలను ఏర్పాటు చేసి పరిశ్రమను ఏర్పాటు చేసింది. ఇక్కడ రూపొందించిన దుస్తులను 'టెక్స్ పోర్ట్' వంద శాతం ఎగుమతి చేస్తుంది. ఏటా రూ.300 కోట్ల విలువైన దుస్తులను టామీ హిల్ఫిగర్, రాబర్ట్ గ్రాహం, వ్యాన్స్, మైఖేల్ కోర్స్ లాంటి అంతర్జాతీయ బ్రాండ్లకు సరఫరా చేస్తుంది. ఏటా 70 లక్షల పీస్‌లు తయారవుతాయి. ప్రస్తుతం వెయ్యి కుట్టు మిషన్లను ఏర్పాటు చేసి రెండు షిఫ్టుల్లో 1600 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తారు. మరో 3 ఏళ్లలో ఇంకో 2000 మందికి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయి.

చరిత్రలోనే ప్రప్రథమంగా సన్నబియ్యం

ఆ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే : మంత్రి ఉత్తమ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : స్వతంత్ర భారతదేశంలో ప్రప్రథమంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కేంద్రం సరఫరా చేసేది ఇప్పటికీ దొడ్డు బియ్యం మాత్రమేనని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని మరీ 20 శాతం అదనంగా వెచ్చించి అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని నీటిపారుదల శాఖ కేంద్ర కార్యాలయం జలసౌధ నుండి మంత్రి లోకసభ, శాసనసభ, శాసన మండలి, కార్పొరేషన్ చైర్మన్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఇంతకు మించిన సంక్షేమ కార్యక్రమం మరోటి ఉండబోదన్నారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులందరూ భాగస్వామ్యం కావడంతో పాటు లబ్ధిదారులతో కలసి భోజనం చేయడం ద్వారా పేదల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రత్యేక దృష్టిని ప్రజలు గుర్తిస్తారని మంత్రి ప్రజాప్రతినిధులకు ఉద్బోధించారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున అందిస్తున్న సన్నబియ్యంపై రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తున్న విషయాన్ని ప్రజల్లోకి విరివిగా తీసుకు పోవాలని ఆయన ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రతి ఏటా 3.10 కోట్ల మందికి ఉచితంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం సరఫరా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. సన్నబియ్యం సరఫరాకు ముందు కేంద్రం, రాష్ట్రము కలిపి రూ.10,665 కోట్లు ఖర్చు చేసి పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం పక్కదోవ పట్టి అనేక అక్రమాలకు తెర లేవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం మీద అదనంగా రూ.2,858 కోట్లు భారం పడినా సంవత్సరానికి మొత్తంగా రూ.8,033 కోట్లు ఖర్చు పెట్టి ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అదే సమయంలో సన్న బియ్యం పంపిణీలో కేంద్రం పాత్ర ఉందంటూ విపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని త్వరితగతిన పరిశీలన పూర్తి చేసి కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ఆయన ప్రకటించారు. తద్వారా లబ్దిదారుల సంఖ్య 2 కోట్ల 81 లక్షల నుండి 3 కోట్ల 10 లక్షలకు పెరగవచ్చని ఆయన తెలిపారు. పేదలకు సన్న బియ్యం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బృహత్తర పథకాన్ని అమలులోకి తేవడానికి గాను సన్న బియ్యం సాగుకు క్వింటాలకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

పిపిపి విధానంలో పర్యాటక రంగం అభివృద్ధి
దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ముంబయి పోవై లేక్‌లో గురువారం జరిగిన దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జూపల్లి ప్రత్యకంగా సమావేశమై తెలంగాణ ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్ (పిపిపి) విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్‌నెస్ టూరిజంను అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించామని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ.15 వేల కోట్ల పెట్టుబడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు.

ఎసిబికి చిక్కిన పోలీసులు

ముగ్గురిపై కేసు నమోదు

ప్రజాపక్షం/భద్రాచలం : లారీ ఓనర్ దగ్గర నుంచి రూ.20 వేలు లంచం తీసుకుని మోసపూరితంగా వ్యవహరించిన భద్రాచలం సిఐ బర్పటి రమేష్, గన్‌మెన్ రామారావు, మరో వ్యక్తిపై ఏసిబి అధికారులు కేసు నమోదు చేసారు. వివరాల ప్రకారం లక్ష్మీ పురం గ్రామం నుంటి మట్టిని తోలుతున్న లారీని మార్చి 19వ తేదిన పోలీసులు ఆపి అనుమతులు లేకుండా తోలుతున్నారంటూ భయభ్రాంతులకు గురిచేసి లారీని స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో మట్టి తోలుకుంటున్న వ్యక్తి స్టేషన్‌కు వచ్చి ఇంటి అవసరాల నిమిత్తం తోలుతున్నట్లు చెప్పినప్పటికీ వినకుండా లారీ ఓనర్ కూడా రావాలంటూ పట్టుపట్టారు. ఈ క్రమంలో లారీ ఓనర్ సైతం వచ్చి వివరణ ఇచ్చినప్పటికీ శాంతించలేదు. ఈ క్రమంలో లారీ ఓనర్ సైతం కేసు పెట్టుకోమని చెప్పడంతో సిఐ గన్‌మెన్‌గా వ్యవహరిస్తున్న రామారావు మధ్యలో కలుగజేసుకుని సిఐతో నేను మాట్లాడి సెట్ చేస్తాను రూ.30 వేలు ఇవ్వాలంటూ చెప్పాడు. దీంతో తాను ఇచ్చుకోలేనని, కేసు పెట్టుకోండి అంటూ లారీ ఓనర్ చెప్పినప్పటికీ మరోసారి రామారావు అడ్డుతగిలి 20 వేలు ఇవ్వండి నేను సిఐతో చెప్పి సెట్ చేస్తానన్నాడు. డబ్బులు ఇప్పుడు లేవని చెప్పినప్పటికీ వెంటనే డబ్బులు ఇవ్వకుంటే కుదరదని అనడంతో విధిలేని పరిస్థితుల్లో రూ.20 వేలు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. దీంతో రామారావు తన ఫోన్ నెంబర్‌కు కాకుండా కార్తీక్ అనే వ్యక్తి ఫోన్ నెంబర్‌కు ఇవ్వాలని లారీ ఓనర్‌కు చెప్పడంతో ఈ సంభాషణను రికార్డు చేసిన లారీ ఓనర్ డబ్బులు కార్తీక్‌కి ఫోన్‌పేకి రూ.20వేలు పంపించారు. వెంటనే లారీని పోలీసులు బయటకు పంపించేశారు. కాగా బాధితులు ఎసిబిని ఆశ్రయించడంతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేయగా లంచం తీసుకున్న మాట వాస్తవమే అని తేలడం, రామారావు అనే గన్‌మెన్ డబ్బులు వేరే వాళ్ల ఖాతాలో జమ చేయించినట్లు ఒప్పుకోవడంతో సిఐ రమేష్‌తో పాటు గన్‌మెన్ రామారావు, కార్తీక్ అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. కాగా తనకు ఈ డబ్బులకు ఎలాంటి సంబంధం లేదని, ఆ డబ్బులు నాకు ఇవ్వలేదని సిఐ రమేష్ ఎసిబి అధికారులతో చెప్పుకొచ్చాడు. పూర్తి ఆధారాలు మా వద్ద ఉన్నాయని, మాకు సహకరించాలని ఎసిబి డిఎస్‌పి రమేష్ సూచించారు. దీంతో ముగ్గురిని ఆధీనంలోకి తీసుకున్నారు.

ఇదిలా ఉండగా సిఐ బర్పటి రమేష్‌పై మొదటి నుండి అవినీతి అభియోగాలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడి భారీగా ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా కొద్దినెలల క్రితం లంచం తీసుకుంటుంగా ఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుల్ శంకర్‌ను ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ శాఖలో ఏడాది వ్యవధిలోనే ఒక సిఐ, ఇద్దరు ఎస్సైలు సహా ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లు ఎసిబి వలలో చిక్కారు.

ఫూలే మార్గం అందరికీ ఆచరణీయం

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: మహాత్మా జ్యోతిరావు పూలే అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. నెల 11వ తేదీన పూలే 198వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఒక సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావితరాలకు సైతం మార్గదర్శకుడని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని సిఎం కొనియడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని సిఎం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక వినూత్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 'ప్రగతి భవన్'కు 'మహాత్మా జ్యోతిభా పూలే ప్రజా భవన్'గా మార్చినట్లు తెలిపారు. పూలే స్ఫూర్తితోనే విద్య, ఉపాధి అవకాశాలు అన్ని వర్గాల వారికి అందించాలనే లక్ష్యంతోనే ఎస్‌సి వర్గీకరణ చేపట్టామని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా బిసి కుల గణన చేపట్టి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించినట్లు తెలిపారు. మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. మహిళా శక్తి విధానం ద్వారా డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, వారి పేరుతో పెట్రోల్ బంకుల ఏర్పాటు, సోలార్ పవర్ ప్లాంట్ల కేటాయింపు, ఆర్‌టిసికి అద్దె బస్సులు ఇలా ప్రతి రంగంలో మహిళలను ప్రోత్సాహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అయిదు వందల రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకాలను ఇప్పటికే అమలు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు కూడా మహిళల పేరుతో ఇస్తున్నట్లు సిఎం వివరించారు.

బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్టు

ప్రజాపక్షం/హైదరాబాద్: బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ షకీల్‌ను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నారు. ఓ రోడ్డు ప్రమాదం కేసు నుంచి తన కుమారుడిని తప్పించే ప్రయత్నం చేసినందుకు షకీల్‌పై పోలీసులు గతంలోనే వారెంట్ జారీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న షకీల్ దుబాయ్ వెళ్లిపోయి కొంతకాలంగా అక్కడే ఉంటున్నారు. తల్లి మరణించడంతో ఆమె అంత్యక్రియల్లో పాల్గొనేందుకు గురువారం ఉదయం హైదరాబాద్ విమానాశ్రయంలో దిగారు. షకీల్ భారత్‌కు వస్తున్నారనే సమాచారంతో అప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. 2023లో షకీల్ కుమారుడు రహీల్ వేగంగా కారు నడుపుతూ ప్రగతి భవన్ ముందు ప్రమాదానికి కారణమయ్యాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేయగా.. తన కుమారుడిని తప్పించేందుకు షకీల్ పోలీసులను తప్పుదోవ పట్టించారు. వెంటనే కొడుకును దుబాయ్ పంపించేశారు. కొడుకును తప్పించేందుకు, దుబాయ్ పారిపోయేందుకు షకీల్ సహకరించారని పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో షకీల్ పైనా పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఈ విషయం తెలిసి షకీల్ కూడా దుబాయ్ పారిపోయారు. గత కొంతకాలంగా అక్కడే ఉంటున్నారు. తల్లి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు షకీల్‌కు పోలీసులు అనుమతిచ్చారని, పోలీసుల సమక్షంలో ఆయన అంత్యక్రియలకు హాజరవుతారని సమాచారం. అంత్యక్రియలు పూర్తయ్యాక షకీల్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించనున్నట్లు తెలిసింది.

బిసి విద్యార్థులకు న్యాయం చేయండి

సిఎం రేవంత్ రెడ్డికి బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ లేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్ : గురుకుల పాఠశాలలో అడ్మిషన్‌కు జరిగే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసే సమయంలో మీ సేవలో అప్‌లోడ్ చేసే దరఖాస్తులో కులం పేరు బిసి ఏ గ్రూపులో వస్తుందో స్పష్టంగా రాసి, మరొక కాలంలో మీకు ఎంబిసి వర్తిస్తుందా అనే దానికి పొరపాటున ఎస్ అని రాసినందుకు స్టేట్ ఫస్ట్ ర్యాంకులో వచ్చిన విద్యార్థి ఇ.ఆకాష్‌కు సీట్ లభించని పరిస్థితి ఏర్పడిందని బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. ఆకాష్ తల్లిదండ్రులు గొర్ల కాపరులని, ఈ మేరకు వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం శాఖాపూర్‌లోని ప్రగతి విద్యాలయం బిసి కమిషన్‌కు తగిన న్యాయం చేయమని ఒక లేఖ ద్వారా కోరడం జరిగిందని చెప్పారు. ప్రగతి విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు రాసిన లేఖలో వారి పాఠశాల నుండి 85 మంది విద్యార్థులు 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరయ్యారన్నారు. అందులో 54 మంది విద్యార్థులకు 1000 లోపు ర్యాంకులు వచ్చాయన్నారు. అందులో ఈ ఆకాష్ అనే విద్యార్థికి రాష్ట్రంలో మొదటి ర్యాంకు రావడం జరిగిందన్నారు. ఈ విద్యార్థులు అడ్మిషన్‌కు అర్హులైనా, బిసికి చెందిన వారైనా ఎంబిసి లిస్ట్‌లో లేని కారణంగా వారికి అడ్మిషన్ ఇవ్వడానికి అధికారులు నిరాకరిస్తున్నారని విన్నవించడం జరిగిందన్నారు. గురుకులాలకు చెందిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యూకేషన్ ఇనిస్ట్రాక్షన్ సోషియో డిపార్ట్‌మెంట్ అధికారి అలుగు వర్షిణిని కలవడానికి ఆమె కార్యాలయానికి వెళ్లిన తల్లిదండ్రులకు ఆమె కలవకపోవడంతో వారు బిసి కమిషన్‌కు విన్నవించారన్నారు. ఈ విషయపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని, ఈ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా అధికారులను ఆదేశించాలని ముఖ్యమంత్రికి లేఖ రాశామని చెప్పారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్టుల ఖండన

ఎఐటియుసి

ప్రజాపక్షం/హైదరాబాద్: ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నత విద్యామండలి ఎదుట ధర్నా నిర్వహించటానికి వచ్చిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అక్రమ అరెస్టును ఎఐటియుసి తీవ్రంగా ఖండిస్తుందని తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి.యూసుఫ్ అన్నారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లందర్నీ పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా విధానాన్ని నిర్వీర్యం చేసేందుకే కాంట్రాక్ట్ విధానంలో ఉపాధ్యాయులను, అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమిస్తున్నారన్నారు. ఈ ఉద్యోగం ఎంతకాలం ఉంటుందో తెలియక అభద్రతా భావానికి లోనవుతూ విద్యార్థులకు పూర్తి స్థాయిలో బోధించలేకపోవటం వల్ల ప్రభుత్వ విద్య ప్రమాణాలు దిగిజారిపోయి ప్రభుత్వ విద్యాలయాలకు ఉన్న పేరు ప్రతిష్టలు కాలక్రమేణా తగ్గటం, ప్రైవేటు విద్యనే నాణ్యమైన విద్య అనేలా ప్రభుత్వాలు అవలంభించే విధానాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

ప్రతి గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం

జూన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/హైదరాబాద్: రైతులందరికి నాణ్యమైన విత్తనాలను అందించడమే లక్ష్యంగా 'గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం అనే నూతన కార్యక్రమం ప్రభుత్వ శ్రీకారం చుట్టనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జూన్ మొదటి వారంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారని ఇందుకు తగ్గ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం లో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్వాస్ జానయ్య,రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి.గోపి, విత్తన సంచాలకులు డాక్టర్ నగేష్ కుమార్, ఇతర అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనేక రకాల కొత్త వంగడాలను అభివృద్ధి చేసిందని, వాటిలో ప్రాముఖ్యం పొందిన విత్తనాలను రైతాంగానికి అందించటం ద్వారా వారి స్థాయిలోనే నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసుకొనునేలా ప్రోత్సహించవచ్చన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్పత్తి చేసి, అన్ని రకాల నాణ్యతా పరీక్షలు నిర్వహించిన విత్తనాన్ని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 వేల గ్రామాలలోని ప్రతి గ్రామం నుండి మూడు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులకు జూన్ మొదటి వారంలో ఈ పథకం కింద పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ పథకంలో సుమారుగా 2500–3000 క్వింటాళ్ళ ఐదు ప్రధాన పంటల విత్తనాన్ని (వరి, కంది, పెసర, మినుము, జొన్న) దాదాపు 40 వేల మంది రైతులకు అందజేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ పథకం ద్వారా నాణ్యమైన విత్తనం పొందిన రైతులు తిరిగి ఆయా పంటలలో పండిన విత్తన పంటను ఆయా గ్రామాలలో తమ తోటి రైతాంగానికి తక్కువ ధరకు అందజేయటం ద్వారా వచ్చే మూడేళ్లలో గ్రామంలోని రైతులందరికీ నాణ్యమైన విత్తనం అందుబాటులో ఉంటుందన్నారు. తద్వారా రైతాంగం నకిలీ విత్తనాలతో మోసపోకుండ ఉండడంతో పాటు నాణ్యమైన విత్తనం ద్వారా 10 నుంచి 15శాతం అధిక దిగుబడి రావడంతో పాటు రైతు నికరాదాయం కూడా పెరుగుతుందని మంత్రి తెలిపారు.

గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి

ప్రజాపక్షం/హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఖాళీ సిలిండర్లను కార్యకర్తలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకముందు గ్యాస్ సిలిండర్ ధర రూ.399లు ఉండగా, ఇప్పుడు అదే ధర రూ.905లకు పెరిగిందని, డీజిల్, పెట్రోల్ ధరలను సైతం అదేస్థాయిలో పెంచుతూ ప్రజలను దోపిడీకి గురి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి, కార్యవర్గ సభ్యులు డి.జి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసిలో ఎస్ఆర్‌బిఎస్ నిలిపివేతకు పావులు కదుపుతున్న యాజమాన్యం

టిజిఎస్ ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆర్‌టిసి ఉద్యోగులకు అతి తక్కువ పెన్షన్ ఉన్నందున పదవీవిరమణ పొందిన ఉద్యోగుల ప్రయోజనాల కోసం స్టాఫ్ రిటైర్‌మెంట్ బెనిఫిట్ స్కీమ్ (ఎస్ఆర్‌బిఎస్) 01–05–1989 నుండి ఈ పథకాన్ని యాజమాన్యం, ట్రేడ్ యూనియన్లు ద్వైపాక్షిక అగ్రిమెంట్ ద్వారా తీసుకు రావటం జరిగిందని టిజిఎస్ ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న, కో చైర్మన్ కె.హన్మంతు ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎం.డి. మౌలానా అన్నారు. నాటి నుండి నేటి వరకు పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు ఈ పథకం ద్వారా ప్రతినెల నగదు లబ్ధి అందజేయబడుతోందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సభ్యుడి నుండి ప్రస్తుతం రూ.250 సభ్యత్వం రికవరీ చేయబడుతోందన్నారు. ప్రస్తుతం రిటైరైన ఉద్యోగికి రూ.4,020 ప్రతినెల నగదు లబ్ధిగా చెల్లిస్తున్నారని అన్నారు. ఈ పథకంలో 11 మందితో కూడిన బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఉంటారని, కానీ ప్రస్తుతం యూనియన్లు లేనందున 6 మంది సభ్యులు మాత్రమే నిర్ణయాలు తీసుకోవటం సమంజసం కాదని జెఎసి నేతలు విమర్శించారు. ఈ పథకాన్ని మొదలుపెట్టినప్పుడు ఇంటి రుణా లు, విద్యారుణాలు, వివాహ రుణాలు కార్మికులకు అం దించేవారని, కానీ ప్రస్తుతం యాజమాన్యం వీటికి తిలోదకాలిచ్చిందని వారు మండిపడ్డారు. ఈ పథకంలో చేరిన ఉద్యోగి 30 సంవత్సరాల వరకు నెలసరి చందా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. తరువాత కాలంలో రిటైరైతే సభ్యత్వం చెల్లించనవసరం లేదని, పథకం బైలాలో ఉన్నప్పటికీ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్‌లో యూనియన్ సభ్యులు లేకుండా నిర్ణయం తీసుకుని వారి నుండి కూడా సభ్య త్వం వసూలు చేయడం బైలాస్‌ను ఉల్లంఘించటమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఆర్‌బిఎస్‌ను మూసివేయటానికి యాజమాన్యం పావులు కదుపుతున్నట్లుగా తెలిసిందని, అటువంటి కార్పొరేట్ కల్చర్ ఆలోచనను మానుకోవాలని సూచించారు. పథకాన్ని నిలిపేయాల్సి వస్తే మెరుపు సమ్మె చేయటానికి సిద్ధంగా ఉన్నామని జెఎసి నేతలు హెచ్చరించారు. ఈ స్కీమ్‌ను కొనసాగించాలనే ఉద్దేశంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్‌లో యూనియన్‌ల ప్రతినిధులు సభ్యులుగా ఉన్నప్పుడు సభ్యత్వ చందా రూ.250 లను రూ.500కు పెంచి రి

ప్రజాపక్షం
శుక్రవారం, ఏప్రిల్ 11

టెస్లా కోసమే బివైడికి నో?

కేంద్ర ప్రభుత్వ తాజా ప్రకటనతో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు రెడ్ సిగ్నల్ పడింది. ఎలక్ట్రిక్ కార్ల (ఇవి) రంగంలో దూసుకుపోతున్న చైనాకు చెందిన బివైడి(బిల్డ్ యువర్ డ్రీమ్స్) కంపెనీ భారతదేశంలో తమ ఇవి కార్ల ఉత్పత్తి యూనిట్‌ను పెట్టాలని ఎప్పటి నుంచో ఉవ్విళ్ళూరుతున్నది. పైకి తమకు అలాంటి ఉద్దేశ్యం లేదని చెబుతున్నప్పటికీ, లోలోపల ఆ దిశగా ప్రయత్నాలు సాగాయి. తమ ఇవి కార్ల ఉత్పత్తి కోసం తెలంగాణను ఎంపిక చేసుకున్నది. హైదరాబాద్‌కు సమీపంలో బివైడి ఇవి కార్ల ప్రాజెక్టు కోసం 200 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు గుర్తించినట్లు వార్తలు వచ్చాయి. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం చందనవెల్లి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఏర్పాటుకు ఎంపికైంది. కేంద్ర ప్రభుత్వ అనుమతులే తరువాయి, ఏడాదిలో ఇవి కార్ల ఉత్పత్తి మొదలుకానుందని భావిస్తున్న తరుణంలో వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్ చావు కబురు చల్లగా వినిపించారు. చైనా ఇవి దిగ్గజం బివైడి కోసం భారతదేశం ఇంకా తలుపులు తెరవలేదని స్పష్టీకరించారు. ఇటీవల ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడిస్తూ దేశ వ్యూహాత్మక, భద్రతా ప్రయోజనాల దృష్ట్యా మార్కెట్‌లోకి ఎవరిని అనుమతించాలనే విషయంలో భారతదేశం అత్యంత జాగరూకతతో ఉండాలని భావిస్తున్నట్లు వెల్లడించారు గోయల్. ప్రస్తుతానికైతే బివైడికి నో చెబుతున్నామంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. బివైడికి రెడ్ సిగ్నల్ ఇవ్వడం కొత్తేమి కాదు. 2023 జులైలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మెయిల్ (మెగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్) భాగస్వామ్యంలో ఇవి కార్ల ఉత్పిత్తికి తెలంగాణలో ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రతిపాదన బివైడి చేసినప్పటికీ, అప్పుడు కార్యరూపం దాల్చలేదు. గత నెలలోనే ఆ సంస్థ కోసం 200 ఎకరాలను గుర్తించినట్లు వార్తలు గుప్పుమనడంతో మరోసారి ఆ అంశం తెరపైకొచ్చింది. కేంద్ర మంత్రి ప్రకటనలో తెలంగాణలో ఇవి రంగంలో పెట్టుబడుల ఆశల నీరుగారాయి.

ఒకవైపు బివైడి ఎలక్ట్రిక్ కార్లను స్థానికంగా ఉత్పత్తి చేసేందుకు నో చెప్పిన కేంద్రం మరోవైపు టెస్లా కార్లకు మాత్రం ఎర్రతివాచి పరిచింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయుడు, డోజ్ కార్యనిర్వాహకుడు ఎలాన్ మస్క్‌కు చెందిన అత్యాధునిక, ఖరీదైన ఎలక్ట్రిక్ కార్ కంపెనీ టెస్లా. ఎప్పటి నుంచో అధిక జనాభా కలిగిన భారత మార్కెట్‌పై కన్నేసిన మస్క్–ట్రంప్ పగ్గాలు చేపట్టిన వెంటనే ఆ అవకాశాన్ని తన వైపునకు లాక్కున్నారు. ఫిబ్రవరిలో ట్రంప్‌తో వైట్ హౌజ్‌లో భేటీకి ముందు ఎలాన్ మస్క్‌తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమావేశం జరిగింది. అప్పుడే భారత్‌లో పెట్టుబడులపై తన మనోగతాన్ని ముందుంచి, మోదీని ఒప్పించినట్లుగా అనంతర పరిణామాలు ధృవీకరిస్తున్నాయి. మోదీ స్వదేశానికి వచ్చిన కొద్ది రోజుల్లోనే మొబైల్ ఫోన్ మార్కెట్‌లో తొలి రెండు స్థానాల్లో ఉన్న జియో, ఎయిర్‌టెల్‌లతో ఉపగ్రహ అంతర్జాల సేవలు అందించేందుకు మస్క్ సంస్థ స్టార్ లింక్ ఒప్పందాలు కుదరడం దేశప్రజలందరినీ ఆశ్చర్య పరిచింది. ఆ వెంటనే టెస్లా ఇవి కార్ల షోరూమ్ ఏర్పాటు కోసం ముంబై, ఢిల్లీ మహానగరాలలో స్థలాల వేట మొదలైంది. దాంతోపాటు భారతదేశంలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు 12 ఉన్నత స్థాయి ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానించింది ఆ సంస్థ. తొలుత జర్మనీలో ఉత్పత్తయ్యే కార్లను పంపి, భారతదేశంలో ఏప్రిల్, మే మాసాల నుంచి అమ్మకాలు ప్రారంభించేందుకు టెస్లా సమాయత్తమైంది. తరువాత ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు కూడా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇంతలో బివైడి హైదరాబాద్ సమీపంలో తన ఇవి కార్ల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు ముందుకు సాగుతుందనే వార్తలు వచ్చాయి. అటు వెంటనే కేంద్ర ప్రభుత్వం అనుమతించబోమని చెప్పింది. మధ్య తరగతికి అందుబాటు ధరలో ఇవి కార్లను అందించడం బివైడి ప్రత్యేకత. ఒకవేళ ఆ కంపెనీ భారత్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తే టెస్లా అమ్మకాలకు ఆదిలోనే ఆటంకం ఏర్పడుతుందనే కోణం కూడా కేంద్రం నిర్ణయం వెనుక ఉండొచ్చనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

మహాత్మా ఫూలే భారత ఆత్మ గౌరవ శిఖరం

'న్యాయం, కుల రహిత, సమానత్వ సమాజం నృష్టించడానికి ఐకమత్యమే పరిష్కారం'

మహాత్మ జ్యోతిరావు ఫూలే.

జ్యోతిరావు ఫూలే :ఫాదర్ ఆఫ్ ఇండియన్ సోషల్ రెవల్యూషన్, మహిళల విద్య, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహామనిషి, రచయిత, తత్వవేత్త, 19 శతాబ్దపు ప్రముఖ భారతీయ సామాజిక సంస్కర్త, మహాత్మాఫూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు ఫూలే జీవితమే ఉద్యమం. ఆలోచనలే దిశా నిర్దేశం. సమాజంలో చైతన్యాన్ని రగిలించిన మహా పురుషుడు.

జ్యోతిరావు ఫూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర పూనాలోని సతారా జిల్లాలోని కటుగున్‌లో తోటమాలి కుటుంబంలో జన్మించారు. తండ్రి గోవిందరావు, తల్లి చిమ్నాబాయి. హిందూ దేవత జ్యోతిబా వార్షికోత్సవం రోజున జన్మించినందున జ్యోతిబా అనే పేరు పెట్టారు. ఫూలే 1847లో స్కాటిష్ మిషన్ హై స్కూల్ నుండి తన ఇంగ్లీష్ పాఠశాల విద్యను పూర్తి చేశాడు. థామస్ పైన్ రాసిన 'రైట్స్ ఆఫ్ మ్యాన్' అను పుస్తకాన్ని చదివి ప్రభావితం చెంది సామాజిక న్యాయం పట్ల తీవ్ర వేదనకు గురై దోపిడీ కాపాడుతున్న మహిళలు, అణగారిన వర్గాలు, కులాల కోసం న్యాయం పోరాటం చేయాలని దృఢ నిర్ణయం తీసుకున్నాడు. వీటిని ఎదుర్కొనడానికి ఏకైక పరిష్కారం మహిళలు, మరియు నిమ్న కులాలకు విద్య దాని ద్వారా మాత్రమే సాధ్యమని జ్ఞానోదయం కలిగించి, వారిని బంధ విముక్తి చేయడమే పరిష్కారం అని నమ్మాడు. 1948లో అగ్రకుల స్నేహితుని వివాహంలో జరిగిన అవమానం అతని జీవితాన్ని మలుపు తిప్పింది. ఆనాటి కుల వ్యవస్థలోని, అవమానాలను, అన్యాయాలను ఎదిరించడానికి దారితీసింది. జ్యోతిబా ఫూలే 1840లో సావిత్రిబాయిని వివాహం చేసుకున్నాడు. తన భార్యకు చదవడం, రాయడం నేర్పించాడు. అర్హత కలిగిన ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దాడు. ఫూలే తన భార్యతో కలిసి 1848లో పూణేలోని భిడేవాడలో మహిళలకోసం దేశంలోనే మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారు. మాంగులు, మహర్ల కోసం మరొక పాఠశాలను ప్రారంభించారు. వారి స్నేహితులు ఉస్మాన్ షేక్, సోదరి ఫాతిమా షేక్ వారికి ఆశ్రయం కల్పించి తమ ప్రాంగణంలో పాఠశాల ప్రారంభించడానికి సహాయపడ్డారు. పాఠశాలకు వెళ్లే దారిలో ఆమెపై రాళ్లు విసిరి అవమానానికి గురిచేసినా చలించకుండా మొక్కవోని ధైర్యంతో బాలికలకు పాఠశాల విద్యను అందించారు.

ఫూలే ఉద్యమాలు

జ్యోతిబాఫూలే కుల ఆధారిత వివక్షను రూపుమాపడానికి శూద్రులు మరియు అతిశూద్రుల ఐక్యత ఆవశ్యకతను ప్రతిపాదించాడు. ఫూలే బాల్యవివాహాలను వ్యతిరేకించాడు. వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. 1854లో వితంతు గర్భవతులకు, వారి పిల్లల కోసం అనాథాశ్రమాన్ని తెరిచిన మానవతావాది ఫూలే. 1863లో శిశు హత్య నివారణ గృహాలు ప్రారంభించాడు. అస్పృశ్యత రూపుమాపడానికి, సోదరతత్వం పెంపొందించడానికి తన ఇంటి వద్ద బహిరంగ స్నాన ట్యాంక్ నిర్మించి అన్ని కులాల వారిని స్వాగతించాడు. ఇది సామాజిక సమానత్వానికి గొప్ప ఉదాహరణ. తన వ్యక్తిగత నీటి బావిని అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకునేలా అవకాశం కల్పించాడు. విద్య, సమానత్వం,స్వేచ్ఛ కావాలని ఆకాంక్షించాడు.

1877లో పూనా కరువు ప్రాంత అనాథ పిల్లలకోసం 'విక్టోరియా అనాథాశ్రమం' స్థాపించడంలో కీలక పాత్ర వహించారు. 1882లో 'విలియం హంటర్ కమిషన్' ఎదుట గ్రామాల్లో ప్రాథమిక విద్య తప్పనిసరి చేయాలని, అణగారిన వర్గాలకు ఉద్యోగాలు కల్పించాలని, వసతి గృహాల్లో మరియు విద్యాలయాల్లో ఉచిత వసతి, ప్రవేశం కల్పించాలని డిమాండ్ చేశారు. దేవదాసి వ్యవస్థను రూపుమాపడానికి కృషి చేశారు, పేద పిల్లలకు ఆహార కేంద్రాలు ఏర్పాటు చేశారు, బాంబే మిల్ హ్యాండ్స్ అసోసియేషన్‌ను ప్రారంభించారు. 1888 మార్చి 2న బ్రిటిష్ డ్యూక్ ముందు పేద ప్రజలకు ఉచిత విద్య అందించాలని విజ్ఞప్తి చేశారు.

మహాత్మా ఫూలే రచనలు

ఫూలే తన రచనల ద్వారా సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై గళం ఎత్తి వారిలో సామాజిక స్పృహ కలిగించాడు.

1873లో 'గులాం గిరి' అనే పుస్తకాన్ని రాశాడు. అమెరికాలో నల్లజాతి బానిసలను విడిపించడానికి పోరాడిన అమెరికన్ లందరికీ జ్యోతిరావు ఫూలే గులాంగిరిని అంకితం చేశారు. కులాధారిత తత్వాన్ని విమర్శిస్తూ దళిత హక్కులకు పునాదివేసిన గ్రంథం. కుల వ్యవస్థను మానసిక బానిసత్వంగా వర్ణించాడు. బానిసత్వంపై పోరాటానికి పిలుపునిచ్చారు.'శెట్కార యాచ ఆసూద్' గ్రంథంలో వడ్డీ వ్యాపారులు, భూస్వాముల దోపిడీ విధానాలను విమర్శించాడు. రైతులు, కార్మికుల అణిచివేత దుస్థితిపై విమర్శనాత్మక పుస్తకం రాశారు.'తృతీయ రత్న' లో సామాజిక అన్యాయాలపై, విద్య, మానవ హక్కులు, మూఢనమ్మకాలపై దృష్టి సారించారు. 'సార్వజనిక సత్య ధర్మ' పుస్తకంలో మతం, సామాజిక న్యాయం,మానవతా విలువలను ఉద్బోధించారు. జ్యోతిబాఫూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ అనే సంస్కరణ సంఘాన్ని స్థాపించారు. దీని ప్రాథమిక లక్ష్యం సత్యాన్వేషణ. శూద్రులు, దళితులు,అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలని,కుల వ్యవస్థ రూపుమాపాలని ఈ వేదిక ముఖ్య లక్ష్యం. ఇది కులాల మధ్య సమానత్వాన్ని ప్రచారం చేసింది. ఎన్నో కులాల ప్రజలకు సామాజిక న్యాయం, మానవ హక్కులను కాపాడడానికి అంకితం చేయబడింది.

సాంప్రదాయ వర్ణ వ్యవస్థ వెలుపల ఉన్న వ్యక్తులను వర్ణించడానికి 'దళిత్' (విరిగిన, నలిగిన) అనే(మరాఠీ) పదాన్ని పరిచయం చేసిన ఘనత ఫూలేకు దక్కుతుంది. రైతులకు భూమి హక్కులు, అధిక భూమి పన్నులకు వ్యతిరేకంగా గళమెత్తి 'కిసాన్ కా కోడ్' అనే విధానాన్ని సమర్థించారు. 1875లో షేట్కారీ అసోసియేషన్ ను స్థాపించారు.

కుల సంస్కరణ ఉద్యమం మహాత్మా గాంధీని కూడా ప్రభావితం చేసింది. పశ్చిమ భారతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు దక్షిణ భారతంలో ఇ.వి. రామస్వామి నాయకర్ ముందుకు తీసుకెళ్లారు. వారి రచనలు కుల సంస్కరణ ఉద్యమాలకు ప్రేరణనిచ్చాయి. కుల వివక్షత ప్రభావాలను తొలగించడానికి నేటికీ కొనసాగుతున్న ప్రయత్నాలు ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయి.

1888 మే 11న మహారాష్ట్రలో సామాజిక కార్యకర్త విఠల్ రావు కృష్ణాజీ వందేకర్ జ్యోతిరావు ఫూలేకు 'మహాత్మా' అనే బిరుదును ప్రదానం చేశారు. జ్యోతిబా ఫూలే 63 సంవత్సరాల వయసులో పక్షవాతానికి గురై అనారోగ్యంతో 1890 నవంబర్ 28న పూణేలో పరమపదించారు.

సామాజిక సంస్కరణలకోసం జ్యోతిబాఫూలే చేసిన కృషి, సామాజిక కళంకానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం భారతీయ సమాజంపై చెరగని ముద్రవేసింది. కులం, వర్గం,రంగు ఆధారంగా పాతుకుపోయిన వివక్షతా విధానాలపై ఆయన చేసిన పోరాటం అసామాన్యం. ఫూలే ప్రతిపాదించిన పౌర సమానత్వం భారత రాజ్యాంగంలోని మూల సూత్రాలుగా మారాయి. సామాజిక కట్టుబాట్ల పరివర్తన కోసం, అణచివేత సంకెళ్ళను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించిన మొట్టమొదటి భారతీయ సంఘసంస్కర్త. మహాత్మా ఫూలే పోరాటాల ఫలితంతోనే నేడు వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి.

1977లో భారత ప్రభుత్వం ఫూలే గౌరవార్థం పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. సమాన హక్కుల కోసం, కుల వివక్షత, అసమాన తలపై వారి పోరాటం, అంకితభావం భవిష్యత్ తరాలకు ప్రేరణ, స్ఫూర్తిదాయకం. మహాత్మఫూలే వారసత్వం సామాజిక న్యాయానికి ఒక వెలుగుగా నిలుస్తుంది. వారి ఆశయాలను ముందు తరాలకు తీసుకువెళ్లటమే వారికి మనం అర్పించే ఘన నివాళి.



ఫూలే కుల సంస్కరణ ఉద్యమం మహాత్మా గాంధీని కూడా ప్రభావితం చేసింది. పశ్చిమ భారతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దక్షిణ భారతంలో ఇ.వి. రామస్వామి నాయకర్ ముందుకు తీసుకెళ్లారు. వారి రచనలు కుల సంస్కరణ ఉద్యమాలకు ప్రేరణనిచ్చాయి. కుల వివక్షత ప్రభావాలను తొలగించడానికి నేటికీ కొనసాగుతున్న ప్రయత్నాలు ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయి.

నేడు ఫూలే జయంతి సందర్భంగా

వెంకటరమణ గిలకత్తుల
9866878769

ఆరోగ్య 'భారతం'

దేశాభివృద్ధి ప్రజల ఆరోగ్యంమీద ఆధారపడి ఉంటుంది. ఆదాయ అసమానతలు, పేదరికం, విద్య, సామాజిక చైతన్యం, వైద్యుల అందుబాటు, నివసించే ప్రదేశం, భౌతిక వాతావరణం, పర్యావరణం, కాలుష్యం, సామాజిక పరిస్థితులు, ప్రకృతి విపత్తుల్లాంటి అనేక అంశాలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఆరోగ్యం అంటే కేవలం ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేకపోవడమే కాదు. మనిషి శారీరకంగాను, మానసికంగాను, సామాజికంగాను, ఆర్థికంగాను, తను ఉన్న పరిసరాలలో హాయిగా జీవించడాన్ని ఆరోగ్యము అంటారు. నానాటికి దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజల ఆరోగ్య హక్కుకు ముప్పు పెరుగుతోంది. కాలుష్యం వాతావరణ సంక్షోభానికి, స్వచ్ఛమైన గాలిని పీల్చుకునే హక్కును దూరం చేస్తోంది. వాయు కాలుష్యం ప్రతి ఐదు సెకన్లకు ఒక ప్రాణాన్ని తీస్తోంది. ప్రపంచంలో 140 దేశాలు తమ రాజ్యాంగంలో ఆరోగ్యాన్ని మానవ హక్కుగా గుర్తించాయి. అయినా కూడా చాలా దేశాలు తమ ప్రజలు ఆరోగ్య సేవలను పొందేందుకు అర్హులని నిర్ధారించడానికి చట్టాలను ఆమోదించడం లేదా ఆచరణలో పెట్టడం గానీ లేదు. నాణ్యమైన ఆరోగ్య సేవలు, సురక్షితమైన తాగునీరు, స్వచ్ఛమైన గాలి, మంచి పోషకాహారం, నాణ్యమైన నివాసం, మంచి పని పర్యావరణ పరిస్థితులు, స్వేచ్ఛను పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

మన దేశంలో హక్కులు: మనదేశంలో రాజస్థాన్ ప్రభుత్వం ఆరోగ్య హక్కు బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఇది రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అన్ని ప్రజారోగ్య సౌకర్యాలలో ఉచిత సేవలను పొందే హక్కును కల్పిస్తుంది. పశ్చిమ్ బంగా ఖేత్ మజ్దూర్ కమిటీ కేసులో సుప్రీం కోర్టు 'సంక్షేమ రాజ్యంలో ప్రజ ల సంక్షేమాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని, ప్రజలకు తగిన వైద్య సదుపాయాలను అందించడం ప్రభుత్వ బాధ్యత' అని పేర్కొంది. అలాగే పర్మానంద్ కటారా వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 'బాధితుడు అమాయకుడైనా, నేరస్థుడైనా సరే తగిన నైపుణ్యంతో ప్రాణాలను రక్షించడం వైద్యుని వృత్తి పరమైన బాధ్యత' అని తెలిపింది. రాజ్యాంగంలో ఆర్టికల్ 21 జీవించే హక్కును కల్పించింది. అలాగే ఆర్టికల్స్ 38, 39, 42,43,47లు రాష్ట్రాలు ప్రజలకు కల్పించవలసిన ఆరోగ్యానికి సంబంధించిన బాధ్యతలను తెలుపుతున్నాయి.

మన దేశంలో ఆరోగ్య పరిస్థితి: భారత్‌లో దాదాపుగా దేశ జనాభాలో 11.4 శాతం మధుమేహంతో జీవిస్తున్నారని 'లాన్సెట్' తెలిపింది. దాదాపు 13.6 కోట్ల మందికి ప్రీడయాబెటిస్ ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ అధ్యయనాలు తెలుపుతున్నాయి. వీటికి సాధారణ డయాబెటిస్ అదనం. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణ ప్రాంతాల్లోనే మధుమేహం ఎక్కువ. దేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. పౌష్టికాహార లోపం మరో సవాలు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 5 సంవత్సరాలు లోపు వయస్సు ఉన్న పిల్లలలో 35.5 శాతం మంది వయసుకు తగ్గ ఎత్తు లేరు. 19.3 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు. 32.1 శాతం మంది వారి వయస్సుకు తగ్గ బరువు లేరు. 3 శాతం మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. 15 నుండి 49 మధ్య వయస్సు గల వారిలో 18.7 శాతం మందిలో పోషకాహారలోపం ఉంది. రక్తహీనత కూడా ఎక్కువ మందిలో ఉంది. ప్రపంచంలో తలసరి పడకల సంఖ్య తక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశం ఒకటి. ప్రతీ పదివేల జనాభాకు 15 పడకలు అందుబాటులో ఉన్నాయి. 'ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడం, వ్యాధులను నివారించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచాలి' అని జాతీయ ఆరోగ్య విధానం 2017 తెలిపింది. ఇది 2025నాటికి క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహ అకాల మరణాలను 25 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది.భారతదేశ వృద్ధాప్య జనాభా 2050 నాటికి మొత్తం జనాభాలో 20.8%కి రెట్టింపు అవుతుందని ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023 అంచనా వేసింది.

అనుకూలంశాలు:

2025–26లో ఆరోగ్య సంరక్షణ రంగానికి రూ.99,858.56 కోట్లు కేటాయించారు. గత ఏడాది కంటే ఇది దాదాపు 11 శాతం పెరుగుదల. 2024–25 ఆర్థిక సర్వే ప్రకారం దేశ ఆరోగ్య సంరక్షణ వ్యయం 2025లో 2.5%గా ఉండగా 2026 ఆర్థిక సంవత్సరంలో జిడిపిలో 1.9%గా ఉంటుందని అంచనా. ఆయుష్మాన్ భారత్‌కు 2024–25 నుండి 29% పెరుగుదలతో రూ.9,406 కోట్లు కేటాయించిం ది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీ నుండి కొత్తగా 36 రకాల ప్రాణాలను రక్షించే మందులకు రాయితీలు ఇచ్చారు. 2025–26 నాటికి ప్రభుత్వ ఆసుపత్రులలో 200 కొత్త క్యాన్సర్ డే కేర్ కేంద్రాలు ప్రారంభిస్తారు. వచ్చే మూడేళ్లలో జిల్లా స్థాయి కేన్సర్ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఈ ఏడాది కొత్తగా 10 వేల మెడికల్ సీట్లు, ఐదేళ్లలో 75,000 సీట్లు సాధించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నమూనా రిజిస్ట్రేషన్ వ్యవస్థ ప్రకారం, దేశంలో ప్రసూ తి మరణాల నిష్పత్తి 2014–16లో 130 నుండి 2018–20లో లక్ష సజీవ జననాలకు 97కి 33 పాయింట్లు గణనీయంగా తగ్గింది. శిశు మరణాల రేటు 2014 లో 1000 సజీవ జననాలకు 39 నుండి 2020 సం.లో 1000 సజీవ జననాలకు 28 కి తగ్గిం ది. 2014 లో ప్రతి 1000 జననాలకు 26గా ఉన్న నవజాత శిశు మరణాల రేటు 2020 నాటికి ప్రతి 1000 జననాలకు 20కి తగ్గింది. 2014లో 1000 జననాల కు 45గా ఉన్న 5 ఏళ్లలోపు పిల్లల మరణాల రేటు 2020లో 1000 జననాలకు 32కి తగ్గింది. జాతీయ ఆరోగ్య ఖాతాల అంచనాల ప్రకారం మొత్తం ఆరోగ్య వ్యయంలో ఒక శాతంగా, జేబు నుండి ఖర్చు 2013 – 14లో 64.2% నుండి 2021–22లో 39.4%కి తగ్గింది.

సవాళ్లు: ప్రతి 1,000 మందికి 1.3 ఆసుపత్రి పడకలు మాత్రమే ఉన్నాయి. ఇది డబ్ల్యూహెచ్ఓ సూచించిన 1,000 మందికి 3.5 కంటే చాలా తక్కువ. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉంది. 7.7 కోట్ల మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు. చైనా తర్వాత ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్నారు. 2045 నాటికి ఈ సంఖ్య 13.5 కోట్లకు పెరుగుతుందని అంచనా. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధికులు మన దేశంలోనే ఉన్నారు. '15 నుండి 49 ఏళ్ళ మహిళలలో 6.4 శాతం, పురుషులలో 4.0 శాతం ఊబకాయంతో ఉన్నారు' అని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఐదవ రౌండ్ నివేదిక తెలిపింది. దేశంలో క్యాన్సర్ కేసుల సంఖ్య 2022లో 14.6 లక్షల నుంచి 2025 నాటికి 15.7 లక్షలకు పెరుగుతుందని అంచనా. హృదయ సంబంధ వ్యాధులు మన దేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 1.79 కోట్ల గుండెపోటు మరణాలలో ఐదోవంతు మన దేశంలోనే సంభవిస్తున్నాయి. ఇంకా రక్తపోటు, అవయవాల జబ్బులు, మొదలైనవి అదనం. ముఖ్యంగా యువతలో నిత్యం పొగాకు, మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతాయి. అంతేకాక వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఇంకా, నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, కర్మాగారాలు, వాహనాల సంఖ్య పెరగటం కారణంగా గాలి కాలుష్యం వలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యం వలన, శుద్ధి చేయని నీరు త్రాగడం వలన వ్యాధులు పెరుగుతున్నాయి.

మారుతున్న జీవనశైలి, మెరుగైన జీవన ప్రమాణాలు, నగరాలకు వలసలు, అస్తవ్యస్తమైన పని గంటలు, కూర్చునే అలవాట్లు, ఒత్తిడి, కాలుష్యం, ఆహారపు అలవాట్లలో మార్పు, ఫాస్ట్ ఫుడ్ సులభంగా అందుబాటులో ఉండటం వంటివి దేశంలో మధుమేహం పెరగడానికి కొన్ని కారణాలు. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం పొగాకు, మద్యం వినియోగం లాంటివి క్యాన్సర్ రోగులు పెరగడానికి కారణాలు. వీటికి కారణం క్రమరహిత ఆహారపు అలవాట్లు, మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం, రాత్రులు ఆలస్యంగా నిద్రపోవడం, ఎక్కువసేపు ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేయడం వంటివి ఉన్నాయి.

పరిష్కారాలు: ఎదురవుతున్న సవాళ్ళను జాప్యం లేకుండా పరిష్కరించాలి. వైద్యుల సంఖ్య పెంచాలి. ఔషధాలపై అసలు సుంకమే విధించకూడదు. ఇక ప్రజలు కూడా వ్యక్తిగత శ్రద్ధపై దృష్టి పెట్టాలి. మాతా శిశు మరణాల రేటును ఇంకా తగ్గించాలి. గిరిజన ప్రాంతాలలో అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించాలి. ప్రజలందరినీ ఆరోగ్య బీమా పరిధిలోకి తేవాలి. సార్వత్రిక ఆరోగ్య కవరేజీని సాధించడానికి మరియు మొత్తం ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడానికి మౌలిక సదుపాయాల అంతరాలు, మానసిక సమస్యలు, స్థోమత సవాళ్లను పరిష్కరించడం చాలా కీలకం.

జనక మోహన రావు దుంగ
8247045230

శపథాలు చెల్లుబాటుకు చేతలు ప్రధానం

ఎస్‌కె. జకీర్
సీనియర్ జర్నలిస్ట్

అహ్మదాబాద్‌లో రెండు రోజుల పాటు జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ,
ఎఐసిసి సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన ప్రసంగం అందరినీ ఆకట్టుకున్నది. ''గాంధీ ఆలోచనధారతో ఉన్న మనమంతా గాడ్సే వారసులను, మోదీని ఓడించాలి. బ్రిటిషర్ల కంటే బిజెపి నాయకులు ప్రమాదకారులు. బ్రిటిషర్లను దేశంనుంచి తరిమికొట్టినట్లే, రాహుల్ గాంధీ నాయకత్వంలో బిజెపిని దేశం నుంచి తరిమికొట్టాలి. బిజెపిని అడ్డుకునేందుకు, ఓడించేందుకు మేం ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళుతున్నాం. తెలంగాణలో మేం బిజెపికి అవకాశం ఇవ్వం. గుజరాత్ గడ్డపై నుంచి నేను చెబుతున్నా''. అని రేవంత్ గర్జించడం పార్టీ నేతలను ఆకట్టుకున్నది. తెలంగాణలో బిజెపియే తమకు ప్రధాన శత్రువుగా సిఎం ప్రకటించినట్టు అర్థమవుతోంది.

కాగా బిజెపి ముఖ్యమంత్రులలో ఎక్కువమంది 60 ఏండ్ల లోపు వయస్సున్నవారే. తెలంగాణ కాంగ్రెస్ సిఎం 50లలో ఉన్న నాయకుడు. కాంగ్రెస్ పార్టీ తన పాత వాసనలు పోగొట్టుకోవడం లేదు. వృద్ధులే ఎక్కువగా ఆ పార్టీలో ఇప్పటికీ పెత్తనం చెలాయిస్తున్నట్టు విమర్శలున్నాయి. ఒక ప్రాంతీయ పార్టీని బలంగా ఢీకొనాలంటే తప్పనిసరిగా 'ప్రాంతీయ' పార్టీ మోడలనే అనుసరించవలసి ఉంటుంది. అది 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రుజువైంది. రేవంత్ కేంద్రంగా ఎన్నికలు జరిగాయన్నది వాస్తవం. ఎన్నికలకు ముందు కెసిఆర్‌కు అత్యంత సమీపంలో బలమైన పోటీ ఇస్తున్న వ్యక్తి రేవంత్ మాత్రమేనని 'లోక్ నీతి' సంస

జాతీయం

NATIONAL & GENERAL NEWS

కోఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ అరెస్ట్

బెంగుళూరు: కోఆపరేటివ్ బ్యాంక్‌లో అవకతవకలకు పాల్పడిన బ్యాంక్ మాజీ చైర్మన్ ఆర్ఎం మంజునాథ గౌడ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) అధికారులు అరెస్ట్ చేశారు. మనీల్యాండరింగ్ చట్టం కింద అతడిని అదుపులోకి తీసుకున్నారు. బెంగుళూరులోని ప్రత్యేక కోర్టులో మాజీ చైర్మన్‌ను ప్రవేశ పెట్టారు. వివరాల్లోకి వెళితే... కర్నాటకలోని కోఆపరేటివ్ బ్యాంకుకు చెందిన ఓ బ్రాంచ్‌లో సుమారు రూ.63 కోట్లు అవకతవకలు జరిగాయి. బెంగుళూరుతో పాటు శివమొగ్గ జిల్లాల్లో ఈడీ ఇటీవల తనిఖీలు చేపట్టింది. శివమొగ్గ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్‌లో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. గౌడ ఆదేశాల మేరకు సిటీ బ్రాంచ్ మేనేజర్ బి. శోభ అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ ఆరోపించింది. మేనేజర్ శోభతో కలిసి చైర్మన్ రూ.63 కోట్ల నిధులను అక్రమంగా తరలించి బ్యాం క్ ఖాతాదారులకు తెలియకుండా గోల్డ్ లోన్ అకౌంట్లను అక్రమంగా తెరిచి నిధులను స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీని కోసం నకిలీ డాక్యుమెంట్లు సమర్పించినట్లు ఈడీ తెలిపింది. బ్యాంక్ నుంచి అక్రమంగా తీసిన నగదును ... మేనేజర్ శోభ, చైర్మన్ గౌడకు పంపినట్లు ఈడీ తన రిపోర్టులో తెలిపింది.

అమెరికాతో వాణిజ్యం భారత్‌కు మేలు: గోయల్

ముంబై: అమెరికా సుంకాల విషయంలో భారత్ ఆచితూచి వ్యవహరిస్తోందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్యాన్ని రెండున్నర రెట్లు పెంచుకోవడంపై తాము దృష్టి సారించామని చెప్పారు. వివిధ దేశాలపై విధించిన సుంకాలను ట్రంప్ 90 రోజుల పాటు నిలిపివేసిన వేళ ఆయన ముంబైలో విలేకరులతో మాట్లాడారు. ద్వైపాక్షిక సంబంధాలను, సులభతర వాణిజ్యం కోసం ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమక్షంలో రెండుదేశాలు ఫిబ్రవరిలోనే ఓ ఒప్పందం చేసుకున్నాయని గోయల్ అన్నారు. దీనివల్ల రెండుదేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు. గతంతో పోలిస్తే ఈ మొత్తం రెండున్నర రెట్లు అధికమన్నారు. దీనివల్ల మరింత మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని పీయూష్ గోయల్ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రెండుదేశాల మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతి ఉందని, ఇందులో భారత్‌దే పైచేయి అని పీయూష్ గోయల్ తెలిపారు. అంతకు ముందు వాణిజ్య ఒప్పందాలపై పరిశ్రమ వర్గాల ప్రతినిధులతో భేటీ అయిన గోయల్... వాణిజ్యం గురించి మాట్లాడారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని, వికసిత భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ ద్వైపాక్షిక ఒప్పందం దోహదపడుతుందని గోయల్ అన్నారు.

అమానవీయం

చెన్నై: నెలసరి శుభ్రతపై ఓవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు రూపొందిస్తూ... అవగాహన కార్యక్రమాలు చేపడుతుంటే... కొందరు మాత్రం కనీస విచక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారు. పీరియడ్స్‌లో ఉన్న ఓ దళిత విద్యార్థిని పరీక్ష రాయడానికి వస్తే ఆమెను తరగతి బయటే కూర్చోబెట్టారు. ఈ అమానవీయ ఘటన తమిళనాడులో చోటుచేసుకుంది. కోయంబత్తూరులో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినికి ఏప్రిల్ 5న తొలిసారి రుతుక్రమం మొదలైంది. రెండు రోజుల తర్వాత ఏప్రిల్ 7న ఫైనల్ పరీక్షలు రాసేందుకు ఆమె తన పాఠశాలకు వచ్చింది. అయితే, ఆ విద్యార్థినిని లోపలికి అనుమతించని ఉపాధ్యాయులు... తరగతి గది బయటే కూర్చోబెట్టి పరీక్ష రాయించారు. ఈ విషయాన్ని ఇంటికెళ్లాక ఆ అమ్మాయి తన తల్లికి చెప్పింది. బాలిక తల్లి బుధవారం స్కూల్‌కు రాగా... అప్పుడు కూడా ఆ విద్యార్థి తరగతి బయటే కూర్చొని పరీక్ష రాస్తూ కనిపించింది. దీంతో బాలిక తల్లి ఈ ఘటనను వీడియోలో రికార్డ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. కాసేపటికే అది వైరల్‌గా మారడంతో ఆ పాఠశాల యాజమాన్యంపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. మరోవైపు బాలిక తల్లి విద్యాశాఖ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై విచారణ జరుగుతోంది.

అమిత్‌షాలా ఉండాలనుకుంటున్నా: రేఖా గుప్తా

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలను ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కొనియాడారు. మోదీని సాధువు మనస్తత్వంతో ఆమె పోల్చారు. అమిత్ షా మాదిరిగా తాను ఉండాలని కోరుకుంటున్నట్లు ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీఎం వెల్లడించారు. 'ప్రధాని మోదీ సాధువు మనస్తత్వం కలవారుగా భావిస్తున్నా. సాధారణంగా కొందరు భగవంతుడి సేవకు తమ జీవితాన్ని అంకితం చేస్తారు. కానీ, దేశానికి సేవ చేసేందుకు ప్రధాని తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన బాటలో నడుస్తున్న వారు మా పార్టీలో చాలామంది ఉన్నారు. వారిలో కేంద్రమంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ కూడా ఉన్నారు' అని చెప్పుకొచ్చారు. 'కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధైర్యవంతుడు. ఎంత క్లిష్ట పరిస్థితులనైనా ఆయన ఎదుర్కోగలరు. ఆ సమయంలో కఠిన నిర్ణయాలు తీసుకుని చివరి వరకు వాటిని పాటిస్తారు. ఆ సామర్థ్యం ఆయనకు ఉంది. ఆయన మాదిరి నేను ఉండాలని కోరుకుంటున్నాను. దేశం పట్ల బీజేపీ ఎంతో విధేయతతో ఉంటోంది' అని కొనియాడారు.

వయనాడ్ బాధితులకు
కేంద్రం నమ్మక ద్రోహం

ప్రియాంకాగాంధీ మండిపాటు

తిరువనంతపురం: కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన సర్వం కోల్పోయిన బాధితుల రుణాలను మాఫీ చేయలేమని కేంద్రంలోని మోదీ సర్కారు చేతులెత్తేయడంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి ప్రియాంకాగాంధీ గురువారం మండిపడ్డారు. ఈచర్యను న మ్మకద్రోహంగా అభివర్ణించారు. వయనా డ్ బాధితులు ఇళ్లు, భూమి, జీవనోపాధితో పాటు సర్వం కోల్పోయారు. అయినా కేంద్ర ప్రభుత్వం వారికి రుణ మాఫీ చేసేందుకు కూడా నిరాకరిస్తోంది. వారికి రుణా ల రీషెడ్యూల్, పునర్ నిర్మాణం మాత్రమే దక్కింది. ఇది ఉపశమనం కాదు... నమ్మకద్రోహమని ఫేస్ బుక్ పోస్ట్‌లో ఆమె పేర్కొన్నారు. కేంద్రం ఉదాసీనతను కాంగ్రెస్ పార్టీ, తాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నా రు. వయనాడ్‌లోని తమ సోదర, సోదరీమణులకు అండగా నిలబడతామని ఆమె హామీ ఇచ్చారు. వారి బాధను విస్మరించబోమని, న్యాయం జరిగే వరకు ప్రతి వేదికపైనా వారి తరపున గొంతుకను వినిపిస్తామని స్పష్టం చేశారు. ఇటీవల కేరళ హైకోర్టుకు కేంద్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌ను ప్రియాంక తప్పుబట్టారు. ప్రకతి వైపరీత్యాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా మార్గదర్శకాలకు అనుగుణంగా మా త్రమే రుణాలను రీషెడ్యూల్ చేయవచ్చు లేదా పునర్నిర్మించవచ్చు అని కేంద్రం పేర్కొంది. బాధిత వ్యక్తులు తీసుకున్న రు ణాలను మాఫీ చేసే అవకాశం గురించి హైకోర్టు నోటీసుకు సమాధానంగా కేం ద్రం అఫిడవిట్ సమర్పించింది. గత సంవత్సరం ఆగస్టు 19న కేరళ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) ప్రత్యేక సమావేశంలో జరిగిందని, ప్రకతి వైపరీత్యాలపై ఆర్బీఐ మార్గదర్శకాలలో పేర్కొన్న విధంగా సహాయ చర్యలను వర్తింపజేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారని కేంద్ర ఆర్థిక మంత్రి త్వ శాఖ పేర్కొంది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరైనట్లు తెలిపింది.

రాణా అప్పగింత వెనుక 'యుపిఎ' కృషి
మోదీ సర్కారు చేసిందేమీ లేదు

మాజీ హోంమంత్రి చిదంబరం

న్యూఢిల్లీ: ముంబై పేలుళ్ల కేసులో నిందితుడు తహవ్వుర్ రాణాను అమెరికా ప్రభుత్వం భారత్‌కు అప్పగించడం తమ ఘనతేనని కేంద్రంలోని మోదీసర్కారు చెప్పుకోడాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ హోంశాఖమంత్రి పి.చిదంబరం తప్పుబట్టారు. మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను ప్రారంభించకపోగా... యూపీఏ ప్రభుత్వం ప్రారంభించిన పరిణతితో కూడిన వ్యూహాత్మక దౌత్యం నుండి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తోందన్నారు. రాణా అప్పగింతను సాధ్యం చేయడానికి మోదీ సర్కారు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ఈ పరిణామంపై మోదీ ప్రభుత్వం తమ గొప్పతనమేనని చెప్పుకోడానికి తొందరపడుతున్నప్పటికీ, నిజం వారి మోసానికి దూరంగా ఉందని చిదంబరం ఒక ప్రకటనలో తెలిపారు. రాణా అప్పగింత... యుపీఏ ప్రభుత్వం అమెరికాతో సమన్వయంతో చేపట్టిన దౌత్య, చట్టపరమైన నిఘా ప్రయత్నాల పరాకాష్ఠ అన్నారు. 64 ఏళ్ల రాణా పాకిస్థాన్‌లో జన్మించిన కెనడా జాతీయుడు. 2008 ముంబై ఉగ్రవాద దాడుల ప్రధాన కుట్రదారులలో ఒకరైన అమెరికా జాతీయుడ డేవిడ్ కోల్మన్ హెడ్లీ అలియాస్ దావూద్ గిలానీకి సన్నిహితుడు. రాణా భారత్‌కు తీసుకువచ్చే నవంబర్ 11, 2009న ప్రారంభమైందని చిదంబరం చెప్పారు. 26/11 కుట్రలో పాల్గొన్న హెడ్లీ (అమెరికా పౌరుడు), తహవ్వుర్ రాణా (కెనడా పౌరుడు), ఇతరులపై న్యూఢిల్లీలో ఎన్ఐఏ కేసు నమోదు చేసిందని ఆయన అన్నారు. ఆ నెలలోనే యూపీఏ ప్రభుత్వ ప్రభావశీల విదేశాంగ విధానానికి కృతజ్ఞతలు తెలుపుతూ కెనడా విదేశాంగ మంత్రి భారత సంస్థలకు సహకారం అందిస్తామన్నారు. కోపెన్‌హాగన్‌లో విఫలమైన ఎల్ ఈటీ కుట్రకు సహకరించినందుకు ఎఫ్ బీఐ 2009లో చికాగోలో రాణాను అరెస్టు చేసిందని... నవంబర్ 2008 నుండి జులై 2012 వరకు కేంద్ర హె మంత్రిగా ఉన్న చిదంబరం స్పష్టం చేశారు. 2011 జూన్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో ప్రత్యక్ష ప్రమేయంపై రాణాను అమెరికా కోర్టు నిర్దోషిగా ప్రకటించినప్పటికీ ఉగ్రవాద సంబంధిత ఇతర నేరాలకు ఆయన దోషిగా నిర్ధారించబడి 14 సంవత్సరాల జైలు శిక్ష విధించబడిందని తెలిపారు. ఆనాడే యూపీఏ ప్రభుత్వం ముంబై పేలుళ్ల కేసులో రాణా నిర్దోషిగా విడుదలవడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిందని, దౌత్యపరమైన ఒత్తిడిని సజీవంగా ఉంచిందని చిదంబరం పేర్కొన్నారు.

ఆర్‌టిఐ చట్టాన్ని నిర్వీర్యం చేసిన డిపిడిపి చట్టం

సెక్షన్ 44(3)ను వెనక్కి తీసుకోవాలి: ఇండియా కూటమి

త్వరలో కేంద్ర ఐటి శాఖ మంత్రికి వినతిపత్రం

న్యూఢిల్లీ : ప్రజాప్రయోజనం ఉన్నప్పటికీ వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వకుండా ప్రభుత్వ సంస్థలు నిరోధించేందుకు వీలు కల్పించేలా ఆర్‌టిఐ చట్టానికి సవరణ తీసుకువచ్చిన డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ యాక్ట్(డిపిడిపి)లో సెక్షన్ 44 (3)ను వెనక్కి తీసుకోవాలని ప్రతిపక్ష ఇండియా కూటమి డిమాండ్ చేసింది. ఆ సెక్షన్ సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) పై ప్రభావం చూపుతుందనే పౌర సమాజ సంస్థల అభ్యంతరాల నేపథ్యంలో జెపిసి నివేదికను పట్టించుకోకుండ ఆ సెక్షన్‌ను చేర్చి కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో చట్ట సవరణ చేసిందని కూటమి నేతలు ఆరోపించారు. డిపిడిపి చట్టంలోని సెక్షన్ 44(3)ను తొలగించాలని కోరుతూ ఉమ్మడి వినతిపత్రంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సహా, అఖిలేశ్‌యాదవ్(ఎస్‌పి) తదితరులు సంతకాలు చేశారని, త్వరలోనే కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తామని ఇండియా కూటమి సంయుక్త విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత తరుణ్ గొగొయ్ వెల్లడించారు. ఆర్‌టిఐ చట్టం సెక్షన్ 81)(జె)లో ఏదైనా వ్యక్తిగత సమాచారం వెల్లడిస్తే వ్యక్తుల వ్యక్తిగత గోప్యతపై అనధికార దాడికి తావు కల్పించే పక్షంలో ఆ స మాచారాన్ని వెల్లడించకుండా మినహాయింపు ఇ వ్వొచ్చు. అయితే ఆ సమాచారం ప్రజా ప్రయోజనానికి సంబంధించినదని నిరూపిస్తే మినహాయింపు ఉండదు. కానీ, 2023 ఆగస్టు 11న చట్ట రూపం తీసుకున్న డిపిడిపి చట్టంలోని సెక్షన్ 44(3) ప్రకారం ఆర్‌టిఐ చట్టంలో ఈ సెక్షన్‌ను సవరించారు. కొత్త సవరణ ప్రకారం ప్రజా ప్రయోజనంతో సం బంధం లేకుండా వ్యక్తిగత సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ సంస్థ లు ఆపవచ్చు. గతంలో ఈ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టగా, జెపిసికి పంపారని, అయితే జెపిసి నివేదికను పట్టించుకోకుండా బిజెపి ప్రభుత్వం అలవాటు ప్రకారం చట్ట సవరణలో సెక్షన్ 44 (3)ను చేర్చిందని గొగొయ్ ఆరోపించారు. తాము అప్పుడే అసమ్మతి నోట్‌ను ఇచ్చామని గుర్తు చేశారు. నాడు మణిపూర్ విషయంలో లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు చర్చ జరిగిన రోజున హడావుడిగా బిల్లును పెట్టి ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నదన్నారు. మీడియా సమావేశంలో ఎం.ఎం.అబ్దుల్లా (డిఎంకె), ప్రియాంక చతుర్వేది(శివసేన యుబిటి), జాన్ బ్రిట్టాస్ (సిపిఐ(ఎం), జావేద్ ఖాన్ (ఎస్‌పి), నావల్ కిషోర్ (ఆర్‌జెడి)లు పాల్గొన్నారు.

ఉప ప్రధానిగా నితీశ్ : బిజెపి నేత ఆకాంక్ష

పాట్నా: బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ఉపప్రధాని పదవిపై దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. బిజెపి సీనియర్ నేత అశ్వనీ కుమార్ చౌబే వ్యాఖ్యలు ఇందుకు కారణమయ్యాయి. కేంద్ర మాజీ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే గురువారం మీడియాతో మాట్లాడుతూ జెడియూ అధినేత నితీశ్ కుమార్‌ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నట్లు చెప్పారు. 'ఎన్డీయేకు నితీశ్ చేసిన సేవలు వెలకట్టలేనివి. సంకీర్ణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సేవలను గుర్తించి ఆయనకు డిప్యూటీ పిఎం పదవి ఇవ్వాలన్నది నా కోరిక. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. ఒకవేళ అదే జరిగితే... బీహార్ నుంచి ఆ స్థానానికి చేరిన రెండో వ్యక్తిగా నితీశ్ నిలుస్తారు' అని అన్నారు. అంతకు ముందు బీహార్ నుంచి బాబూ జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా పనిచేశారు. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనుంది. నితీశ్ మరోసారి ఎన్నికల్లో పోటీ చేయాలని అనుకుంటున్నారు. రెండు దశాబ్దాలకుపైగా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్... ముఖ్యమంత్రి పదవిపై ఆశతో మళ్లీ కూటమి మారే ప్రయత్నం చేస్తారని విమర్శలు వస్తున్నాయి. ఏ పార్టీతో జట్టుకట్టినా ముఖ్యమంత్రి స్థానం మాత్రం ఆయనదే. రాష్ట్రంలో ఈ రాజకీయాలతో కూటమిలో రెండోస్థానానికే పరిమితమైన బిజెపి... ఆయనను గౌరవప్రదంగా పక్కన పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం అభ్యర్థిగా నితీశ్ కుమార్‌ను ప్రకటించేందుకు బీజేపీ ఆసక్తి చూపడం లేదని ఇటీవల ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాల మధ్య బీజేపీ నేత వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం: రాజ్‌నాథ్ సింగ్

చెన్నై: రాజకీయ, సైనిక లక్ష్యాలు సాధించుకునేందుకు కొందరు సైబర్ దాడులను సాధనాలుగా వినియోగిస్తున్నారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం అందులో ఓ భాగమని వ్యాఖ్యానించారు. తమిళనాడులోని డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయని రాజ్‌నాథ్ అన్నారు. 'నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మానవ ప్రమేయం లేని వ్యవస్థను సృష్టిస్తోంది. చాలా విషయాలను ఏఐ అంచనా వేయడం చూస్తున్నాం. ఇప్పుడు సంప్రదాయ యుద్ధాలు (భూమి, జల, వాయు మార్గాల్లో చేసే యుద్ధం) చేసుకునే కాలం పోయింది. ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది' అని అన్నారు. 'ప్రస్తుతం మనమంతా 'గ్రే జోన్', హైబ్రిడ్ యుద్ధ శకంలో ఉన్నాము. రాజకీయ, సైనిక లక్ష్యాలు సాధించుకోవడానికి కొందరు సైబర్ దాడులను వినియోగిస్తున్నారు. ఆర్థిక యుద్ధం అనేది ఒక్కతూటా కూడా పేల్చకుండా రాజకీయ, సైనిక లక్ష్యాలను అమలుచేయగలవు. అందుకే వీటిని సాధనాలుగా మలచుకుంటున్నారు. సైబర్, అంతరిక్షం, సమాచార యుద్ధాలు కూడా సంప్రదాయ యుద్ధంలా ఎంతో శక్తిమంతమైనవి. వీటితో పోరాడేందుకు బహుళ డొమైన్ వాతావరణంలో సాయుధ దళాలు కలసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది' అని వ్యాఖ్యానించారు. 'మన పొరుగునున్న ప్రాంతాల నుంచి మనపై పరోక్ష యుద్ధం జరుగుతోంది. అక్కడి నుంచి ఉగ్రవాద ముప్పుతో ఇది మరింత తీవ్రమవుతోంది. సైబర్ దాడులకు బలికాకుండా ఉండాలంటే మన మంతా కలిసి పోరాడాలి' అని అన్నారు.

కూలీకి ఐటీ శాఖ షాక్

రూ.314 కోట్ల చెల్లించాలని నోటీసు



భోపాల్: ఓ సాధారణ కూలీకి ఆదాయ పన్ను శాఖ షాకిచ్చింది. పనికి వెళితే గానీ రోజు గడవని అతడికి రూ.314 కోట్ల పన్ను కట్టాలంటూ నోటీసులు పంపింది. ఆ నోటీసులు చూసి అతడు నివ్వెరపోయాడు. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లో ఆలస్యంగా వెలుగు చూసింది. మధ్యప్రదేశ్‌లోని బెతుల్ జిల్లాకు చెందిన చంద్రశేఖర్ పండిత్ రావు కోహద్ దినసరి కూలీగా పని చేసుకుని జీవితం సాగిస్తున్నాడు. అద్దె ఇంట్లో ఉంటున్నాడు. అతడి రోజు సంపాదన 200 నుంచి 300 రూపాయలు ఉంటుంది. ప్రతి రోజూ కూలికి పోతే గానీ అతడి ఇళ్లు గడవదు. అలాంటి అతడికి ఆదాయ పన్ను శాఖ నుంచి నోటీసులు వచ్చాయి. అది కూడా 314 కోట్ల 79 లక్షల 87 వేల రూపాయలు కట్టాలంటూ ఆ నోటీసుల్లో ఉంది. ఆ నోటీసులో ఉన్నది ఏమిటో తెలియగానే అతడు షాక్ అయ్యాడు. తాను జీవితాంతం కష్టపడ్డా కోటి రూపాయలు సంపాదించలేను. అలాంటిది అంత పన్ను కట్టమని నోటీసు రావటం ఏమిటి అనుకుని దు:ఖంలో మునిగిపోయాడు. నోటీసుల దెబ్బకు కుటుంబం మొత్తం ట్రోమాలోకి వెళ్లిపోయింది. ఒకరి తర్వాత ఒకరు అనారోగ్యం బారిన పడ్డారు. అసలే చంద్రశేఖర్‌కు గుండె జబ్బు ఉంది. నోటీసుల ఒత్తిడి తట్టుకోలేక అతడు కూడా అనారోగ్యం పాలయ్యాడు. ప్రస్తుతం నాగపూర్‌లో చికిత్స చేయించుకుంటున్నాడు. అందరూ ఆస్పత్రుల పాలుకావటంతో ఆర్థికంగా మరింత చితికిపోయాడు. ఈ దారుణానికంతటికీ కారణం ఓ భూమి. ఆ భూమి చంద్రశేఖర్ పేరు మీద ఉన్నట్లు ఆదాయ పన్ను శాఖ పొరపడింది. నోటీసులు పంపింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు తనిఖీలు మొదలుపెట్టారు. ఆ భూమి అతడి పేరు మీద లేదని తేల్చింది. ఇదే విషయాన్ని ఆదాయ పన్ను శాఖకు పంపింది. దీంతో చంద్రశేఖర్ కుటుంబం ఊపిరి పీల్చుకుంది.

మీ భవిష్యత్తు కోసం బహుజనులారా మాకు మద్దతివ్వండి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : మీ భవిష్యత్తు కోసం, మీకు సంబంధించిన అంశాల కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వండి అని బహుజనులకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ విజ్ఞప్తి చేశారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కోసం, వారి జనాభాకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కోసం కేంద్ర చట్టాన్ని తీసుకువచ్చేందుకు కట్టుబడి ఉన్నామని, రాజ్యాంగంలోని 15(5) అధికరణ ప్రకారం ఒబిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రైవేటు విద్యా సంస్థల్లో తక్షణమే రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ తీర్మానం చేసిన మరుసటి రోజే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా కుల గణన ద్వారానే రాజ్యాంగబద్ధంగా హామీ ఇచ్చిన సామాజిక న్యాం పునాది బలోపేతం అవుతుందని తీర్మానంలో పేర్కొంది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ తన 'ఎక్స్' ఖాతాలో తన సందేశాన్ని పోస్ట్ చేశారు. ''అహ్మదాబాద్‌లో జరిగిన ఎఐసిసి న్యాయపథ్ సమావేశంలో దేశంలోని బహుజనులకు వారి వాటా ఇచ్చేలా సామాజిక న్యాయాన్ని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ మూడు చరిత్రాత్మక తీర్మానాలను చేసింది. రిజర్వేషన్‌లపై ఉన్న 50 పరిమితిని రద్దు చేస్తూ జాతీయ చట్టాన్ని తీసుకువస్తాం. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కోసం కేంద్ర చట్టాన్ని తీసుకురావడం ద్వారా దానికి న్యాయ రూపం కల్పిస్తాం. ఆ వర్గాలకు వారి జనాభా ఆధారంగా బడ్జెట్‌లో వాటా ఇస్తాం. రాజ్యాంగంలోని 15(5) అధికరణలో చెప్పినట్లుగా ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలకు ప్రైవేటు విద్యా సంస్థల్లో రిజర్వేషన్ హక్కును తక్షణమే అమలు చేస్తామ'ని ఆయన పేర్కొన్నారు. ''దేశంలోని బహుజనులకు మా సందేశం స్పష్టంగా ఉంది. మీ భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశాలపై మాకు మద్దతివ్వండి. మా చేతులను శక్తివంతం చేయండి.. ఎందుకంటే 'హాత్ బద్లేగా హాలాత్ (పరిస్థితిని హస్తం(కాంగ్రెస్ ఎన్నికల గుర్తు) మారుస్తుంది).' అని రాహుల్‌గాంధీ అన్నారు.

మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు

కోల్‌కతా: రాష్ట్ర స్కూల్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) రిక్రూట్‌మెంట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బహిరంగంగా విమర్శించిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి కోర్టు ధిక్కార నోటీసు జారీ అయింది. స్వచ్ఛంద సంస్థ 'ఆత్మదీప్' తరపున న్యాయవాది సిద్ధార్థ్ దత్తా ఈ నోటీసులు జారీ చేశారు. ఎస్ఎస్‌సీ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ 26,000 మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈ నెల మూడో తేదీన సుప్రీంకోర్టు సమర్థించింది. సుప్రీం తీర్పును ఈ నెల ఎనిమిదో తేదీన బహిరంగంగా మమతా బెనర్జీ తప్పుపట్టడం అత్యున్నత న్యాయ స్థానానికి ఉన్న అథారిటీని బలహీనపరచడమేనంటూ ఆమెకు పంపిన నోటీసులో స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. సుప్రీంకోర్టు అధికారాలను ఉద్దేశ్యపూర్వకంగా ధిక్కరించినట్టు స్పష్టమవుతోందని, తీర్పుకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రోత్సహించే విధంగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని నోటీసులో పేర్కొంది. కాగా, 26 వేల మంది టీచర్ల నియమకాల రద్దును మమతా బెనర్జీ ఇటీవల సవాలు చేస్తూ 'ఎవరి ఉద్యోగమైనా తీసివేసే హక్కు ఎవరికుంటుంది... ఎవరికీ ఉండదు. మా ప్లాన్ 'ఏ' సిద్ధంగా ఉంది, బీ, సీ, డీ, ఈ కూడా సిద్ధంగా ఉంది. ఈ మాట అన్నందుకు నన్ను జైలులో పెట్టొచ్చు. అయినా ఖాతరు చేయను' అని అన్నారు. కోర్టు నిర్ణయం వెనుక 'కుట్ర' ఉందని ఆరోపించారు. అర్హులైన టీచర్లను దొంగలు, అనర్హులుగా ముద్రవేసే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.

మోదీ, బిజెపి కులగణనకు వ్యతిరేకం : తేజస్వి యాదవ్

పాట్నా: ప్రధాని మోదీ, బీజేపీలు కులగణనకు వ్యతిరేకమని ఆర్‌జేడీ నేత తేజస్వియాదవ్ ఆరోపించారు. మీడియాతో గురువారం ఆయన మాట్లాడుతూ... 'దేశవ్యాప్తంగా కలగణన చేపట్టాలి. కానీ ప్రధాని మోదీ, బీజేపీ కులగణనను వ్యతిరేకిస్తున్నారు. అందుకే కులగణన జరగడం లేదు. ఎప్పుడైతే దేశం వాస్తవిక చిత్రం ముందుకు వస్తుందో అప్పుడు వారి హిందూ ముస్లిం రాజకీయాలు అంతమవుతాయి' అని అన్నారు. కాగా, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ... కేంద్రం కులగణన నిర్వహించనందుకు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ

నెల రోజుల పాటు పోలీసు యాక్ట్ అమలు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ తెలియజేశారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.ఈ నిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మైనార్టీలకు రక్షణ కల్పించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: మైనార్టీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల సువార్త చర్చి కోఆర్డినేటర్ పాస్టర్ సిహెచ్ శ్యాంప్రసాద్, బిషప్ దుర్గం ప్రభాకర్‌లు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన పాస్టర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల కాలంలో పాస్టర్లపై దాడులు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి కోసం తాము ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరుగుతుందన్నారు. అయినా రక్షణ లేకుండా పోయిందన్నారు. తమ సంక్షేమం కోసం పాలకులు పాటుపడాలని కోరారు. ఈ సమావేశంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోసిప్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, హూజూర్ నగర్ నియోజకవర్గ సంఘం గౌరవ సలహాదారులు రెవ. ఉట్కూరి రాజు, పాస్టర్లు సిహెచ్ కిరణ్ కుమార్, పంది మార్కు, ఏర్పుల కిష్టోఫర్ పాల్గొన్నారు.

అకాల వర్షంతో రైతన్నకు తీవ్ర నష్టం

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా గురువారం అకాల వర్షం కురవడంతో రైతన్న చేతుకొచ్చిన పంట పూర్తి స్థాయిలో దెబ్బతిన్న పరిస్థితి. అకాల వర్షానికి వరి, మామిడి పంట తీవ్రంగా ప్రభావితంమై నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన పంట అకాల వర్షానికి తడిసి ముద్దఅవ్వడంతో రైతున్న కన్నీరుమున్నీరవుతున్నాడు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కూడా రైతులు తీసుకువచ్చిన పంట మొత్తం తడిసి రంగు మారడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదేవిధంగా మండల వ్యాప్తంగా దెబ్బతిన్న పంటల వివరాలను వ్యవసాయ అధికారులతో సర్వే నిర్వహించి నష్ట పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలి

ప్రజాపక్షం/బొమ్మలరామారం : తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మూడో మహాసభలు 15న జయప్రదం చేయాలని మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశం అన్నారు. మోటకొండూరులో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ మండలం సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని, కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ బిల్డింగ్ వర్కర్స్‌కు ప్రభుత్వ ఐడెంటి కాళ్లు ఇవ్వాలని, బ్యాంకు రుణాలు ఇచ్చి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు పల్లపు మల్లేష్, మెట్ల రాజు, ఏదుజర్రాళ్ల సాయిలు, లవడియా బుజ్జి, తుమ్మల జయమ్మ సమావేశంలో పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ

ప్రజాపక్షం/మోటకొండూరు : ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు తగ్గుతుంటే భారత దేశంలో గ్యాస్ ధరలు పెంచడం విడ్డూరంగా ఉందని పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని, లేనిచో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. ఆయన గురువారం మోటకొండూరు మండల సిపిఐ కార్యదర్శి గాధగాని మాణిక్యంతో కలిసి మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గ్యాస్ బండలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి ప్రజల పై పెనుభారం మోపిందని ధ్వజమెత్తారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ధరలు తగ్గించి ఒకేసారి పెంచడంతో పేద ప్రజలకు భరించలేని భారం మోపిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, సూదగాని వెంకన్న, పల్లె శీను, బోలగాని అశోక్, జీవికలపల్లి పాండు, సిద్దుల కుమారస్వామి, జీవిక లపల్లి గణేష్, బీరకాయల నరసింహ, బీరకాయల పోశయ్య, కట్ల శీను, నరసింహ చారి, గిరబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ప్రభుత్వం నిర్దేశించిన చార్జికంటే అధిక చార్జీలు వసూలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ జిల్లా మేనేజర్ దుర్గారావు మీసేవ కేంద్రాల నిర్వహకులను హెచ్చరించారు. గురువారం ఆయన నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి నల్గొండ పట్టణంలోని సుమారు 15 మీసేవ కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రస్తుతము రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల కై వచ్చిన దరఖాస్తుల డేటా ఎంట్రీ, వాటికి మీసేవ నిర్వాహకులు తీసుకుంటున్న ఫీజులు తదితర అంశాలను పరిశీలించి ఎవరు అధిక ఫీజులు వసూలు చేయడం లేదని, అక్రమాలకు పాల్పడటం లేదని నిర్ధారించుకొన్నారు.అనంతరం మాట్లాడుతూ మీ సేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే చార్జీలు తీసుకోవాలని అలా కాదని ఎక్కువ వసూలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల డేటా తో పాటు, భవిష్యత్తులో వచ్చే వాటిని కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్వహించాలని కోరారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ప్రజాపక్షం /హాలియా: హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. గురువారం హాలియా పురపాలక ప్రజలకు మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహాలియా పట్టణ ప్రజలకు మరింత మెరుగైన శానిటేషన్, మంచినీటి సేవలు అందించేందుకు పురపాలక సంఘం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.12.96 లక్షల వ్యయంతో 5500 లీటర్ల సామర్థం గల నీటి ట్యాంకర్ ను హాలియా మున్సిపాలిటీలోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు తీసుకువచ్చినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి , పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, ఎడవల్లి నరేందర్ రెడ్డి, చింతల చంద్రా రెడ్డి పాల్గొన్నారు.

వ్యాయామం చేసే వారికి ఇబ్బందులు రావొద్దు

ప్రజాపక్షం/కోదాడ: కోదాడ చెరువు కట్టపై ఉన్న కంపచెట్లను తొలగించి ఉదయాన్నే వ్యాయమం చేసే వారికి ఇబ్బందులు లేకుండా చూస్తామని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. గురువారం చెరువు కట్టపై కంపచెట్లు మొలచి ఇబ్బందిగా మారడంతో ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆమె సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో తెల్లవారుజాము నుండే పాఠశాల ప్రారంభిస్తున్నందున వ్యాయమం చేసేందుకు ఎక్కడ స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

చివరి గింజ వరకు కొంటాం

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

దళారులకు ధాన్యం తక్కువ ధరలకు అమ్మొద్దు

ప్రజాపక్షం/మోటకొండూరు : రైతులు ఎవరూ అదైర్యపడవద్దని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలో పి ఎ సి ఎస్ వంగపల్లి,ఆలేరు పి ఎ సి ఎస్ పరిధిలోని అమ్మనబోలులో వరిధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు వరి ధాన్యం తక్కువ ధరలకు అమ్మవద్దని, ప్రభుత్వ కోనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దత్తు ధర పోందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ పచ్చి మట్ల మదార్ గౌడ్, ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మౌలగాని మల్లేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్ పాల్గొన్నారు.

అమ్మనబోలును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

ప్రజాపక్షం/మోటకొండూరు : అమ్మనబోలు గ్రామాన్ని అన్ని విదాల అభివృద్ధి చేస్తూ మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన గురువారం మోటకొండూర్ మండలంలోని అమ్మనబోలు లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ నాయకులతో కలిసి క్యాసగల్ల స్వామి ఇంటి ఆవరణలో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో వండిన వంటకాలు దళితులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం అంబెద్కర్ రాసిన రాజ్యాంగంను బిజేపి నాయకులు జై శ్రీరామ్ అనే నినాదంతో ప్రజలకు మత ప్రచారం చేయడాన్ని ప్రతిఒక్కరు తిప్పి కోట్టాలని అన్నారు. దేశంలో కాంగ్రేస్ పాళిత రాష్ట్రాలలో ఒక మాదిరిగా బిజేపి పాలిత రాష్ట్రాలలో మరోక రీతిగా పరిపాలన సాగిస్తూ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్, డాక్టర్ కంకాల ఎలేందర్ పాల్గొన్నారు.

1600 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్: రాజీవ్ యువ వికాస్ ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన నిరుద్యోగులు స్థానిక ఎంపిడిఓ కార్యాలయాల్లో దరఖాస్తు పత్రాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు, ఏఏ యూనిట్లకు వచ్చాయన్న విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో డైరీ, రవాణ రంగం, కిరాణం షాపులకు ఎక్కువగా వచ్చినట్లు చెప్పారు. 1600 మంది ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోగా 450 మంది దరఖాస్తు పత్రాలు మాత్రమే ఎంపిడిఓ కార్యాలయంలో అందజేసినట్లు ఎంపిడిఓ బాలకృష్ణ తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి నమూనాను పరిశీలించారు. నమూన ఇంటిని లబ్దిదారులకు చూపించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మీడియాతో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 50వేల మంది 4లక్షల వరకు అర్హులైన నిరుద్యోగులు రుణాన్ని పొందవచ్చని తెలిపారు. దరఖాస్తు గడువు ఈనెల 14తేదీ వరకు ఉందని చెప్పారు.

ఉపాధి పనులను వాటర్ షెడ్ పద్ధతిలో గుర్తించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: యుక్తధార పోర్టల్ ద్వారా ఉపాధి హామీ పనులను వాటర్ షెడ్ పద్ధతిలో గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 23 మండలాల పరిధిధిలోని ఇంజనీరింగ్ కన్సల్టెన్స్, టెక్నికల్ అసిస్టెంట్‌లకు నిర్వహించిన యుక్తధార శిక్షణ తరగతుల్లో డిఆర్‌డిఎ పిడి అప్పారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలో వివిధ పనులు వాటర్ షెడ్ పద్ధతులో ఎత్తు పల్లాల నుండి దిగువ పల్లాల వరకు గుర్తించాలన్నారు. ఉపాధి హామీలో వాటర్ షెడ్ పద్ధతి ప్రకారం ఎన్ఆర్ఎం హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్‌ను గుర్తించాలన్నారు. ఈ పనులను జిల్లా వ్యాప్తంగా త్వరగా అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

పోషణపక్షం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/యాదాద్రి : జిల్లాలో పోషణ పక్షంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ హనుమంత రావు రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డితో కలిసి పోషణ పక్షం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం ఏప్రిల్ 8వ తేదీ నుండి ఏప్రిల్ 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున షెడ్యూలు ప్రకారం రోజు వారి కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించాలని, కార్యక్రమాల ఫొటోస్ డాష్ బోర్డులో అప్లోడ్ చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిలా సంక్షేమ అధికారి నరసింహ రావు, జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్, డిపిఓ సునంద బీసీ మరియు మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ యాదయ్య, డిపిఆర్ఓ అరుంధతి మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులు , పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కార్యాచరణ

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/నందికొండ: దర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం కింద గిరిజన తండాలు, వెనుకబడిన గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు గాను కార్యాచరణ ప్రణాళికతో పాటు, అంచనాలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.దర్తి ఆబా యోజన పథకం కింద కల్పించే మౌలిక వసతుల విషయమై గురువారం ఆమె నందికొండ మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన తండాలలో మౌలిక వసతుల కల్పనకై అంచనాలను రూపొందించే నిమి త్తం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయ డం జరిగిందని, దర్తి ఆబా యోజన కింద సుమారు 95 కోట్ల రూపాయల వ్యయంతో నల్గొండ జిల్లాలో అన్ని చెంచు పెంటలు, గూడెం లలో ముఖ్యంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో తిరుమలగిరి సాగర్, పెద్దవూర, త్రిపురారం మండలాలలో గుర్తించిన 18 తాండాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు అందిన తర్వాత రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు

దరఖాస్తు గడువు పొడిగింపు

ప్రజాపక్షం/యాదాద్రి : యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు జిల్లా ఉపాధికల్పన అధికారి/అధికారిణి యాదాద్రి జిల్లా తెలియచేయునది ఏమనగా! భారత సైన్యంలో అన్ని కేటగిరీలలో జూనియర్ కమిషన్ ఆఫీసర్లు/ఇతర హోదాల నియామకం కోసం వెలువరించిన ఆన్లైన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ దరఖాస్తు గడువు ఏప్రిల్ 25 వరకు పొడిగించినందున అర్హత మరియు ఆసక్తి గల యాదాద్రి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు తమ విద్యార్హత సర్టిఫికట్స్‌తో ఆన్లైన్‌లో www.joinindianarmy.nic. దరఖాస్తులు చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పన అధికారి/అధికారిణి శ్రీమతి పి.సాహితి ఒక ప్రకటనలో తెలిపారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టండి

సిపిఐ డిమాండ్

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: యాదరిగుట్టపట్టణంలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం భవనగిరి రోడ్లు భవనాల శాఖ ఈ కార్యాలయంలో సూపరింటెండ్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మలు మాట్లాడుతూ యాదగిరిగుట్ట నుండి పాత గుట్టకు వెళ్లే రోడ్డు పూర్తిగా పాడైపోయి భక్తులకు,స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు, ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. పాతగుట్టకు భక్తులను చేరవేసే గుర్రం బండ్లు కూడా పాడై ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు.యాదగిరిపల్లి చౌరస్తాలో రోడ్డు చెడిపోయి భారీ గుంతలు ఏర్పడడం వలన భారీ వాహనాలు వచ్చే సందర్భంగా విపరీతమైనటువంటి దుమ్ము ధూళి లేస్తుందని,గాంధీనగర్ లోని గాంధీ బొమ్మ నుండి రిజిస్ట్రేషన్ ఆఫీస్ వరకు రోడ్డు పూర్తిగా చెడిపోయి గుంతల మయం అయిందని,వెంటనే రోడ్ల మరమ్మతులు చేయాలని,లేనియెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బురి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు పేరబోయిన పెంటయ్య, రైతు సంఘం నాయకులు పేరబోయిన బంగారి, మండల కార్యవర్గ సభ్యులు మాటూరు మల్లయ్య, నిమ్మ తోట బిక్షపతి పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ దొంగల ముఠా అరెస్టు

రూ. 3.50 లక్షల నగదు, రెండు కార్లు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం

రూరల్ సిఐ జి రాజశేఖర్ వెల్లడి

ప్రజాపక్షం/చివ్వెంల: రద్దీ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ప్రజల సెల్ ఫోన్లు దొంగిలిస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను చివ్వెంల పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుండి రూ. 3.50లక్షల నగదుతో పాటు రెండు కార్లు, ఆరు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సిఐ జి రాజశేఖర్ వెల్లడించారు. మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ ఫ్లైఓవర్ వద్ద ఎస్ఐ మహేశ్వరం తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు కార్లతో అనుమానస్పదంగా కొందరు వ్యక్తులు వెళ్తుండగా అడ్డుకొని తనిఖీ చేశారు. ఒక కారులో ప్రయాణిస్తున్న ఒకరు ఫరారీ కాగా ముగ్గురిని అదుపులో తీసుకొని విచారించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాకు చెందిన పసుపులేటి రాజు, కావడి సామేల్, కొమ్ము ఆదినారాయణ, సురేష్ లతో కలిసి జిల్లాలో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలింది. ఫిబ్రవరి మాసంలో జరిగిన శ్రీ లింగమంతులస్వామి పెద్దగట్టు జాతరలో ముగ్గురు వ్యక్తుల సెల్‌ఫోన్లు దొంగిలించారు. ఇందులో బొబ్బ వెంకట్ రెడ్డికి చెందిన ఫోన్‌లో ఫోన్‌పే ద్వారా బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 99800లను, కల్లెట్ల వీరయ్య ఫోన్ పే ద్వారా రూ. 54800, గొల్లపల్లి రమేష్ ఫోన్ పే ద్వారా రూ. 80వేలు సూర్యాపేట హైటెక్ బస్టాండ్ ఆవరణలో ఓ వ్యక్తి సెల్ ఫోన్ దొంగిలించి అందులో నుండి రూ. 1లక్ష 14400లు, బస్టాండ్ ఆవరణలో మరో వ్యక్తి వద్ద ఫోన్ దొంగిలించి రూ.1లక్ష 31381లు కాజేశారు. ఈ డబ్బులను తమ జల్సాల కోసం వాడుతున్నట్లు నిందితులు చెప్పారు. వీరి నుండి రూ. 3.50లక్షల నగదు, మహేంద్ర కెయువి 100 కారు, ఎర్టిగా కారు, 6సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో ప్రధాన నిందితుడు పసుపులేటి రాజు పరారీ కాగా మిగతా ముగ్గురిని కోర్టుకు హాజరు పర్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ నాగేశ్వర్, ఎఎస్ఐ సుధాకర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గోవర్ధన్ ఉన్నారు.

మెరుగైన వైద్య సేవల కోసం కృషి

ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

ప్రజాపక్షం/నందికొండ: నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను త్వరలోనే రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిని నాగార్జునసాగర్ నియోజకవర్గానికి తీసుకురానున్నట్లు నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్‌రెడ్డి తెలిపారు.గురువారం ఆయన నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిల్ కాలనిలో ఉన్న కమలానెహ్రూ ఆసుపత్రికి ఈ బస్తీ దావఖానా అనుసంధానంగా పనిచేస్తుందని, ఈ దవఖాన పైలాన్ కాలనీ ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహతో మాట్లాడటం జరిగిందని త్వరలోనే మంత్రిని ఈ నియోజకవర్గానికి తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఆయా సబ్ సెంటర్ల పరిధిలో ఉన్న గృహస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏఎన్ ఎంలు ,ఆశ కార్యకర్తలు ఇళ్లిళ్ళు తిరిగి వ్యాక్సినేషన్, ఇతర వైద్య సదుపాయాలను కల్పించే వారని, వారికి ఉన్న పనిభారాన్ని తగ్గించేందుకుగాను జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో బస్తీ దవాఖాన సౌకర్యం మంజూరు చేసిందని, ఈబస్తీ దవాఖాన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒక డాక్టర్, స్టాఫ్ నర్సులు, టెక్నీషియన్ లతో పనిచేస్తుందని, ఈబస్తీ దవఖానలో టెస్టింగ్ ల్యాబ్ తో పాటు, సిబిపి ప్యాతలాజికల్, బయోలాజికల్ పరీక్షల ల్యాబ్ ఉంటాయని ,ఇక్కడ నిర్వహించే పరీక్షలకు సంబంధించిన రిపోర్టులను రోగుల మొబైల్ కు నేరుగా మెసేజ్ ద్వారా పంపించే ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ , మాజీ జడ్పిటిసి కర్నాటి లింగారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జంగయ్య, ర

రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సక్సెస్

ప్రజాపక్షం/రామడుగు: జాతీయ కాంగ్రెస్ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమిత్‌షా సహా బిజెపి నాయకులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నట్లుగా ఉందన్నారు. భారత రాజ్యంగ అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఈ పాదయాత్ర ద్వారా దేశ ప్రజలను జాగృతం చేసి వారిని చైతన్యవంతం చేయడానికి యాత్ర చేపట్టామన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో అనేక లాభాలు

ప్రజాపక్షం/మల్లాపూర్ : గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా అనేక లాభాలు చేకూరుతాయని మెట్‌పల్లి సిడిపివో వజ్రమ్మ అన్నారు.గురువారంమండలంలోనిశ్రీరాంపూర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో సూపర్‌వైజర్ శంకరమమతో కలిసి పాల్గొన్నారు. పిల్లల పెరుగుదల, చిన్నారులకు ఇవ్వాల్సిన పోషక ఆహారం, రక్తహీనత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్ రజిత, గర్భిణీలు, బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

20న యువ కార్మిక సదస్సు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : సింగరేణి లో యువ కార్మికుల సమస్యల పై ఈ నెల 20 న గోదావరిఖని లో జరిగే సింగరేణి ఆర్జీ వన్ ఏరియా యువ కార్మిక సదస్సు ను జయప్రదం చేయాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ కార్మికుల కు పిలుపు నిచ్చారు.గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2, 2ఏ ఇంక్లైన్ లలో ఆయన కార్మికుల ను కలిసిన అనంతరం మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత కార్మికుల అనేక సమస్యల్ని పరిష్కరించడం లో యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం చేయడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సింగరేణికి నూతన గనులు వచ్చే అవకాశం లేదని, నూతన గనులు వస్తనే యువ కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంటుందన్నారు. కొత్త గనుల కోసం, భవిష్యత్తులో యువ కార్మికుల ఉద్యోగ భద్రత కోసం ఏఐటియుసి పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు. సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఈ నెల 20 న గోదావరిఖని లో యువ కార్మికుల సదస్సు జరగనున్నదని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు,కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌పాల్గొని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలపై ప్రసంగిస్తారన్నారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఆర్గనైజింగ్ కార్యదర్శి బోగ సతీష్ బాబు,పిట్ కార్యదర్శులు పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, నాయకులు ఏవివిఎస్ ప్రకాశ్, ఎల్.రమేశ్ పాల్గొన్నారు.

మహనీయుల జయంతి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: మహనీయుల జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నాలుగురోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ యు.ఉమేష్ కుమార్ కలెక్టర్ చాంబర్‌లో ఆవిష్కరించారు. అన్ని డిగ్రీ, పిజి అనుబంధ కళాశాలల సమన్వయంతో విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనార్టీ, ఎన్ఎస్ఎస్ సెల్‌లు కలిసి బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సంధర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విసి తెలిపారు. ఈ నెల 11న ఉదయం 6.30 గంటలకు కరీంనగర్‌లోని గీతా భవన్ నుంచి 3.5 కిలోమీటర్ల ర్యాలీ విశ్వవిద్యాలయం వరకు చేరుకుంటుందని, అదే రోజు ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు వ్యాసరచన పోటీలను సైన్స్ కలాశాలలో నిర్వహించనున్నారన్నారు. 12న ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు రంగోలి కార్యక్రమాన్ని కామర్స్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నారు. 10 గంటల నుంచి ఒంటి గంట వరకు క్విజ్ పోటీలు ఉంటాయి. 13న కామర్స్ కళాశాల సెమినార్ హాలులో మహనీయులజయంతి పురస్కరించుకునికార్యశాలను నిర్వహించనున్నారు. 14న ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాలులో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహిస్తూ ముగింపు కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ సెల్ సమన్వయకర్త డాక్టర్ ఇ.మనోహర్ పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల అవగాహన అవసరం

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : మహిళలు తమ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలని, అప్పుడే వారి కుటుంబం, పిల్లలను ఆరోగ్యంగా ఎలా ఉంచాలో తెలిసే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా ఐకేపీ గ్రామ సంఘాల సభ్యులు, వి.ఓ.ఏ.లు మహిళలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జరిగే పోషణ అభ్యన్ కార్యక్రమాల్లో అంగన్ వాడి శాఖ వారితో కలిసి పాల్గొనాలని జిల్లా డిపియంలు మార్కెటింగ్ జేడి. మల్లేశం, ఫైనాన్స్ డిపియం విజయభారతి అన్నారు. జగిత్యాల మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో గురువారం వి.ఓ.ఏ. సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా డిపియంలు మల్లేశం, విజయభారతి మాట్లాడుతు ఈ యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని, తాగునీరు, నీడ, అందుబాటులో ముందులు, కావాల్సిన అన్ని ఉంచాలని, కేంద్రాలను వెంటనే ప్రారంభించాలన్నారు. ఎపియం వి. గంగాధర్, సి.సి.లు బి.రవీందర్, బి.మరియా, జి.శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు. సత్తవ్వ, కోశాధికారి శ్రీలత, మాజీ కార్యదర్శి భారతి, అన్ని గ్రామాల విఓఎలు, తదితరులు హాజరయ్యారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో జగిత్యాల జిల్లాలో అక్రమ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పటిష్టం చేయడం జరుగుతుందని సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామ శివారులో గురువారం పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో పోలీసులు దాడి చేశారని, పేకాట ఆడుతున్న ఐదుగురు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.10180 రూపాయలు, 5 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేశామని శ్రీనివాస్ తెలిపారు.

కేజ్ కల్చర్ యూనిట్ల పరిశీలన

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : జిల్లాలోని మధ్య మానేరు రిజర్వాయర్ జలాశయ పరిధిలో గల చీర్లవంచలో ఫిషిన్ ఫార్మ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేజ్ కల్చర్‌ను యూనిట్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం తనిఖీ చేశారు. రిజర్వాయర్‌లో వృత్తాకార పది మీటర్ల డయా సర్క్యూలర్ బోనులు, కేజ్ కల్చర్ యూనిట్లను ఏర్పాటు చేసి దానిలో దాదాపు 4.2 లక్షల విత్తనాలను నిల్వ చేశారు. ప్రస్తుత మిడ్ మానేరు రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గుముఖం పడుతుందని, ఎక్కువ పంజారాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని ప్రస్తుత నీటి మట్టం 8 టిఎంసిలు మాత్రమే ఉన్నందున వేసవి కాలం, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మరిన్ని హెచ్చుతగ్గులు సంబవించే అవకాశం ఉన్నదని, ఫిషిన్ ఫాం ప్రయివేట్ లిమిటెడ్ వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా ఫిషరీస్ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లలో తరుగు, కోతలొద్దు

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలాసత్పతి కేంద్రాల్లో రైతులకు అన్ని ఏర్పాట్లు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో ఎలాంటి తరుగు, కోతలు విధించొద్దని, ధాన్యం కల్లాల వద్ద రైతులకు అన్ని వసతులు కల్పించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంఅన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్‌తో కలిసి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల శాఖ అధికారులతో, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు లోటు రానివ్వడం లేదన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో ఒక్క గుంట భూమి సైతం ఎండిపోకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. గత కొనుగోళ్లలో రైతుకు 48 గంటల్లోగా ధాన్యం విక్రయ సొమ్ము చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులురాకుండాచూడాలని ఆదేశించారు. రైతులు ఎక్కువ కాలం కల్లాల వద్ద నిరీక్షించకుండా చూడాలన్నారు. ధాన్యం రవాణా చేసే లారీలు వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో కటింగ్ విధించవద్దని మిల్లర్లను ఆదేశించారు. రైతులు శుభ్రమైన, పక్వానికి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా గతంలోనే హార్వెస్టర్ల యజమానులతో సమావేశం నిర్వహించి షెడ్యూల్ హార్వెస్టింగ్‌పై అవగాహన కల్పించామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు పాల్గొన్నారు.

సన్నాల సాగుకు అత్యధిక ప్రోత్సాహం

కరీంనగర్ ప్రతినిధి: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పథకం అమలు చేయడం విప్లవాత్మకమని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం వంకాయగూడెంలో గురువారం సన్న బియ్యం లబ్దిదారుడు చలిగంటి గణేష్ ఇంట్లో భోజనం చేశారు.కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ సహపంక్తి భోజనం చేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఇంది రమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందిస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరిధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, సన్నాలు ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. రైతులు సన్నాల సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని, అందులో భాగమే సన్న బియ్యం పంపిణీ పథకమని తెలిపారు.సన్నబియ్యం లబ్దిదారుడు చలిగంటి గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఎమ్మెల్యే, కలెక్టర్‌తో పాటు భోజనం చేయడం గొప్ప అనుభూతి నిచ్చిందని గణేష్ అన్నారు.

సన్నబియ్యం పంపిణీ 90 శాతం పూర్తి

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజా పక్షం/పెద్దపల్లిరూరల్ : పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ మాసం 90 శాతం రేషన్ పంపిణీ పూర్తి చేశామని, ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని పెద్ద కల్వల గ్రామంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు రాజేశ్వరి రవి నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారులతో కలిసి భోజనం చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 90 శాతం వరకు రేషన్ పంపిణీ పూర్తయిందని, సాధారణంగా ప్రతి నెల 15 నుంచి 20వ తారీఖు వరకు రేషన్ బియ్యం పంపిణీ కొనసాగుతోందని, ఈ నెల సన్న బియ్యం పం పిణీ చేయడంతో నాలుగో తారీఖు ప్రారంభిస్తే నాలుగు రోజులలో 90 శాతానికి పైగా పూర్తయిందని ,సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచిస్పందన ఉందన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని అన్నారు. గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగేదని, నేడు సన్న బియ్యం ప్రజలు చాలా సంతోషంతో తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు.పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్, డిప్యూటీ తహసిల్దార్ మహేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్‌లో ప్రత్యేక గుర్తింపు

సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని,ప్రతిపక్షాలది అనవసర రాద్ధాంతమని,అందుకు సూర్యవర్మకు రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ మెంబర్‌గా అవకాశం రావడమే నిదర్శనమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారటీ మెంబర్‌గా నియమితులైన సూర్యవర్మను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలు మెచ్చే పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.సూర్యవర్మ మాట్లాడుతూ ఆర్‌టిఎ మెంబర్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,మంత్రులకు,పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. సిద్దిపేట జిల్లా ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ ఆర్‌టిఎ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, చంద్రశేఖర్, షాబోద్దిన్, పద్మారెడ్డి, కనకయ్య, మహిపాల్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ యాత్రకు పటిష్ట బందోబస్తు

కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: చిన్న హనుమాన్ జయంతి సంధర్భంగా ఈ నెల 12న కరీంనగర్‌లో నిర్వహించనున్నశ్రీ వీరహనుమాన్‌విజయ యాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. పోలీసు కమిషనర్, టౌన్ ఏసిపి కార్యాలయంలో గురువారం డివిజన్‌లోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. శోభాయాత్ర సంధర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ యాత్ర కరీంనగర్ లోని వైశ్యభవన్ పక్కన గల రామాలయం నుంచి ప్రారంభమై రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, గంజ్ రోడ్, రూరల్ పోలీసు స్టేషన్ చౌరస్తా, కమాన్ రోడ్ మీదుగా బస్టాండ్, తెలంగాణ చౌక్, ఐబి చౌరస్తా, కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ విగ్రహం తిరిగి రామాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. దాదాపు ఆరు కిలోమీటర్ల మేర నిర్వహించు ఈ యాత్రకు 500మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బందోబస్తులో భాగంగా స్టాటిక్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ పెట్రోలింగ్, అవసరమైన చోట రూఫ్ టాప్‌లతో పాటు సున్నితమైన ప్రాంతాల్లో పికెట్‌లుఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. సిసి కెమెరాల పర్యవేక్షణతో పాటు పోలీసు డ్రోన్‌లను వాడనున్నామని తెలిపారు.ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు దారి మళ్లింపు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. యాత్ర నిర్వహించు మార్గమంతా పోలీసు కమిషనర్ గురువారం ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. అడిషనల్ డిసిపి ఎ.లక్ష్మి నారాయణ, ఏసిపిలు వెంకటస్వామి (టౌన్), యాదగిరి స్వామి (ట్రాఫిక్), టౌన్ ఇన్స్‌పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, ఖరీముల్లా ఖాన్‌లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాల్సిందే

జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజాపక్షం/ ధర్మపురి : వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. ధర్మపురి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి, ఐపి సేవల రికార్డులు, ల్యాబ్, మెడికల్ ఫార్మసిని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల ద్వారా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్షలు ధైరాయిడ్, క్యాన్సర్, ఆస్తమా వంటి టెస్టులు ఏ విధంగా చేస్తున్నది డాక్టర్ల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పై అంతస్థులో రూ.లు 2కోట్లతో నిర్మిస్తున నిర్మాణ పనులు 70శాతం పూర్తి కాగా మిగిలిన 30 శాతం రెండు నెలల్లో తుది దశకు తీసుకురావాలని ఆదేశించారు. ఆసుపత్రిని ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని, ఆసుపత్రి ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించాలని ఆదేశించారు. ఆర్డీవో మధుసూధన్, తహశీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో రవీందర్, డిసిహెచ్ఎస్ రామకృష్ణ, సూపరింటెండెంట్ రవి, సైట్ ఇంజనీర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

27న బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ

ప్రజాపక్షం/చిగురుమామిడి:హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తిలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య అధ్యక్షతన గురువారం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించిందన్నారు. కెసిఆర్ ఆద్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలుపెరగని పోరాటాలు చేశారని, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిందని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా టిఆర్ఎస్, బిఆర్ఎస్‌గా ఆవిర్భవించిందన్నారు. ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభలో కెసిఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్తు గురించి దిశా నిర్దేశం చేయనున్నారని, ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. యేడాదిన్న కాలంలోనే కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపిపి కొత్త వినీత రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఆకవరం భవాని, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, సాంబారి కొమురయ్య, మాజీ సర్పంచులు సనీల్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్ తదితరులున్నారు.

'స్వాహా'కార సంఘంగా సహకార సంఘం

ఆడిటర్లకు చిక్కని అవినీతి పర్వం విచారణలో బయటపడ్డ కుంభకోణం

ప్రజాపక్షం/ చందుర్తి : చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కాస్త సీఇఓ అవినీతి అక్రమాల వల్ల 'స్వాహా'కార సంఘంగా మారింది అనడానికి 51 విచారణ లో వెలువడిన నిజలు నిలువుటద్దంలా మారాయి. రైతులకు సహకారాన్ని అందిస్తూ ముందంజలో నిలవాల్సిన చందుర్తి సింగిల్ విండో కార్యాలయం అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందనే నిజం విచారణలో బయటపడింది.దశాబ్దకాలం క్రితమే సీఇఓ అవినీతికి తెరలేపాడనే విషయం 51 విచారణలో తేటతెల్లమయ్యింది.ఏళ్ళ తరబడి చందుర్తి సింగిల్ విండో లో సీఇఓగా పని చేస్తున్న గంగారెడ్డి గుట్టు చప్పుడు కాకుండా సుమారు 2 కోట్ల వరకు పక్కదారి పట్టించాడని రైతులు వాపోతున్నారు.కోటి మూడు లక్షల రూపాయలు సీఇఓ స్వాహా చేశాడన్న నివేదికను విచారణ అధికారులు సింగిల్ విండోకి పంపారు.గతం లో రైతులకు తెలియకుండా పంట రుణాలు తీసుకొని 32 లక్షల పైచిలుకు పక్కదారి పట్టించాడని చందుర్తి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అవ్వగా సస్పెండ్ చేసి రిమాండ్ కి పంపారు.మరో 70 లక్షల రూపాయలు రైతులకు తెలియకుండా తీసుకున్న రుణాలు అధికారులకు తెలియకుండా అనాధికారికంగా బాధిత రైతులకు చెల్లించాడని ప్రచారంలో ఉంది.దీంతో అతని అవినీతి భాగోతం 2 కోట్లు దాటిందని రైతులు చర్చించుకుంటున్నారు.2013 నుండి నుండి ఇప్పటి వరకు ఉన్న పాలకవర్గాలు వ్యక్తిగత , దీర్ఘకాలిక రుణాలు 65 లక్షలు రికవరీ చేయకపోవడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణించి ఆ మొత్తాన్ని రికవరీ చేయాలి లేదా పాలకవర్గ సభ్యులు సంఘానికి జమ చేయాలని నోటీసులు ఇవ్వడం పాలకవర్గ సభ్యులకుకంటిమీదకుకులేకుండా పోయింది. దీంతో రుణాలు ఎవరెవరికి ఇచ్చారని డైరెక్టర్లు ఆరా తీయడం ప్రారంభించారు. సంఘం ఆదాయ, వ్యయాలపై ప్రతి ఏడాది ఆడిట్ నిర్వహించిన అవినీతి అక్రమాలు బయట పడకపోవడంతో సీఇఓ ఆడిట్ అధికారుకు సొమ్ము ముట్టజెప్పి విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారని ఆరోపనలు వినిపిస్తున్నాయి.జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యులను కఠినంగా శిక్షించి తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఆపరేషన్ 'కగార

పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎఎస్‌పి చిత్తరంజన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్‌లో ఆసిఫాబాద్ సిఐ రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు తాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సేవాదృక్పథంలో పోలీసులు ముందుకు వెళ్లి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నూతన బోరు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/ఖానాపూర్: ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నూతన బోరు ఏర్పాటు పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ ఇండ్ల వద్ద త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని. ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ దృష్టికి తీసుకువెళ్లగా గత వారం క్రితం డబుల్ బెడ్ రూమ్ కాలనీలో త్రాగునీటి సమస్య గురించి కాలనీవాసులను అడిగి తెలుసుకొని మీ సమస్యను పరిష్కరిస్తానని చెప్పి నూతన బోరు మోటర్లు వేయిస్తానని హామీ ఇచ్చి చెప్పిన మాట ప్రకారం, ఈ రోజు మున్సిపల్ ఆధ్వర్యంలో కమిషనర్ జాదవ్ కృష్ణ డబుల్ బెడ్ రూమ్ కాలనీ ఇండ్లవద్ద రెండు నూతన బోరు మోటార్లను వేయించారు. ఈ కార్యక్రమంలోమజీద్, రాజు, సత్యం, షబ్బీర్ పాష, జన్నారం శంకర్, దయాసంద్ నిమ్మల రమేష్, నంది రామన్న కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు విద్యార్థి మృతి

ప్రజాపక్షం/కొండాపూర్: పిడుగు పాటుకు గురై కళాశాల విద్యార్థి మృతి చెందిన ఘటన సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని గంగారం గ్రామములో చోటు చేసుకుంది. గంగారానికి చెందిన సంతోష్ కళాశాలకు వెళ్లివస్తుండగా భారీ వర్షం పడటంతో చెట్టు కిందకి వెళ్లాడు ,దీంతో చెట్టుపై పిడుగు పడటంతో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంతోష్ మృతితో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

కృతిమ మేధతో ఉజ్వల భవిష్యతు

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు చేతుల మీదుగా హత్నూర అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కృతమ మేధతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లాలలో కృతమ మేద ఎ1 ఆదారిత విద్యాభోదనను అన్ని పాఠశాలలో ప్రారంభించాలనే ఉద్దేశంతో జిల్లాలని విద్యార్థుల సంఖ్య ఎక్కువగా గల 15 పాఠశాలలను ఎంపిక చేసి వాటిలో ఎ1 విస్తరింప చేసే క్రమంలో ప్రత్యేకంగా వారికి కంప్యూటర్లను అందజేయడం జరిగిందన్నారు. ఇది వరకేజిల్లాలో కృతమ మేధ ఆదారిత ఎ1 కార్యక్రమన్ని 33 పాఠశాలల్లో మార్చి 15 న ప్రారంభించడం జరిగిందని అదే విధంగా జూనియర్ కళాశాల విభాగంలో అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ హత్నూరకు 10 కంప్యూటర్లు అందజేసి అక్కడ జేతఈ మెయిన్స్ ఎంసెట్ కోచింగ్ పూర్తి స్థాయిలో నిర్వహించేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషన్ కలెక్టర్ చంద్రశేఖర్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మాధురి, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/పిట్లం:నిజాంసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం చిల్లర్గి పరిధిలో గురువారం వరి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సొసైటీ చైర్మెన్ శపథంరెడ్డి ప్రారంభించారు. రైతులు ఆరుగాలం కష్టపడించిన వరి ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలుకేంద్రంలో విక్రయించి లబ్ధి పొందాలన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకే మద్దతు ధర కల్పిస్తూ, అన్ని వసతులతో కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, డాకూరి వెంకట్‌రెడ్డి, జొన్న మోహన్‌రెడ్డి, జంబిగె హన్మండ్లు, షేక్ నజీర్, సంజీవ్, ఏఈఓ వీణ, రైతులు, నాయకులు, సొసైటీ కార్యదర్శి సంతోష్‌రెడ్డి, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి దుర్మరణం

ప్రజాపక్షం/ కాసిపేట: ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం కాసిపేట మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని పల్లంగూడ గ్రామానికి చెందిన వెడ్మ కిషన్ (34) బుధవారం ఉదయం 10 గంటలకు పని నిమిత్తం ఇంటి నుండి బయటకు వెళ్లి రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వచ్చి స్నానం చేసేందుకు ఇంటిలోని బావి దగ్గర ఉన్న మోటర్ వద్దకు నీళ్లు పట్టుకునేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి కిషన్ కింద పడిపోగా అతనిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి అప్పటికే మరణించినట్లు డాక్టర్ తెలిపారు. మృతుడికి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

బాలికపై దాడి నిందితునికి ఐదేళ్లు జైలు

ప్రజాపక్షం/నిజాంసాగర్: మైనర్ బాలికపై దాడికి పాల్పడిన వ్యక్తికి న్యాయస్థానం 5 సం.ల కఠిన కారాగార శిక్షను విధించింది. నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపిన కథనం ప్రకారం మండలంలోని బూర్గుల్ గ్రామానికి చెందిన శేక్ షాదుల్ 16 జనవరి 2021 సం.లో గ్రామంలోని పల్లె ప్రకృతివనంలో ఆడుకుంటున్న బాధితురాలిని చెరుకు గడ ఇస్తానని చెప్పి ఇంట్లోకి పిలిచి లైంగిక దాడికి పాల్పడ్డాడని, బాధితురాలు వారి తల్లి తండ్రులకు తెలియజేయగా వ్యవసాయ పనులకు వెళ్ళివచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా న్యాయస్థానం షాదుల్‌కు 5 సం.ల కఠిన కారాగార శిక్షతో పాటు 2 లక్షల రూపాయల నష్టపరిహారం విధించినట్లు ఎస్సై తెలిపారు.

చివరి నిమిషంలో ప్రాణం కాపాడిన పోలీసులు

ప్రజాపక్షం/శివ్వంపేట: ఉరి వేసుకున్న వ్యక్తికి చివరినిమిషంలో పోలీసులు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ఘటన శివ్వంపేట మండలం దేవమ్మగూడ తండాలో చోటుచేసుకుంది. బుధవారం రాత్రి తండాకు చెందిన లున్సావత్ రాజు (30) మద్యం సేవించి ఇంట్లోవారిని కొట్టడంతో వారు డయల్ 100కు కాల్ చేశారు. వెంటనే చేరుకున్న శివ్వంపేట పోలీసులు పరిశీలించగా లున్సావత్ రాజు ఇంట్లో ఉరివేసుకున్నాడు. పోలీసులు వెంటనే డోరు పగలగొట్టి కిందకు దించి కానిస్టేబుల్ విష్ణువర్ధన్‌రెడ్డి సీపీఆర్ చేయడంతో ఊపిరి తీసుకున్నాడు. వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు వారి కారులో తీసుకురాగా అక్కడి నుంచి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజు ప్రస్తుతం వెంటిలెటర్‌పై చికిత్స తీసుకుంటున్నాడు. తన భర్త ప్రాణాలు కాపాడిన శివ్వంపేట పోలీసులకు రాజు భార్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నిరంతర విద్యుత్ సరఫరే లక్ష్యం

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

ప్రజాపక్షం/మెదక్ప్రతినిధి: పేదవారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయానికి 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ స్పష్టం చేశారు. గురువారం మెదక్ మండలం బాలనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన 33/11 కె.వి సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రాంభించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేయడంతో లబ్ధిదారుడు కట్రోత్ శివ ఇంట్లో ఎమ్మెల్యే రోహిత్ సహ సహపంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద, ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. మా ప్రభుత్వం పేదల ప్రభుత్వంని పేదల కోసం పరితపించే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని ఉద్దేశ్యంతో వున్నారని తెలిపారు. గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. భవిష్యత్ లో విద్య, వైద్యం రంగాలను మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందు కెళ్తామన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా అందించడం ధ్యేయంగా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామని శాసనసభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్‌సీ శంకర్, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు,అధికారులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

14వ మధ్యాహ్న భోజన కార్మికుల రెండవ మహాసభలు

ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి

ప్రజాపక్షం/బాన్సువాడ: ఈనెల 14న బాన్సువాడలో జరిగే మధ్యాహ్న భోజన పథకం జిల్లా రెండవ మహాసభలను విజయవంతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్న బోజన కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో చాంద్ పాషా, విజయలక్ష్మి, శేషమ్మ, అమీర్ బేగం తదితరులున్నారు.

పంచాయతీ భవనాలను వేలం వేస్తాం

ప్రజాపక్షం/నేరడిగొండ: గత రెండు సంవత్సరాల క్రితం నూతన గ్రామపంచాయతీల భవనాలను నిర్మించిన బిల్లులు ఇప్పటివరకు అందకుండా కాలం వెళ్లదీస్తున్న మాజీ సర్పంచుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయని మండలంలోని సవర్గం సర్పంచ్ కళ్యాణి మహేందర్, తన ఆవేదనను వెలబుచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కట్టిన బిల్లులు అందక తెచ్చిన అప్పులు తీరక దాదాపు 20,30 లక్షలు అప్పు చేసి భవనాలను నిర్మించాం రెండు సంవత్సరాలు దాటిపోయిన ఇప్పటివరకు భవనాల బిల్లులందకపై అధికారులను వేడుకుంటే మా పని మేము చేసి పంపించాము అని చేతులు దులుపుకుంటున్నారు. తప్ప బిల్లులను మంజూరు చేయడం లేదని మా సమస్యలు ప్రభుత్వానికి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ సదర్భంగా అటు ప్రభుత్వ నుండి బిల్లులందక ఇటు వడ్డీలు కట్టలేక కట్టిన బిల్డింగుల ను వేలం వేసి మా డబ్బులు మేము రాబట్టుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని భవనాల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు.

సకాలంలో ఉపాధి కూలీలకు వేతన చెల్లింపులు

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్: అభివృద్ధి పనుల్లో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించి వేతన చెల్లింపులు సకాలంలో చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అధికారులకు సూచించారు. గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం కోయవాగు గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి ఫారం ఫాండ్ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కొనసాగుతున్న పనులలో ఉపాధి కూలీలకు వంద రోజుల పని కల్పించాలని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా అధిక ఉష్ణోగ్రత సమయంలో ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేపట్టాలని, పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు త్రాగు నీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తదితర సౌకర్యాలు కల్పించాలని, అత్యవసర వైద్య సేవల నిమిత్తం ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నిరుద్యోగ య ఉవతకు ఆర్థిక చేయూత అందించి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని, జిల్లాలోని అర్హత గల అభ్యర్థులు ఈనెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండల కేంద్రాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకని ప్రభుత్వం అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చింతగూడ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నర్సరీ పనులను పరిశీలించారు. వేసవి కాలం అయినందున సకాలంలో మొక్కలకు నీటిని అందించి సంరక్షణ చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్, ఉపాధిహామీ అడిషనల్ ప్రోగ్రాం అధికారి చంద్రశేఖర్ రావు, పంచాయతీ కార్యదర్శులు, కుమ్మరి హరీష్, ఎఇఒ సృజన, ఇసి శ్రావణ్, రమావేది, రాజు, ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలను అన్ని రకాలుగా ఆదుకుంటాం

మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

ప్రజాపక్షం/గజ్వేల్: రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కొడకండ్ల శివారులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం రూ 2 లక్షల పంట రుణమాఫీతో రైతులు సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేస్తుండగా, దళారులను ఆశ్రయించి అన్నదాతలు నష్టపోవద్దని తెలిపారు. ముంఖ్యగా రైతులు అడిగిన ప్రతిచోట ధాన్యం కొనుగోళ్లు చేపడుతుండగా, ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని కోరారు. కాగా గ్రేడ్ మొదటి రకానికి రూ 2320, సాధారణ రకానికి రూ 2300 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న రకం ధాన్యానికి అదనంగా ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతగా ఉత్సవాలు జరుపుకోవాలి

పోలీసు కమిషనర్ సాయి చైతన్య

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్: ప్రతి ఒక్కరు శాంతి సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో ఉత్సవం జరుపుకోవాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య అన్నారు. గురువారం కమాండ్ కంట్రోల్ సమావేశం హాల్లో ఈనెల 12న నిజామాబాద్‌లో కంఠేశ్వర్ నుండి ఆర్ఆర్ చౌరస్తా వరకు జరగనున్న హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా ర్యాలీ నిర్వాహకులతో, వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాటించవలసిన నియమ నిబంధనలు చేయవలసినవి, చేయకూడనివి వివరించారు. ఇతరులకు, సామాన్యులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా చట్టవ్యతిరేకంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్లను నిషేదించడం జరిగిందన్నారు. సమావేశంలో ట్రైనీ ఐపిఎస్ సాయి కిరణ్ పత్తిపాక, అదనపు పోలీసు కమిషనర్ (స్పెషల్ బ్రాంచ్) శ్రీనివాస్ రావు, ఇన్‌చార్జి అదనపు డిసిపి (అడ్మిన్) మస్తాన్ అలీ, నిజామాబాద్ ఏసిపి, రాజా వెంకట్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఆర్యసమాజ్, ఏబివిపి, హిందూ వాహిని తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల తనిఖీ

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా..? లేవా..? అని తనిఖీ చేశారు. మెనుప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం అందిస్తున్నారా.. అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. నాసిరకమైన బియ్యం ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు, సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట్ ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్,మోర్తాడ్ ఎంపీడీవో తిరుమల, స్థానిక తహసీల్దార్ కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. స్వప్న తదితరులున్నారు.

నగర పరిశుభ్రతపై కమిషనర్ దిలీప్ ఆకస్మిక పరిశీలన

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : నిజామాబాద్ నగర పరిశుభ్రతను, సానిటరి కార్మికుల హాజరును మునిసిపల్ కమిషనర్ దిలీప్ ఆకస్మికంగా సందర్శించారు. గురువారం ఉదయం పని ప్రారంభం అయ్యే సమయానికి అనగా 5 గంటలకు హాజరు పట్టీలను, పరిశుభ్రతపై కార్మికులను కమిషనర్ సర్కిల్ 3 పెద్ద బజార్ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో సందర్శించి కార్మికులు, జవాన్ల హాజరును తీసుకున్నారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన డ్యూటి సక్రమంగా చేసుకోవాలని, డ్యూటీలో అలసత్వానికి తావివ్వరాదని అన్నారు. పనుల పట్ల అలసత్వాన్ని సహించమని అన్నారు. మురుగు కాలువలు, రోడ్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్‌తో పాటు సానిటరి ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఆధిపత్యం కోసం ఉద్యోగి సస్పెండ్

ప్రజాపక్షం/మాక్లూర్: మాక్లూర్ మండలంలోని ప్రాథమిక సహకార సంఘం వివాదాలకు పోరుగా మారింది. తాజా మాజీ చైర్మన్ ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం ఉద్యోగులను సస్పెండ్ చేసే స్తాయికి చేరింది. మండలంలోని చిక్లి గోదాం పరిధిలోని గుంజిలి గ్రామానికి చెందిన హరీష్‌ను మాజీ చైర్మన్ గోపు లక్ష్మి నియమించారు. హరీష్ అనే ఉద్యోగి మాజీ చైర్మన్ సమీప బంధువు కావడంతో ఉద్యోగిని ఎలాగైనా తొలగించాలని సంబంధిత సిబ్బంది మరికొందరు వేచి చూశారు. ఇంతలోని యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభమయ్యాయి. గతంలో ఈ గోదాం పరిధిలోని కొనుగోలు కేంద్రాలు సొసైటీ సిబ్బంది సమక్షంలో నిర్వహించారు. ఇప్పుడు తాజాగా గుంజిలి, వల్లభాపూర్ గ్రామాలకు సంబంధించిన కొనుగోలు కేంద్రాలను ఐకెపి సిబ్బందికి అప్పజెప్పారు. చిక్లి, కొత్తపల్లి గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ వారు నిర్వహిస్తున్నారు. మాజీ చైర్మన్ గోపు లక్ష్మి తన యుడు రంజిత్ తన ధాన్యాన్ని చిక్లి గ్రామ కొనుగోలు సెంటర్ ద్వారా రైస్ మిల్‌కు తరలించి తన ఆధిపత్యం చెలాయించాలని ఉద్దేశంతో చిక్లి గోదాం ఇన్‌చార్జి అయిన హరీష్‌ను భయభ్రాంతులకు గురి చేసి ధాన్యానికి సంబంధించిన ట్రాక్షిట్ రాయించుకొని ధాన్యాన్ని తరలించారు. దీనిపై డిసివోకు ఫిర్యాదు రావడంతో క్లస్టర్ ఆఫీసర్ స్వప్నతో ఈ వ్యవహారంపై విచారణ నిర్వహించారు. ఈ వ్యవహారంపై మాక్లూర్ ప్రాథమిక సహకార సంఘ సెక్రెటరీ ప్రవీణ్ సంప్రదించగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మరో గ్రామానికి సంబంధించిన దాన్యాన్ని పంపించినందున విధుల నుంచి తొలగించినట్టు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అండతో మాజీ చైర్మన్ గోపు లక్ష్మి రెండు కోట్లకు పైగా అక్రమాలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఒకరిపై ఉన్న కోపాన్ని మరో ఉద్యోగిపై చూయించి తొలగించడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిక్లి గోదాం పరిధిలోని రైతులందరికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ధాన్యం కొనుగోలులో గాని, ఎరువుల్లో గాని రైతులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేవాడని ఎల్లప్పుడు గోదాం పరిధిలో అందుబాటులో ఉండేవాడు హరీష్ ని తొలగించడం సరియైన నిర్ణయం కాదని చిక్లి, కొత్తపల్లి, గుంజిలి గ్రామాల రైతులు ఆగ్రహం చెందుతున్నారు. తొందర్లోనే ఈ వివాదంపై కలెక్టర్‌ను ఆశ్రయిస్తామని రైతులు తెలిపారు. సెక్రెటరీ ప్రవీణ్‌పై ఒకింత గుర్రుగా ఉన్నట్టు రైతులు తెలిపారు.

పివిటిజి గురుకుల పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీ

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పివిటిజి గురుకుల బాలుర పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరంనకు గాను ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కారెం భద్రయ్య గురువారం తెలిపారు. పాఠశాలలో 218 సీట్లు ఖాళీగా ఉన్నాయని, మూడో తరగతిలో 80, 4వ తరగతిలో 62, ఆరో తరగతిలో 21 సీట్లు, ఎనిమిదో తరగతిలో 17 సీట్ల ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల కొలాం, తోటి విద్యార్థులు ఈనెల 30వ తేదీలోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఫోకస్

వ్యవసాయం

సారం లేని భూములు..

తగ్గుతున్న పోషకాలు

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హరిత విప్లవం మూలంగా ఏడున్నర దశాబ్దాల కాలంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. వివిధ పంటల్లో నూతన వంగడాలరాకతో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. ఆకలి మంటల్లో అలమటించిన భారతావని తలరాతనుమార్చేసింది. 1961లో, దేశంలో 72.3 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయితే, 2022–23 వచ్చేసరికి అది 329.69 మిలియన్ టన్నులకు ఎగబాకింది. అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలు రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగంతో ఆహార ఉత్పత్తుల దిగుబడులు పెరగసాగాయి.అధిక దిగుబడి సాధించడానికి నేల ఆరోగ్యం అత్యంత కీలకం. కానీ అదే సమయంలో రసాయన ఎరువులను మోతాదుకు మించి వాడడం కారణంగా భూసారం నాశనం మవుతుంది. వ్యవసాయ భూముల్లో సేంద్రీయ కర్బనం కనీసం 2.5 శాతం మేరకు ఉండాలి. కానీ దేశంలో అది 0.5 శాతం కన్నా తక్కువకే పరిమితం అయినట్లు అంచనా. దీంతో పంటల్లో పోషకాల శాతం క్షీణించిపోతుంది. ఆహార పదార్థాల్లో రసాయన అవశేషాలు అధికమవుతున్నాయి. పంటల దిగుబడులు వృద్ధి కోసం విచ్చలవిడిగా వాడుతున్న పురుగుమందుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 2లక్షల మంది మరణిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి గతంలో హెచ్చరించింది. క్యాన్సర్లు, ఆల్జీమర్స్,పార్కిన్ సన్స్ వంటి వ్యాధులు వ్యాప్తికి రసాయన క్రిమి సంహారకాలు కారణం అవుతున్నాయి. కేంద్ర లెక్కల ప్రకారం, 2021–23లో దేశంలో1.27లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను పొలాల్లో చల్లారు. 2021–24 మధ్య 1.68 లక్షల మెట్రిక్ టన్నుల రసాయన పురుగు మందులను పంటలపై పిచికారీ చేశారు. నేల సత్తువను, జన ఆరోగ్యాన్ని హరిస్తున్న వీటి వినియోగాన్ని కట్టడి చేయకపోతే భవిష్యత్తు సమాజం ప్రమాదంలో పడుతుంది.కాబట్టి కట్టడి చేయాల్సిన బాధ్యతప్రభుత్వాలపైనే ఉంది.పర్యావరణానికి హాని చేస్తున్న రసాయన ఎరువులు, కలుపు మందులను విపరీతంగా వినియోగిస్తున్నారు. ఫలితంగా పొలాలు కాలుష్యానికి గురై ఉప్పు,చౌడు వంటి సమస్యాత్మక భూములుగా మారుతున్నాయి. సాధారణంగా అవసరానికి మించిన యూరియా, కాంప్లెక్స్ వాడటం వల్ల భూముల్లో బాస్వరం నిల్వలు అధికమవుతున్నాయి. భూగర్భజలాలు సైతం కలుషితమవుతున్నాయి. దీంతో సూక్ష్మ పోషకమైన జింకు అందుబాటు తగ్గిపోతుంది. ఇలా అధిక దిగుబడుల కోసం చాలా మంది రైతులు ఇబ్బడిముబ్బడిగా రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో పొలాల్లో అంతకంతకు నిస్సారమై పోతున్నాయి. ఇలా వ్యవసాయ సేద్యంలో వచ్చిన విపత్కర పరిణామాలను అధిగమించడానికి దేశవ్యాప్తంగా భూసార పరీక్షలను విరివిగా చేపట్టి పంట భూములు సంరక్షించుకోవడం ప్రస్తుత తక్షణవసరం.ఆదే వేళ ప్రధాన ఆహార ధాన్యాల్లో పోషక విలువ పడిపోతున్నాయి.ముఖ్యంగా వరి, గోధుమ పంటల్లో జింక్, ఐరన్ వంటి పోషకాలు తగ్గిపోయినాయి. అదే సమయంలో వరిలో ప్రమాదకరమైన ఆర్సెనిక్ పరిమాణాలు అధికమైనట్లు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్తలు ఇటీవల గుర్తించారు. కూరగాయలు, పండ్ల లోను ప్రాణాంతక పురుగుమందుల అవశేషాలు తరచూ బయటపడుతున్నాయి. సాగులో రసాయనాల వాడకంతో ప్రజారోగ్యం దెబ్బ తిన డంతో పాటు, నేల చౌడు బారిపోతుంది. దిద్దుబాటులో భాగంగా సేంద్రియ వ్యవసాయాన్ని విరివిగా ప్రోత్సహించాలి. తెలంగాణ రాష్ట్రంలో రసాయన ఎరువుల వినియోగం ఏడాదికి ఏడాది భారీగా పెరుగుతుంది.నిరుడు 44 లక్షల టన్నులు.. ఈ ఏడాది 47 లక్షల టన్నులు రాష్ట్రంలో పంటలకు రసాయన ఎరువులు, పురుగు మందుల విరివిగా వినియోగిస్తున్నారు. రసాయన ఎరువులు వాడకని తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్న రైతులు మాత్రం వాటికి మొగ్గు చూపడం లేదు. అన్నదాతలను అవగాహన పరచాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ, ప్రభుత్వం పైనే ఉంది. అంతే కాదు జాతీయ సగటు కంటే ఎక్కువ మన రాష్ట్రంలోనే వాడుచున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎకరా పంటకు సగటున 78.4 కిలోల ఎరువులు వినియోగిస్తుండగా, దేశంలో 51.2 కిలోలుగా ఉంది.తెలంగాణల మాత్రం దాదాపు 130 కిలోల వాడుతున్నారు. రాష్ట్రంలో 2014–15లో 15.12 లక్షల టన్నులుగా ఉన్న సరఫరా... 2024–25 నాటికి 47.18 లక్షల టన్నులకు పెరిగింది. వరికి ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాషి ఎరువులను 4:2:1 నిష్పత్తిలో వాడాల్సి ఉండగా, 9:5 :2 7 :1 నిష్పత్తిలో ఆడుతున్నారని తెలుస్తుంది. రైతులు ప్రతి వ్యవసాయ సీజన్లో విత్తనాల కంటే ముందు ఎరువులను కొనుగోలు చేసి నిలువ చేస్తున్నారు. ఏపుగా పెరగాలని ఆశతో రసాయనాలను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలం, వ్యవసాయ శాఖ అధ్యయనంలో తేలింది. యూరియా వేస్తే వరి ఏపుగా పెరిగి అధిక దిగుబడి వస్తుందనే అపోహ రైతుల్లో బాగా ఉంది. అందుకని వినియోగం చాలా పెరిగిపోతుంది. యూరియా 2015–16లో 12.53 లక్షల టన్నుల యూరియా వినియోగమవ్వగా.. ఈ ఏడాది 21లక్షల టన్నులు ఉంటుందని భావిస్తున్నారు. పంటలన్నీ రసాయన ఎరువుల మయమై అటు భూసారాన్ని ఇటు మానవా ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని హాని చేస్తున్న వేళ ప్రభుత్వాలు స్పందించి దేశంలో , రాష్ట్రాలలో రసాయన ఎరువుల సగటు వాడకాన్ని నియంత్రిస్తూ ,రసాయన ఎదవులకు బదులు తొలకరి వానలు కురవగానే పొలంలో పిల్లి పెసర ,జీలుగు, జనుము లాంటివి పెంచి దున్నితే భూమికి అవసరమైన నత్రజని అందుతుంది. యూరియా వాడకాన్ని తగ్గించవచ్చు. దీనికి అనుగుణంగా ప్రభుత్వా భూసార పరీక్షా కేంద్రాలను విరివిగా ఏర్పరిచి రైతు కమతాలను భూసార పరీక్షలు నిర్వహించాలి, భూమిలో ఉన్న పోషక లోపాలకు అనుగుణంగా శాస్త్రవేత్తల సూచనల మేరకు రసాయన, సేంద్రియ ఎరువులను ఉపయోగించి పంటలను పండించేలా రైతులను చైతన్య పరచాలి. వ్యవసాయ సేద్యంలో ఆధునిక శాస్త్ర సాంకేతికతను శాస్త్రవేత్తల సూచన మేరకు ఉపయోగిస్తూ భూసారాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాలి. పోషక విలువలు సమపాళ్ళలో ఉన్న ఆహారత్పత్తులను పండించాలి. లేదంటే? తను 'కూర్చున్న కొమ్మను తనే నరుక్కున్నట్లు' అవుతుంది. ఇది రాత్రికి రాత్రే వచ్చిన ప్రమాదం కాదు. అట్లని రాత్రికి రాత్రే పరిష్కారం కాదు. ప్రభుత్వాలు, రైతులు, సమాజం నిర్లక్ష్యం వీడి తగు జాగ్రత్తగా వ్యవహరిస్తేనే పొంచి ఉన్న ప్రాణాంతక ప్రమాదంలోంచి భావితరం బయట పడుతుందని గమనించండి..

– మేకిరి దామోదర్

భూగోళం.. విషయం..

పర్యావరణం

భోపాల్ నగర సమీపంలో, 1984 డిసెంబర్ 2వ తేదీ రాత్రి యూనియన్ కార్బైడ్ లిమిటెడ్ పెస్టిసైడ్ పరిశ్రమలో విడుదలైన మీథైల్ ఐసోసయనేట్ (ఎంఐసి) వాయువును పీల్చిన 8,000 మంది మరణించగా, 5 లక్షల మంది ఆ విషవాయువు పీల్చి తీవ్ర అనారోగ్యాల పాలు కావడంతో పాటు నేటికి ఆ ప్రాంత ప్రజలు దీర్ఘకాలిక అనారోగ్యాలతో సతమతం అవుతున్నారు. ఇలాంటి భయంకర దుర్ఘటనను గుర్తు చేసుకుంటూ, అవగాహన పెంచుతూ, సుస్థిరాభివృద్ధికి బాటలు వేస్తూ, ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పిస్తూ, గాయపడిన ప్రజలకు చేయూత నివ్వడానికి ప్రతి ఏట 02 డిసెంబర్ రోజున జాతీయ కాలుష్య నియంత్రణ దినం పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచాన్ని కలుషితగాలి చుట్టేసింది. విశ్వ మానవాళి ఊపిరితిత్తులు మసిబారుతున్నాయి. ప్రపంచమే ఊపిరి బిగబట్టి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతోంది. ముఖ్యంగా పట్టణాల్లో గాలి విషతుల్యం అవుతున్నది. ఏ దేశం చూసినా ఏ మున్నది గర్వ కారణం, సమస్త దేశాలు గాలి కాలుష్య నరక కూపం. నగరవాసుల జీవితం గాల్లో దీపమైంది. బయట పని చేస్తేనే రెండు పూటల ముద్ద దొరుకుతుందని, బయటకు వెళితే మరణం దరిచేరే ప్రమాదపు అంచున బతుకుతున్నామని నగరవాసులు వాపోతున్నారు. గాలి కాలుష్య కూపంలో జీవిస్తున్న నగరవాసులకు అనారోగ్యాలు, అకాల మరణాలు సర్వసాధారణం అయ్యాయి. పిఎమ్2.5 కాలుష్యానికి గురైన పట్టణవాసులకు గుండె జబ్బులు, అస్తమా, క్యాన్సర్, స్ట్రోక్, ఊపిరితిత్తుల సమస్యలతో పాటు పిల్లల్లో మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య దేశంగా బంగ్లాదేశ్ (సగటు పిఎమ్2.5 గాఢత 79.9 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్) నిలుస్తున్నది. తరువాత స్థానాల్లో పాకిస్తాన్(సగటు పిఎం2.5 విలువ 73.7), ఇండియా(54.4), తజకిస్థాన్(49.0), బుర్కినా ఫాసో(46.6), ఇకాక్(43.8), యూఏఈ (43.0), నేపాల్(42.4) లాంటి దేశాలు కాలుషిత ప్రాంతాలుగా పేరు తెచ్చుకుంటున్నాయి. అత్యంత కలుషిత ప్రాంతాలుగా పేరొందిన దేశాలు సత్వరమే కాలుష్య కట్టడి చర్యలు తీసుకోవాలని, లేని యెడల ప్రజల జీవితకాలం తగ్గుతుందని, ప్రజారోగ్యం మంటగలుస్తుణదవి నిపుణులు సూచిస్తున్నారు. కాగా. అత్యంత కాలుషిత నగరాల జాబితాలో లాహోర్(పాకిస్థాన్), ఢిల్లీ(భారత్), ఢాకా(బంగ్లాదేశ్), హనోయ్(వియత్నామ్), కోల్‌కతా(భారత్), కాట్మండూ(నేపాల్), దుబాయ్(యూఏఈ), జకార్తా(ఇండోనేషియా), సరజెవో(బోస్నియా), కరాచీ(పాకిస్థాన్) పట్టణాలు చోటు దక్కించుకున్నాయి. ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ వివరాల ప్రకారం, ప్రపంచంతో అత్యంత కాలుషిత నగరాల జాబితాలో బ్రసెల్(బ్రెజిల్), రోమ్(ఇటలీ), స్కోప్జే(నార్థ్ మెసిడోనియా), వాంకోవర్(కెనడా), లైయాన్(ఫ్రాన్స్), కీవ్(ఉక్రెయిన్), మిన్నిపోలీస్(యూఎస్ఏ), సిడ్నీ(ఆస్ట్రేలియా), చికాగో(యూఎస్ఏ), టొరొంటో(కెనడా)లు చోటు దక్కించుకున్నాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం నవంబర్ తివరి వారంలో అత్యంత కాలుష్య నగరంగా దేశ రాజధాని న్యూఢిల్లీ కీర్తి గడిస్తున్నది. దాని తర్వాత స్థానాల్లో హజీపూర్, చర్కీ ధద్రీ, హిస్సార్, సింగ్రౌలీ, భివానీ, రోహతక్ పట్టణాలులు నిలిచాయి. ఢిల్లీలో ప్రతి ఏట దాదాపు 12 శాతం మరణాలకు కారణం గాలి కాలుష్యాన్ని తేలింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వివరాల ప్రకారం 26 నవంబర్ 2024న అత్యంత శుద్ధ గాలిని అందించే నగరాల జాబితాలో మదికెరీ(కర్నాటక), ఐజ్వాల్(మిజోరామ్), విజయపురి (కర్నాటక), కన్నూర్(కేరళ), షిల్లాంగ్(మేఘాలయా), చమరజనగర్(కర్నాటక), బాల్కోట్(కర్నాటక), కలబురగీ(కర్నాటక), నాగావ్(అస్సాం), కోలార్(కర్నాటక) నగరాలు తొలి 10 స్థానాలు దక్కించుకున్నాయి. తెలంగాణలోని అత్యంత కలుషిత నగరాల జాబితాలో హైదరాబాదు, సంగారెడ్డి, గడ్డి అన్నారం, కుతుబుల్లాపూర్, ఉప్పల్ కలన్, శేర్‌లింగంపల్లి చోటు దక్కించుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌వొరి అత్యంత కలుషిత నగరాల జాబితాలో విశాఖపట్నం, అక్కరంపల్లి, యనమలకుదురు, తిరుపతి, విజయవాడ, చిత్తూరు చోటు దక్కించుకున్నాయి.

గ్యాస్, పెట్రోల్, డీజిల్

ధరలు వెంటనే తగ్గించాలి

రాష్ట్ర మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన

ప్రజాపక్షం/చింతలపాలెం: కేంద్రం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు రెండు రూపాయలు పెంచి, గ్యాస్ 50 రూపాయలకు పెంచిందన్నారు. పెట్టుబడులకు కార్పోరేట్ శక్తులకు, బడా భూస్వామ్య వ్యవస్థకు తలవంచి నరేంద్ర మోడి ప్రభుత్వం ప్రజలను అణచివేతకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చింతరాల రవి, నాయకులు దొంగల అంకరాజు, చిత్తలూరి వీరబాబు, భీమ్‌శెట్టి సత్యం, తాళ్లూరి సత్యం, గంధం కొండలు, గంగారెడ్డి, వెంకటరెడ్డి, తన్నీరు శివ, రాకేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

- వంట గ్యాస్ ధరల పెంపుపై మోదీ సర్కార్ ప్రజలను మోసం చేసింది
- ఎర్రజెండా భూ పోరాటాలతోనే పేదలకు భూములు
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస్ రావు
- కమలాపూర్‌లో ఘనంగా సిపిఐ మహాసభ

ప్రజాపక్షం/ కమలాపూర్

కమ్యూనిస్టులు బలంగా ఉంటనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం కమలాపూర్‌లో గల కమ్యూనిటి హాల్‌లో గ్రామ శాఖ సిపిఐ మహాసభ జక్కు రాజు గౌడ్ అధ్యక్షత జరుగగా ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస్ రావు హాజరై ప్రసంగించారు. దేశంలో సిపిఐ ఆవిర్భావం జరిగి వందేళ్ళ పూర్తి కావస్తున్నదని, ఈ వందేళ్ళలో అనేక త్యాగాలు చేసిందన్నారు. జాతీయ స్థాయిలో భూ పోరాటానికి పిలుపునిచ్చి దేశంలో భూ సంస్కరణల అమలుకు సిపిఐ కారణమైందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడింది సిపిఐ అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని పంచిందన్నారు. పేదలకు భూములు పంచింది ఎర్రజెండా తప్ప ఏ ప్రభుత్వాలు చేయలేదని అన్నారు. దేశంలో సిపిఐ, ఆర్ఆర్ఎస్ ఒక్కసారే పుట్టినా ఆర్ఎస్ఎస్ మతం పేరుతో విభజన రాజకీయాలు నెరపిందని, సిపిఐ గౌరవ ప్రథమైన రాజకీయాలు చేసిందన్నారు. రాజకీయాల్లో వ్యాపారులు, కార్పొరేట్ శక్తులు చేరి కలుషితం చేశారని, కానీ కమ్యూనిస్టుల రాజకీయాలు పవిత్రమైనవని, అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజల పక్షాన నిలబడుతారని అన్నారు. దేశంలో నక్సలైట్లను లేకుండా చేస్తామని కేంద్రం హోం మంత్రి అమిత్ షా చెప్పడం వీధి రౌడీ వ్యాఖ్యలను తలపిస్తోందని, అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే అమిత్ షా ఆ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భూమి కోసం పోరాడే కమ్యూనిస్టుల నైనా, నక్సలైట్లను అయిన లేకుండా చేయడం ఎవరి తరం కాదన్నారు. నక్సలైట్లతో సహా కమ్యూనిస్టుల పునరేకరణ కోసం తాము కృషి చేస్తున్నామని, నక్సలైట్లు జన జీవన స్రవంతిలోకి వచ్చి తమతో కలిసి రావాలని అన్నారు. ఏడు జన్మలు ఎత్తినా మోడీ, అమిత్ షా పేదల ఉద్యమాలను అణిచివేయలేరని, కమ్యూనిస్టులను ఏమి చేయలేరని అన్నారు. ప్రపంచంలోనే కమ్యూనిస్టులు లేని దేశం ఉండదని, ఇది నగ్న సత్యమని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలు కలుషతం అయ్యాయని, అన్ని పార్టీలు అవినీతి, కుంభకోణాలలో మునిగిపోతున్నాయని అన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి దేశ ప్రజలను మోసం చేసి మోదీ సర్కార్, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండల కార్యదర్శి నకిర్త ఓదెలు, నాయకులు ధర్మల రామ్మూర్తి, నెట్టెం నారాయణ, బొజ్జం లక్ష్మి , జేరిపోతుల శిరీష, గోలి మహేందర్, మాట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీకల్లు తయారీ దారులపై

చర్యలు ఉత్తమాటే!

నిజామాబాద్ జిల్లా సిపిఐ కార్యదర్శి పి.సుధాకర్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : కల్తీ కల్లు తయారు చేస్తున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవటం అంతా ఉత్తుత్తిదేనని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో తాటివనం, ఈతవనం ఎక్కువగా ఉన్నప్పటికీ ఈ చెట్ల నుంచి కల్లు తీసి గతంలో నాణ్యమైన కల్లు అమ్మేవారని, ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ అండదండలతో కల్లు కాంట్రాక్టర్లు గీతా కార్మికులను చెట్ల నుంచి కల్లు తీసే పని నుంచి దూరం చేసి సిట్టింగ్ పేరుతో కార్మికులను పక్కన కూర్చోబెట్టి నీళ్లలో ఆల్పోజోలం, డైజోఫామ్ లాంటి మరికొన్ని ప్రమాదకరమైన రసాయనాలు కలిపి కల్తీ కల్లు తయారుచేస్తున్నారన్నారు. కల్లుప్రియుల జీవితాలతో చలగాటమాడుతున్నారన్నారు. కల్లు తయారుచేస్తున్న డిపోలపై రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ శాఖతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్, హైదరాబాద్ స్పెషల్ పార్టీ శాఖలు ఉన్నప్పటికీ ఉమ్మడి జిల్లాలో కల్లు కల్తీ కాకుండా ఎందుకు ఆపలేకపోతున్నారని సంబంధిత అధికారులకు ప్రశ్నిస్తున్నామన్నారు. నెలవారి మామూళ్ల మత్తుతో ఉండి కల్తీ ప్రియులైన పేదలను కల్తీ కల్లుకు బానిసలు చేయటం మూలంగా కల్తీ కల్లు తాగిన వారు పిచ్చివాళ్ల లాగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కల్తీ కల్లు తాగకపోతే వారి నరాలు చచ్చు పడిపోతున్నాయని వారు రోజు చేసుకునే కూలీ నాలి చేసుకోలేక మత్తుకు బానిసైనారని, కల్తీ కల్లు తాగితే తప్ప వారు పనులు చేసుకోలేక చేయలేకపోతున్నారన్నారు. సమావేశంలో నాయకులు ఓమయ్య, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు అనంతగిరిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ

సంఘం నేత ధూళిపాళ ధనుంజయ్ నాయుడు

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : ఈనెల 12వ తేదీన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో తలపెట్టిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)అనుబంధం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ్ నాయుడు పిలుపునిచ్చారు. గురువారం హుజూర్‌నగర్‌లో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం యాంత్రీకరణ అయిన నేపథ్యంలో జీవించేందుకు రెక్కలు తప్ప ఇక ఎలాంటి జీవన ఆధారం లేని వ్యవసాయ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని, కనీసం సంవత్సరానికి రెండువందల రోజుల పనిని కల్పించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.700 రూపాయల వేతనం అందించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు ప్రమాద భీమా కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోగా, ఇటీవలె కాలంలో చేతులు దులుపుకోవడం ఉపాధి హామీ కూలీలను అవమానించినట్లేనని ఆయన అన్నారు. ఈ వేసవిలో మండుటెండల్లో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలకు మంచినీటి సౌకర్యంతో పాటు ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. ఈ నెల 12వ తేదీన జరగనున్న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రమేష్, రైతుసంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయకార్యదర్శి జడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి బిజెపి ప్రభుత్వం విఘాతం : నల్లు సుధాకర్‌రెడ్డి

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: భిన్న సంస్కృతులు, మతాలు, కులాలు, జాతులను భాషలను ఒక తాటిపైకి తెచ్చిన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా కేంద్రంలో బిజెపి తన స్వతం ఏకపక్ష విధానాలను బరితెగించి అమలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి మండిపడ్డారు. కురవి మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా పార్టీ కార్యకర్తలు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ 370ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డుకు సవరణలు లాంటి ప్రధానమైన నిర్ణయాలను ఏకపక్షంగా ఒంటెద్దు పోకడ నిర్ణయాలు, సమైక్య విధానానికి బంగకరం కలిగించే కేంద్రీకృత విధానాలు, గవర్నర్ వ్యవస్తను, రాజ్యాంగ సంస్థలైన ఇడి, సిబిఐ, ఎలక్షన్ కమీషన్‌లను దుర్వినియోగం చేయడమేనని ఆయన విమర్శించారు. ప్రజలు సంఘటితంగా దీన్ని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలతో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గసభ్యులు నెల్లూరు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం హర్షనీయం

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు): ఈనెల 29న జరగనున్న భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిలుకూరు మండల మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కమ్యూనిస్టు శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం చిలుకూరు మండల కేంద్రంలోని దొడ్డా నర్సయ్య భవన్‌లో రెమిడాల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పర్చకుండా నిత్యావసర వస్తువుల ధరలను నిత్యం పెంచుతూ పేద మధ్యతరగతి వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇవ్వడం హార్షనీయమన్నారు. అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు అందించాలని కోరారు. ఈ చిలుకూరు మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌ఛార్జి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, షేక్ సాహెబ్‌అలీ, చేపూరి కొండలు, చిలువేరు ఆంజనేయులు, తాళ్లూరి మల్లయ్య, మొక్క లక్ష్మి నారాయణ, సాతులూరి అలివేలు, రెమిడాల జయసుధ, రాంబాబు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానికం
REGIONAL NEWS

వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్

గిరిజన తండాలో కలెక్టర్ సన్నబియ్యంతో భోజనం

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: మహబూబాబాద్ జిలాలోని జర్పుల తండ గ్రామ పంచాయతీలోని చీకటి చింతల తండలో బానోత్ గోవిందర్ గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సన్నబియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా గోవింద్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురించి ఆ కుటంబాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసి పౌష్టికా హారాన్ని అందించాలనే ప్రభుత్వ సంకల్పం మంచిదని ఆ కుటుం బం అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్‌కుమార్, స్థానిక తహసీల్దార్ భగవాన్‌రెడ్డి పాల్గొని తండాలో సన్నబియ్యం భోజనం చేశారు.

ఈదురు గాలులకు దెబ్బతిన్న పంటలు

ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట డివిజన్‌లో ఇటీవల వీచిన ఈదురు గాలులకు, వర్షానికి పాడైన పంటలను క్షేత్రాలలో, క్షేత్రస్థాయి అధికారులు పర్యటించి ప్రాథమిక పంట నష్ట అంచనా నివేదిక జిల్లా అధికారులకు నివేదిక ఇచ్చినట్లు నర్సంపేట నర్సంపేట ఆర్‌డివో ఉమారాణి తెలిపారు. నర్సంపేట పట్టణంలోని ఆర్‌డివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలో వరి 150 ఎకరాల్లో , మొక్కజొన్న 92 ఎకరాల్లో ప్రాథమికంగా పంటలకు నష్టం వాటిల్లినట్లుగా నిర్ధారించామన్నారు. ఈవిషయమై నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మా ధవ రెడ్డికి పంట నష్టంపై నివేదికను అందించడంతోపాటు రైతులకు సైతం న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె. దామోదర్ రెడ్డి, తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజాపక్షం/నడికుడ : పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం నడికూడా మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం నందు 36 మంది కల్యాణలక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు 36 లక్షల 4176 వేల విలువ గల చెక్కులను, 34 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా 10 లక్షల 99500 వేల విలువ గల చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

ప్రజాపక్షం/హనుమకొండటౌన్ : జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి, నూతన సహకార సంఘాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాల బలోపేతం, నూతన సంఘాల ఏర్పాటు సంబంధించిన అంశాలపై నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి, సహకార,వ్యవసాయ, పౌర సరఫరాలు, మత్స్య, మార్కెటింగ్, పశుసంవర్ధక, డెయిరీ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. హనుమకొండ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, కొత్తగా ఏర్పాటుకు వచ్చిన ప్రతిపాదనలు జిల్లా సహకార అధికారి బి.సంజీవరెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌కు వివరించారు. అందుకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బై లాలూ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, ఈ సేవల కామన్ సర్వీస్ సెంటర్లు, కిసాన్ సమృద్ధి కేంద్రాలు, మైక్రో ఏటీఎంలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను, జనరిక్ ఔషధ కేంద్రాల ఏర్పాటు గురించి అంశాలను సంజీవరెడ్డి వెల్లడించారు.సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రాలను ప్రారంభించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రజాపక్షం/హనుమకొండ : జిల్లాలో పలు చోట్ల ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు మూడు రోజుల్లో గా ప్రారంభించాలని హను మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లు, తదితర అంశాలను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో అన్ని కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కేంద్రాల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, అధికారులు పాల్గొన్నారు.

పోషణపక్షం విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి : పోషకాహార ప్రాముఖ్యతపై ఈ నెల 22 వరకు నిర్వహించనున్న పోషణపక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తన ఛాంబర్‌లో జిల్లా పోషణ పక్షం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాజెక్టు, జిల్లా స్థాయిలో 4 రకాల ప్రతిపాదిత నేపథ్యాలు(మొదటి 1000 రోజులపై దృష్టి, లబ్ధిదారుల మాడ్యుల్‌ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లల్లో ఉభకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా సంక్షేమాధికారి శిరీష, డిఎంహెచ్‌ఓ గోపాల రావు, డిపిఆర్‌ఓ రఫిక్, తహసీల్దారు విజయభాస్కర్, సూపర్‌వైజర్, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్స్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ప్రజాపక్షం/పరకాల: పేద,ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలం పోచారం గ్రామంలో కోడెపాక సంపత్, రాణి లబ్ధిదారుని ఇంట్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందని, ప్రతి పేద కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని, పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భారాన్ని తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషక ఆహారాన్ని సమృద్ధిగా అందుకునేలా పథకం రూపొందించినట్లు తెలిపారు.ఈ పంపిణీ వ్యవస్థలో ఇలాంటి అక్రమలను సహించేది లేదన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ:

గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు కళ్యాణ్ లక్ష్మి పథకం ద్వారా 1719 మందికి 17 కోట్ల 20 లక్షల 99వేల 404 రూపాయలు, సిఎంఆర్‌ఎఫ్ ద్వారా 1463 మందికి 4కోట్ల 64 లక్షల16వేల 500రూ విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు 3268 మందికి 23 కోట్ల 57 లక్షల 29 వేల 404 రూపాయలను పంపిణీ చేసామన్నా రు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని,కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.

సమన్వయంతో మెగా జాబ్‌మేళాను సక్సెస్ చేయండి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఈనెల 26 న భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో జరిగే మెగా జాబ్ మేళాను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాబ్ మేళాను సక్సెస్ చేయాలని భూ పాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్పగ్రాండ్ కన్వెన్షన్‌లో జాబ్‌మేళా నిర్వహణకి సంబం ధించిన ఏర్పాట్లను సింగరేణి, పోలీస్, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరిశీలించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాబ్‌మేళా కార్యక్రమానికి నియోజకవర్గం లో ని అన్ని గ్రామాల నుండి సుమారు పది వేల నుండి పదిహేను వేల మంది నిరుద్యోగ అభ్యర్థులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకు ండా అన్ని ఏర్పాట్లు చూడాలని అధికారులకు సూచించారు. టాస్క్ ప్రతి నిధులను సమన్వయం చేసుకుని స్టాల్స్, రిజిస్ట్రేషన్ సెంటర్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయం చేసుకుని జాబ్ మేళాను సక్సెస్ చేయా లని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, భూపాల పల్లి సిఐ నరేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, ముంజాల రవీందర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయండి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి: జాబ్ మేళా విజయవంతానికి వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. నేడు (శుక్రవారం) వరంగల్ (తూర్పు) నియోజక వర్గ పరిధిలోని ఏంకే నాయుడు కన్వెన్షన్ హాల్ వరంగల్ లో నిర్వహించనున్న జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్తాయిలో పర్యటించారు. జాబ్‌మేళాను విజయవంతం చేయడం పై వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అధికారులు, వలంటీర్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ ప్రత్యేక చొరవ టాస్క్ వారి సౌజన్యంతో సు మారు 65 మల్టీ నేషనల్ కంపెనీలను భాగస్వాములను చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పనకు, సుమారు 10 వేల మంది హాజరయ్యే అవ కాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం బల్దియా సమన్వయంతో పనిచేసి జాబ్ మేళాను విజయవంతం చేయాల్సి ఉందన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ జిడబ్ల్యుఎంసికి చెందిన ఉన్నతాధికారులు మిగతా విభాగాలను సమన్వయం చేసుకొంటూ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలని, ఆహారపు ఏర్పాట్లు, మంచినీటి వసతి, నీడ ఉండేలా ఏర్పాట్లను పర్యవేక్షించి జాబ్ మేళాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅటవీ పర్యావరణ శాఖమంత్రుల ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం నోడల్ అధికారి రామ్‌రెడ్డి, సిఏంహెచ్‌ఓ డా.రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్‌లు ప్రసన్నరాణి, రాజేశ్వర్, ఎల్డిఎం రాజు, వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

రాబోయేది బిఆర్‌ఎస్ ప్రభుత్వమే

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ప్రజాపక్షం/ఆత్మకూరు : ఢిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని,రాబోయేది బిఆర్‌ఎస్ ప్రభుత్వమేనని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభ సందర్భంగా గురువారం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలోని జి.ఆర్.ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు, దామెర మండలాల బిఆర్‌ఎస్ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరిం చారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...25 ఏళ్ల రజతోత్సవ గులాబీ పండుగకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న ప్రతి గ్రామంలో ఒక పండుగలా జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి సభకు తరలిరావాలని తెలిపారు.పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ అండగా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపైన ఉందన్నారు.రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల రాష్ట్ర ప్రజలు,రైతులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బిఆర్‌ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ పతనం ఖాయం అని,ఆ సభ పేరు వింటేనే ఇతర పార్టీలకు వణుకు పడుతున్నదని, అందుకే అధికారంలో ఉన్న కాంగ్రెస్ మీటింగ్ జరగనివ్వద్దని కుట్రలు చేస్తున్నదని, ఎవరెన్ని కుట్రలు చేసిన సభ నిర్వహణను ఆపలేరు అన్నారు. తెలంగాణ దళం..తెలంగాణ గళం..తెలంగాణ బలం..బలగం బిఆర్‌ఎస్ పార్టీ ఒక్కటేనని, అందుకే రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, దామెర మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ పార్టీ మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా దరఖాస్తుల స్వీకరణ

రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను రిజిస్టర్లో నమోదు చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/కాటారం: రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను రిజిస్టర్‌లో నమోదు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకానికి గుడువు ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకానికి ఆన్లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు.పథకం యూనిట్ల వివరాలు,హెల్ప్ డెస్క్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఎంపిడిఓ ను ఆదేశించారు. దరఖాస్తుదారులు ఆధార్,రేషన్ కార్డు లేదా ఆదాయ, కుల దృవీకరణ పత్రాలతో కలిపి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను జగ్రత్తగా భద్రపరచాలన్నారు. ఒక్కొక్క సామాజిక వర్గానికి సంబంధించి విడివిడిగా నమోదుచేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు సబ్సిడీ యూనిట్ల ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. పథకానిక సంబందించి విస్తృతంగా ప్రచారం చేపి ఎక్కువ దరఖాస్తులు వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,ఎంపిడిఓ బాబు,డిటి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కందగట్ల స్వప్నకు పిహెచ్‌డి పట్టా

ఔషధ పరిశోధనకు జాతీయ గుర్తింపు

ప్రజాపక్షం/హనుమకొండటౌన్ : హన్మకొండగోపాలపురంకు చెందిన కందగట్ల స్వప్నకు చైతన్య (డీమ్డ్‌టుబీ) విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డి డిగ్రీ లభించింది. తెలంగాణ గిరిజన ప్రాంతాల ఎథ్నో మెడిసిన్లను ప్రమాణీకరించి, వాటినుండి ఉపయోగకరమైన ఔషధాలను వెలికితీయడం అనే శీర్షికపై చేసిన పరిశోధనకు ఈ ప్రతిష్టాత్మక డిగ్రీను వరించారు. కందగట్ల స్వప్న 2021లో హన్మకొండ కిషన్‌పురాలోని చైతన్య విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగంలో పిహెచ్‌డిలో చేరారు. తన పరిశోధనలో తెలంగాణ గిరిజన ప్రాంతాలలో వాడుతున్న సంప్రదాయ ఔషధ పద్ధతుల శాస్త్రీయ ధృవీకరణతోపాటు, వాటి నుండి హెచ్‌ఐవీ వంటి వైరస్‌లపై ప్రభావవంతమైన ఔషధ అణువులను గుర్తించారు. 2024లో పరిశోధన పూర్తిచేసిన స్వప్న, అదే ఏడాది తన పరిశోధన అంశంపై భారత పేటెంట్ కార్యాలయానికి పేటెంట్ దరఖాస్తు చేశారు. ఇటీవలే ఆమెకు పేటెంట్ మంజూరు కావడం గర్వకారణం. గురువారం హైదరాబాద్‌లోని చైతన్య విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వైవావోస్ కార్యక్రమంలో, ఢిల్లీ ఫార్మసీ యూనివర్శిటీకి చెందిన ప్రొఫెసర్ ప్రవీణ్, చైతన్య యూనివర్సిటీ ఆర్ అండ్ డి డీన్ ప్రొఫెసర్ క్రిస్టఫర్, ఫార్మసీ విభాగ అధ్యాపకులు ప్రొఫెసర్ సారిక, జగదీష్ తదితరుల సమక్షంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవీందర్ చేతుల మీదుగా పీహెచ్.డి. డిగ్రీ ప్రదానం చేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు, స్వప్న కుటుంబ సభ్యులు కందగట్ల స్వప్నకు అభినందనలు తెలిపారు.

నష్టపరిహారం అందించాలి

మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి

ప్రజాపక్షం/ఖానాపూర్: అ కాల వర్షాలు, వడగండ్ల వా నతో పంటలు నష్టపో యిన రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలని నర్సంపేట మాజీ ఎం ఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి అ న్నారు. మండలంలోని కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం పరిశీలించారు. పెద్ది మాట్లాడుతూ పాకాల ఆయకట్టు రైతులకు తీవ్రమైన నష్టం జరిగిందని, గత 3 రోజులుగా 2సార్లు కురిసిన వడగండ్లవర్షం 200 కిలోమీటర్ల వేగంతో వచ్చిన గాలి బీభత్సం వలన పొట్టకు వచ్చి ఈనిని వరి పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం, వ్యవసాయ శాఖ వెంటనే పంటల పరిశీలన చేసి వెంటనే సర్వే నిర్వహించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహా రం అందించాలని డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరమణ, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, మాజీ వైస్ ఎంపిపి, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, ఎంపిటిసిలు కవిత రామస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, రైతులు చాగంటి వెంకటేశ్వర్లు, శివరాత్రి చిన్న ఎల్లయ్య, హరియా పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: ధాన్యం కొనుగోళ్లలో రైతులు దళారులను నమ్మి, వారికి అమ్మి మోసపోవద్దని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని తానేదారుపల్లిలో శ్రీవెంకటేశ్వర గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డిలతో కలిసి వెయింగ్ మిషన్‌ను ప్రారంభించి తేమ శాతాన్ని పరిశీలించి కాంటా వేసి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 7698మంది రైతులకు రూ.14.39లక్షల సన్నబియ్యం బోనస్ ఇవ్వడం జరిగిందని, రైతులు సన్న బియ్యం సాగు ఎక్కువగా చేయాలనే ఉద్దేశంతో పెట్టుబడిని ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, డిఎఒ రామారావు నాయక్, డిఆర్‌డిఎ వసంత, డిఎం సిహెచ్ హతిరాం, తదితరులు పాల్గొన్నారు.

ఇది పేదల ప్రభుత్వం- ఎంఎల్‌ఏ : రాష్ట్రప్రభుత్వం పేదల ప్రభుత్వమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మె ల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో రైతు వేదికలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 74 మంది లబ్దిదారులకు రూ.74లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎంఎల్‌ఏ పంపిణీ చేశారు. కడియం మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం వరమన్నారు. పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఆర్‌ఐ సతీష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రజా

స్థానికం
REGIONAL NEWS

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ టౌన్ 2 ఎడిఇ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని ఖానాపురం సబ్ స్టేషన్ నుంచి మమతరోడ్డు సబ్ స్టేషన్‌కు కొత్త లైన్ వేస్తున్నందున ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, రోటరీనగర్, ఇందిరానగర్, శ్రీనగర్ కాలనీ, వైరా రోడ్డు ఏరియాల్లో అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించాలని తెలిపారు. బుర్హాన్‌పురం సబ్ స్టేషన్ పరిధిలోని రామాలయం ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, మామిళ్లగూడెం, రామాలయం సెంటర్, గాయత్రి భవన్, శ్రీ కన్వెక్షన్ హాల్, కూరగాయల మార్కెట్, డిఆర్‌డిఏ కార్యాలయం ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని తెలిపారు. 33 కెవి మంచుకొండ ఫీడర్ మెయింటినెన్స్‌లో భాగంగా ఉదయం తొమ్మిది గంటల నుంచి 12 గంటల వరకు కోటపాడు, చిమ్మపుడి, పాపటపల్లి ఏరియాల్లో విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

పోక్సో కేసులో ఒకరికి జీవితఖైదు

ప్రజాపక్షం/భద్రాచలం : పోక్సో కేసులో నిందితునికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పు వెలువరించారు. ఇల్లెందు మండలం తంగేళ్లగడ్డకు చెందిన భూక్యా నాగేశ్వర్రావు అలియాస్ నగేష్ తమ బంధువుల కుమార్తెలు అయిన ఆరు, నాలుగు సం.ల బాలికలైన అక్కా చెల్లెళ్లను చాక్లెట్లు ఇస్తానని చెప్పి గత ఏడాది జూలై 4వ తేదిన తన ఇంట్లోకి తీసుకెళ్లి అఘాయిత్యం చేశాడు. వారి అరుపులకు నాగేశ్వరరావు పారిపోయాడు. ఈ విషయంలో బాలికల తండ్రి అదే ఏడాది జూలై 5వ తేదిన ఇల్లెందు పోలీసులకు ఫిర్యాదు చేయగా, సిఐ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేశారు. ఈ విషయంలో 15 మంది సాక్షులను విచారించగా నేరం రుజువు కావడంతో నాగేశ్వరరావుకు జీవితఖైదుతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేసిన కొత్తగూడెం డిఎస్‌పి రెహమాన్, ఇల్లెందు డిఎస్‌పి చంద్రభాను, ఇల్లెందు సిఐ సత్యనారాయణ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ, భరోసా సెంటర్ కొత్తగూడెం లీగల్ ఆఫీసర్ గద్దాడి శిరీష, కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై జి ప్రవీణ్ కుమార్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎక్సే అబ్దుల్‌ఘని, డ్యూటీ ఆఫీసర్ తాళ్లూరి శ్రీనివాసరావులను రోహిత్ రాజ్ ప్రత్యేకంగా అభినందించారు.

భూసార పరీక్షలు నిర్వహించుకోవాలి

ఎడిఏ కొంగర వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని దానికి అనుగుణంగా శాస్త్రవేత్తల సిఫారసు మేరకు ఎరువుల వాడుకోవాలని ఖమ్మం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండల పరిధిలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాల సేకరణ అనే అంశంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ రైతులు పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు అధిక మోతాదులో రసాయనాలు, ఎరువులు వాడటం, సేంద్రీయ ఎరువులు వాడకపోవడం వల్ల భూమిలో పోషకాల సమతుల్యత లోపిస్తుందన్నారు. దీని వల్ల రైతులు ఆశించిన దిగుబడులు సాధించలేకపోతున్నారని పెట్టుబడులు ఎక్కువై ఆదాయం తగ్గుతుందన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలు నిర్వహించుకుని దానికి అనుగుణంగా సిఫారసు మేరకు ఎరువులు, మందులు వాడాలన్నారు. సేంద్రీయ ఎరువులు వాడటం వల్ల భూమిలో సూక్ష్మ పోషకాల లభ్యత పెరుగుతుందన్నారు. దాని వల్ల పంట దిగుబడులు కూడా పెరుగుతాయన్నారు. క్లస్టర్ పరిధిలో సమస్యాత్మక భూముల్లో భూసార పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. ఉమామహేశ్వరరెడ్డి, ఏఈవో బి. శిరణ్మయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఖమ్మంలో మెగా ఆర్గానిక్ మేళా

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలో ఈనెల 12 నుంచి రెండు రోజుల పాటు మెగా ఆర్గానిక్ మేళా (మూలం సంత) నిర్వహిస్తున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. ఖమ్మం నగరంలో టిడిపి ఆఫీస్ కార్యాలయం పక్కన గల ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ ఆవరణలో గ్రామ భారతి, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 12న శనివారం, 13న ఆదివారం ఆర్గానిక్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సన్నబియ్యం పేదలకు వరం

ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పేదలకు వరమని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్ నిజాంపేటలో సన్నబియ్యం లబ్దిదారులు సయ్యద్ సుల్తానా ఇంట్లో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల భోజనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గౌస్‌పాషా, నాయకులు శేషగిరి, సయ్యద్ గౌస్, షౌకత్, రషీద్, పర్వీన్, నజీమా తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు మేయర్ పునుకొల్లు నీరజ గురువారం పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఆర్థిక సాయం కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు ఖమ్మం కార్పొరేషన్‌లోని రాజన్నపేట కాలనీ నందు లబ్దిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, తోట ప్రసాద్, అబ్దుల్ రెహ్మాన్, గోరేమియా, లక్ష్మణ్, షరీఫ్, రఫీ, రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా దరఖాస్తుల స్వీకరణ

ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వచ్చే దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. అక్కడికి వచ్చిన దరఖాస్తుదారులతో కమిషనర్ మాట్లాడారు. ఏఏ యూనిట్లను ఎంచుకున్నారు, ఆ పనిలో ఎంత మేరకు అనుభవం ఉంది, కుటుంబ సభ్యుల తోడ్పాటు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారి దగ్గర నుంచి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలతో కలిపి దరఖాస్తు చేసుకుంటున్నారా లేదా అనేది పరిశీలించాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారా లేదా అనేది పరిశీలించి తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు ఎన్ని అప్లికేషన్లు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు.

చిరస్మరణీయుడు మహ్మద్ రజబ్ అలీ

వర్ధంతి సభలో బాగం

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : సుదీర్ఘ కాలం శాసన సభ్యుడిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన మహ్మద్ రజాబ్ అలీ చిరస్మరణీయుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధునిగా, కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా రజబ్ అలీ ప్రజల మదిలో నిలిచిపోయారన్నారు. గురువారం మహ్మద్ రజబ్ అలీ 29వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో వారి స్వగ్రామం రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో నిర్వహించారు. ఖమ్మం నగరం నుంచి పాపటపల్లి వరకు సిపిఐ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో మహ్మద్ రజబ్‌అలీ, సిపిఐ నాయకులు కూరాకుల నర్సయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కె జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో బాగం మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రజబ్ అలీ తొలి నాళ్లలో ఉర్దూ తెలుగు అనువాదకునిగా పనిచేశారన్నారు. తెలంగాణలో నాటి పరిస్థితులను చూసి కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఆంధ్ర మహాసభ రైతాంగ ఉద్యమంలో, బండి పట్టాల ఉద్యమంలో పాల్గొన్నారని, సాయుధ తెలంగాణ పోరాట కాలంలో మూడున్నర ఏళ్ల పాటు జైలు జీవితం గడిపారన్నారు. ఖమ్మం నియోజకవర్గం నుండి రెండు సార్లు, సుజాతనగర్ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు శాసనసభకు ఎన్నికయ్యారన్నారు. పలు ప్రజాఉద్యమాలకు రజబ్‌అలీ నాయకత్వం వహించారని, గణేశ్వరం, వినోభానగర్ తదితర చోట్ల భూపోరాటాలకు నాయకత్వం వహించి వందలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారన్నారు. గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రజబ్ అలీకి మనమిచ్చే సరైన నివాళి అన్నారు. కూరాకుల నర్సయ్య రజబ్ అలీ అనుచరునిగా, గ్రామానికి సర్పంచ్‌గా అనేక ఏళ్లు పనిచేసి ప్రజా సమస్యల కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. **చిమ్మపుడి గ్రామంలో :** మహ్మద్ రజబ్‌అలీ వర్ధంతి సందర్భంగా చిమ్మపుడి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రజబ్‌అలీ విగ్రహానికి బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గిరిప్రసాద్ భవన్‌లో... రజబ్‌అలీ వర్ధంతిని జిల్లా కేంద్రంలోని గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహించారు. రజబ్ అలీ చిత్రపటానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, యర్రా బాబు, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, అజ్మీర రామ్మూర్తి, సిహెచ్ సీతామహాలక్ష్మి, గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివారెడ్డి, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, సైదా, ఎస్‌కె చానా, బోడా వీరన్న, సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, ప్రోద్దుటూరి వెంకటరెడ్డి, జూలా వెంకటేశ్వర్లు, బోడా వీరన్న, రజబ్‌అలీ కుటుంబ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

సేంద్రియ ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం

మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసిన పంట ఉత్పత్తుల వినియోగం వల్ల మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం స్థానిక గ్రాండ్ గాయత్రి హోటల్‌లో జరిగిన మామిడి పండ్ల కొనుగోలు, అమ్మకందారుల సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలు మాత్రమే కాదని మన మంతా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చామన్నారు. వ్యవసాయాన్ని మరిచిపోతే మన అస్తిత్వం కోల్పోతామన్నారు. వ్యవసాయం ఉంటేనే మనకు ఆహార భద్రత ఉంటుందన్నారు. ఎరువులు, మందులు వాడకుండా పండించిన వ్యవసాయ పంటలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. మార్కెట్‌లో రైతులకు మంచి రేటు అందించాలని, రైతులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రైతు ఒత్తిడితో తన పంట విక్రయించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మంజిల్లాలో వారం రోజుల్లో మామిడి పండ్ల విక్రయం కోసం తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు నేరుగా వినియోగదారులకు పండ్లు విక్రయించవచ్చునన్నారు. రాబోయే సంవత్సరంలో మార్కెటింగ్ సీజన్ సమయానికి జిల్లా మంత్రితో చర్చించి శాశ్వతంగా మామిడి పండ్ల మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. మధ్య వర్తులను వీలైనంత మేరకు తగ్గిస్తూ అధిక లాభం రైతులకు చేకూరేలా కృషి చేస్తామన్నారు. అనంతరం సమావేశానికి సంబంధించిన బ్రోచర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అధికారులు మామిడి సాగు, కోత, సస్యరక్షణ, మార్కెటింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, హార్టికల్చర్ జెడి బాబు, ఆపేడ మేనేజర్ నాయుడు, యూనివర్సిటీ డైరెక్టర్ కిరణ్, రైతునాయకులు నల్లమల వెంకటేశ్వర్లు, గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ అలీమ్, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎంవి మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హార్టికల్చర్ అధికారులు వేణు. నగేష్, విష్ణు, అపర్ణ, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అడవులు ధ్వంసం చేస్తే కఠిన చర్యలు

అటవీశాఖ జిల్లా అధికారి కృష్ణగౌడ్

ప్రజాపక్షం/చండ్రుగొండ : పోడు భూముల పేరుతో అడవులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ జిల్లా అధికారి కృష్ణ గౌడ్ హెచ్చరించారు. గురువారం చండ్రుగొండ రేంజ్ పరిధిలో అడవులను, ప్లాంటేషన్లను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక రేంజ్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ అడవి జంతులను వేటాడితే వారిపై కఠినంగా చర్యలు తీసురంటామన్నారు. పర్యాటక కేంద్రంపై అటవీ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలతో పాటు ఆదాయ వనరులు సమకూరుతాయన్నారు. పర్మినెంట్ అటవీ భూమికి ట్రెంచులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోడు నరికే వారికి అటవీ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోడు పట్టాలు ఎక్కువగా ఇచ్చామని గుర్తు చేశారు. భవిష్యత్ తరాల కోసం అడవుల్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఆయన వెంట అటవీ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు, రేంజర్ ఎల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు

ప్రజాపక్షం/కొణిజర్ల : అమరుల స్ఫూర్తితో ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు యర్రా బాబు పేర్కొన్నారు. కొణిజర్ల సిపిఐ కార్యాలయంలో గురువారం రజబ్ ఆలీ వర్ధంతిని నిర్వహించారు. రజబ్ ఆలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా యర్రా బాబు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు నిస్వార్థంగా సుధీర్గకాలంగా శాసనసభ్యుడిగా చేసిన మహానేత రజబ్ ఆలీ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని నాడు నిజాంకు వ్యతిరేకంగా భూమికోసం , భుక్తికోసం జరిగి తెలంగాణా రైతాంగ సాయుధపోరాటంలో పాల్గొన్నారన్నారు. గిరిజనుల పోడు భూముల పోరాటంలో ప్రత్యక్షంగా నాయకత్వం వహించారని తెలిపారు. కార్యక్రమంలో గొడ్డుగొర్ల శ్రీను, రైతుసంఘం నాయకులు తండు సోమయ్య, కొమ్మిన్ని వెంకయ్య, చింతల ఆదిరెడ్డి, దొడ్డపునేని వెంకటేశ్వర్లు, కొల్లి లక్ష్మయ్య, షేక్ సైదులు, ఎండి షారా పాల్గొన్నారు.

సుజాతనగర్ : మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో రజబ్ అలీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, కొమరి హనుమంతరావు, మాజీ ఎంపీటీసీ మూడ్ గణేష్, విద్య కమిటీ చైర్మన్ కొమరి కృష్ణ, మండే నాగేశ్వరావు, కత్తి వెంకన్న, జోనబోయిన కొమరయ్య, ఆకుల వెంకన్న, దొడ్డ వెంకన్న, భూక్య రవి, భూష్కని నరేష్, కత్తి రాములు, గుర్రం సత్యం, ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు కలగొద్దు

ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు బస్టాండ్ తనిఖీ

ప్రజాపక్షం/ఇల్లందు: ఇల్లందు ఆర్‌టిసి బస్టాండ్‌ను ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికులు, ఆర్‌టిసి ఉద్యోగులతో మాట్లాడారు. ప్రతీ రోజూ ప్రయాణికులు వెళ్లే సంఖ్య, బస్టాండ్‌లోని కార్గో , పార్సిల్ , శానిటేషన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, బస్టాండ్ ప్రాంగణంలో దుఖాణాల్లో అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌టిసి అధికారులకు సూచించారు. బస్టాండ్‌లో వేసవి దృష్ట్యా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు శుభ్రంగా వుండేటట్టు చూడాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల రాము, మదుగు సాంబమూర్తి, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, డి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వంటగ్యాస్ ధర పెంపు దుర్మార్గం : సిపిఐ

ప్రజాపక్షం/చర్ల : వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్రప్రభుత్వం పెంచడం దుర్మార్గమని వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా చర్ల మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద,మధ్య తరగతి, సామాన్య ప్రజలపై భారం మోపడానికి వంట గ్యాస్, పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచడం సరైంది కాదని, పేదలు, మహిళలపై గ్యాస్ భారం పెంచుతున్నారని మండిపడ్డారు. నరేంద్రమోడి ప్రధానిగా 11 సంవత్సరాల కాలంలో అనేక సార్లు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారని, పేదల జీవన ప్రమాణాలు దెబ్బతీసే విధంగా పాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, కణితి మంగమ్మ, కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీ నారాయణ, కోడిరెక్కల రాజారావు, కల్లూరి సీతారాములు, మునిగిల రామారావు, కట్టం నాగేశ్వరరావు, నాగరాజు, నర్సింహారావు, రమణ, మహేష్, తేజ, వెంకట్రావు, శ్రీను, వెంకటేష్, మోహన్ రావు, సత్యనారాయణ, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు : కేంద్రం ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చండ్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తను ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి పేదోడి కష్టార్జితాన్ని తన మిత్రులైన ఆదానీ అంబానీ లాంటి అనేక కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టటమే తన ధ్యేయంగా పెట్టుకొని పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు గ్యాస్ ధరలు అనేకమార్లు పెంచి మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లే విధంగా చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. సామాన్య ప్రజానీకాని నడ్డి విరిచే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఒకటేసారి 50 రూపాయలు పెంచి సామాన్య పేద మధ్య తరగతి కుటుంబాలకు ఇబ్బందులు చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. నాగుల్ మీరా, సిపిఐ నాయకులు యాలంకి మధు, వల మల్ల సామేలు, ఎస్‌కె చాంద్‌పాషా, నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్, షేక్ బుడెన్ పాషా, శివ, గార్లపాటి రమణయ్య, చీమకుర్తి సంతోష్, నరేష్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులు స్థాయికి మించి వైద్యం చేస్తే చర్యలు

ప్రజాపక్షం/జూలూరుపాడు : జూలూరుపాడు మండల కేంద్రంలోని పాపకొల్లు గ్రామంలో నడుపుతున్న ప్రైవేట్ క్లినిక్‌ను, ఎన్‌సిడిపిఒ డాక్టర్ మధువరన్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన క్లినిక్ లో ఉపయోగిస్తున్న మందులు, సిరంజులు, ప్రెస్క్రిప్షన్లు తదితర వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు పాపుల్లోని క్లినిక్ ను తనిఖీ చేసినామని క్లినిక్ డాక్టర్ శ్రీనివాస చారి వైద్య విధానం పై ఆరా తీశామనీ, సీజ్ చేస్తున్నట్లు నోటీస్ పంపిస్తామని జవాబు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. క్లినిక్ లో హైడోస్ యాంటిబయాటిక్స్ స్టెరాయిడ్స్ ఉపయోగిస్తున్నట్లు గుర్తించామని ఎసెన్షియల్ కండిషన్స్, ఇంజక్షన్ ఫార్మ్స్ గుర్తించామని ఇవన్నీ పరిశీలించిన తర్వాత స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్లుగా నిర్ధారణకు వచ్చినట్లు చెప్పారు. సదరు ఆర్‌ఎంపికి నోటీస్ జారీ చేస్తామని వివరణ ఇవ్వాల్సి ఉంటుందని పరిశీలించిన అంశాలను డిఎంఅండ్‌హెచ్‌ఓకు అందజేస్తామన్నారు. గ్రామాల్లో వైద్యం చేస్తున్న వారు ఎవరైనా స్థాయికి మించి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్రీడ

సాల్ట్, డేవిడ్ మెరుపులు

చిన్నస్వామి మైదానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాపార్డర్ కుప్పకూలింది. టర్నింగ్ పిచ్ మీద ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్లు రెచ్చిపోవడంతో పెవిలియన్‌కు క్యూ కట్టారు. పవర్ ప్లేలో ధాటిగా ఆడిన ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(37) టాప్ స్కోరర్. పవిప్రజ్ నిగమ్ బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడిన రజత్ పటిదార్ (25), విరాట్ కోహ్లీ(22)లు విఫలమయ్యారు. అయితే.. టిమ్ డెవిడ్37 నాటౌట్) మెరుపు బ్యాటింగ్‌తో బెంగళూరును ఒడ్డున పడేశాడు. డెత్ ఓవర్లలో రెచ్చిపోయిన అతడు 2 ఫోర్లు, 4 సిక్సర్లు బాది జట్టు స్కోర్ 160 దాటించాడు. డేవిడ్ అద్భుత హిట్టింగ్‌తో ఆర్సీబీ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. 210 పరుగుల లక్ష్యాన్ని ఉఫ్ మంటూ ఉదేసిన ఢిల్లీని బెంగళూరు నిలువరిస్తుందా? అనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.

టాస్ ఓడిన బెంగళూరు ఇన్నింగ్స్‌ను ధాటిగా మొదలు పెట్టింది. ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(37) తనదైన శైలిలో బౌండరీలతో ఢిల్లీ బౌలర్ల గుండెల్లో గుబులు రేపాడు. హడలెత్తించాడు. మిచెల్ స్టార్క్ వేసిన 3వ ఓవర్లో రెచ్చిపోయిన అతడు తొలి బంతిని సిక్సర్‌గా మలిచి ఆ తర్వాత 4, 4, 6, 4 బాది 30 పరుగులు రాబట్టాడు. అ తర్వాత అక్షర్ బౌలింగ్‌లో విరాట్ సిక్సర్ బాది స్కోర్ 60 దాటించాడు. అయితే.. ఆ తర్వాత బంతికే సింగిల్ తీసే క్రమంలో సాల్ట్ కోహ్లీ నిరాకరించాడు. అభిషేక్ పొరెల్ విసిరిన బంతి అందుకున్న రాహుల్ వికెట్లను గిరాటేశాడు. దాంతో,61 వద్ద ఆర్సీబీ తొలి వికెట్ పడింది. ఆ కాసేపటికే ముకేశ్ కుమార్ బౌలింగ్‌లో దేవ్‌దత్ పడిక్కల్(1) ఔటయ్యాడు. ఆపద్భావంపుడిలా ఆదుకునే కోహ్లీ.. విప్రజ్ నిగమ్ బౌలింగ్‌లో సిక్సర్‌తో జోరు పెంచాడు. కానీ, అదే ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయి మిచెల్ స్టార్క్‌కు దొరికాడు. అంతే.. అక్కడి నుంచి ఆర్సీబీ స్కోర్ వేగం తగ్గిపోయింది.

కుల్దీప్ రాకతో.. ఇక 10వ ఓవర్ తర్వాత బంతి టర్న్ కావడంతో కుల్దీప్ యాదవ్ రంగంలోకి దిగాడు. అతడి బౌలింగ్‌లో జితేశ్ శర్మ(4), కెప్టెన్ రజత్ పటిదార్(25)లు ఒకే తరహాలో ఔట్ కావడంతో ఆర్సీబీని మరింత కష్టాల్లో పడింది. 116 వద్దే ఆరు కీలక వికెట్లు పడడంతో ఒకదశలో ఆ జట్టు 130 కొట్టడమే గగనం అనిపించింది. అయితే.. టిమ్ డేవిడ్ (37 నాటౌట్: 20 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లు) క్రీజులోకి వచ్చాక సీన్ మారింది. అప్పటిదాకా జోష్‌లో ఉన్న ఢిల్లీ ఆటగాళ్లను కంగారు పెట్టిస్తూ.. అక్షర్ పటేల్ వేసిన 19వ ఓవర్లో సిక్సర్ బాది స్కోర్ 130 దాటించాడీ హిట్టర్. ఆ తర్వాత బంతిని కవర్ డ్రైవ్‌తో ఫోర్ వచ్చింది. నాలుగో బంతిని సిక్సర్‌గా మలిచాడు. ముకేశ్ కుమార్ వేసిన 20వ ఓవర్లో.. రెండు సిక్సర్లు, ఫోర్ బాది జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు.

సీఎస్కే కెప్టెన్‌గా మళ్లీ ధోని

సీఎస్కే కెప్టెన్‌గా మరోసారి మహేంద్ర సింగ్ ధోనిని ఎంపిక చేసినట్లు చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం ప్రకటించింది. రుతురాజ్ గైక్వాడ్ గాయపడటంతో ఈ సీజన్ మొత్తానికి ఎంఎస్ ధోని సారథ్యం వహిస్తారని సీఎస్కే ఫ్రాంచైజీ వెల్లడించింది. ప్రస్తుతం కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా తప్పుకున్న నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఎంఎస్ ధోని కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మోచేయి ఫ్రాక్చర్ కారణంగా మొత్తం టోర్నమెంట్ నుంచి వైదొలగినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఎంఎస్ ధోని సీఎస్కేకు సారథ్యం వహిస్తాడు. కేకేఆర్ తో మ్యాచ్ ముందు గురువారం సీఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గైక్వాడ ఆడలేడనే సందేహం ఉంది కానీ చివరి క్షణంలో రుతురాజ్ గైక్వాడ ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించబడింది. రుతురాజ్ గైక్వాడ్ టాస్ కోసం మైదానంలోకి వచ్చాడు. కానీ గాయం వల్ల రుతురాజ్ మ్యాచ్‌లో ఇబ్బంది పడినట్లు కనిపించింది. గాయం కారణంగా రుతురాజ్ గైక్వాడ్ సీఎస్కే తరపున ఆడలేడని తెలిసింది.

2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్

ఆరు జట్లతో టీ20 ఫార్మాట్

2028 సంవత్సరంలో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్ క్రీడల్లో .. క్రికెట్‌ను ప్రవేశపెడుతున్నారు. ఆ మెగా ఈవెంట్‌లో మహిళల, పురుషులకు చెందిన ఆరేసి జట్లు పాల్గొననున్నాయి. దీన్ని ఒలింపిక్ కమిటీ బుధవారం కన్ఫర్మ్ చేసింది. దాదాపు శతాబ్దం కాలం నుంచి ఒలింపిక్స్‌లో క్రికెట్ లేదు. చివరిసారి 1900వ సంవత్సరంలో పారిస్‌లో జరిగిన క్రీడల్లో క్రికెట్ ఆడారు. అప్పుడు బ్రిటన్, ఫ్రాన్స్ జట్ల మధ్య రెండు రోజుల మ్యాచ్ జరిగింది. టీ20 ఫార్మాట్‌లో ఆరు జట్లతో క్రికెట్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహిళల, పురుషుల విభాగాల్లో క్రికెట్ ఆడనున్నారు. ప్రతి విభాగంలోనూ 90 మంది అథ్లెట్ల కోటాను నిర్ధారించారు. ప్రతి జట్టు 15 మంది సభ్యుల బృందాన్ని ప్రకటించే అవకాశం ఉంది. అంతర్జాతీయ క్రికెట్ మండలిలో మొత్తం 12 పూర్తి సభ్యత జట్లు ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, ఇండియా, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్, జింబాబ్వే దేశాలు ఉన్నాయి. వీటితో పాటు 94 అసోసియేట్ సభ్య దేశాలు ఉన్నాయి. ప్రస్తుతం టీ20 ఫార్మాట్‌లో పురుషుల విభాగంలో ఇండియా, మహిళల విభాగంలో న్యూజిలాండ్ ప్రపంచ విజేతలుగా ఉన్నాయి. ఈవెంట్ ప్రోగ్రామ్‌ను, అథ్లెట్ కోటాను .. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదం తెలికింది. లాస్ ఏంజిల్స్‌లో జరిగే క్రీడల్లో కొత్తగా అయిదు ఆటలకు అవకాశం కల్పించారు. క్రికెట్‌తో పాటు బేస్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోసీ, స్క్వాష్‌లకు అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. క్రికెట్ మ్యాచ్‌లు జరిగే వేదికలను ఇంకా కన్ఫర్మ్ చేయలేదు. ఒలింపిక్స్ సమీపిస్తున్న సమయలో షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు చెప్పారు.

LA 2028

రీల్

12న 'విశ్వంభర' ఫస్ట్ సింగిల్

టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో విశ్వంభర ఒకటి. ఈ సినిమా కోసం మెగా అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే గత ఏడాది దసరా కానుకగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి కీలక అప్‌డేట్‌ను వెల్లడించారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఏప్రిల్ 12న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. రామ రామ అంటూ ఈ ఫస్ట్ సింగిల్ రాబోతుండగా.. ఈ సందర్భంగా బాల హనుమాన్‌లతో చిరంజీవి ఉన్న కొత్త పోస్టర్‌ను పంచుకుంది. మరోవైపు ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు తెలుస్తుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు.

కలెక్టర్ అవ్వాలనుకున్నా

రాశీఖన్నా

ఒక్క సినిమా హిట్ వాళ్ల జీవితాన్నే మార్చేస్తుంది. తాజాగా కలెక్టర్ కాబోయే హీరోయిన్ అయిందన్న విషయంలో రాశీఖన్నా విషయంలో మాత్రం చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 'ఊహలు గుస గుసలాడే' చిత్రంతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు కొన్నాళ్ల పాటు తిరుగు లేకుండా అవకాశాలు బాగానే అందుకుంది. వాటిలో సక్సెస్‌లు చూస్తే పెద్దగా కనిపించవు. రాశీ గొప్ప పెర్ఫార్మర్ కాదు. కానీ అందం.. అభినయంతోనే రాశీకి ఇండస్ట్రీ అవకాశాలిచ్చింది. కానీ ఆ ఛాన్సులను సక్సెస్‌లుగా మార్చుకోలేక పోయింది. దీంతో కోలీవుడ్‌కి టర్నింగ్ తీసుకుంది. అక్కడ నుంచి ఇప్పుడు బాలీవుడ్‌లో కొనసాగుతుంది. ప్రస్తుతం కోలీవుడ్... బాలీవుడ్ రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ సినిమాలు చేస్తోంది. అయితే డాక్టర్ వృత్తిపై మక్కువతో సినిమాను తాను చాలా చులకనగా చూసినట్లు తెలిపింది. ఐఏఎస్ అవ్వాలని కలలుకన్నాను. బాగా చదివాను. ఈ క్రమంలోనే నటన అంటే అభద్రతా భావాన్ని ఏర్పరుచుకున్నాను. నటనను చాలా చిన్నగా చూసాను. ఎవరూ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వస్తే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. చూసే విధానం వేరుగా ఉంటుంది. అందుకే అలా భావించానమో. కానీ ఇదంతా తప్పు అని తర్వాత తెలుసుకున్నాను. ఎన్ని సవాళ్లు ఎదుర్కుంటే? అంతగా రాటు దేలుతాం. ఆ అనుభవం జీవితంలో పైకి ఎదగడానికి ఎంతో దోహద పడుతుందని తెలిపింది.

'పూరి సేతుపతి' ప్రాజెక్ట్‌లో టబు!

టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు బ్లాక్ బస్టర్‌లతో పాటు ఇండస్ట్రీ హిట్‌లను అందించిన పూరి ప్రస్తుతం సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలోనే విజయ్ సేతుపతితో చేతులు కలిపాడు. 'పూరి కనెక్ట్స్' ఈ సినిమాను నిర్మించనుండగా.. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో ముఖ్య పాత్రలో టబు నటించబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం తాజాగా పోస్ట్ పెట్టింది. టబు ఇందులో నెగిటివ్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జూన్‌లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

కష్టజీవి పక్షానే కవి ఉండాలి

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : అభ్యుదయ కవిత్వం సమాజంలో ఇంకా సజీవంగానే ఉందని, కవి ఎప్పటికీ కష్ట జీవిపక్షాన్నే ఉండాలని, కవిత్వం ప్రజల భాషలోనే ఉండాలని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ అన్నారు. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవం హనుమకొండలోని ఆదర్శ న్యాయ కళాశాలలో అరసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.పల్లేరు వీరాస్వామి అధ్యక్షతన గురువారం జరిగింది. సభకు ముఖ్య అతిథిగా అంపశయ్య నవీన్ విచ్చేసి మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో బ్రిటిష్ వలసవాద దోపిడీకి, అణిచివేతకు వ్యతిరేకంగా తమ కలాలను ఎక్కుపెట్టడానికి, ప్రజల్ని చైతన్య వంతం చేయడానికి ఏప్రిల్ 9, 10 లలో 1936లో లక్నోలో జరిగిన అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం ఏర్పడిందన్నారు. అరసం పునాదులు 1935లోనే లండన్‌లో పడ్డాయని గోపీచంద్, శ్రీ శ్రీ, తాపీధర్మారావు లాంటివాళ్ళు అరసంలో పనిచేశారని చెప్పారు. విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ కవి, విమర్శకులు ఆచార్య బన్న ఐలయ్య మాట్లాడుతూ నాడు లక్నోలో జరిగిన ప్రారంభసభలో పాల్గొన్న జవహర్లాల్ నెహ్రూ కవిత్వం అనేది పాపం, పుణ్యం, పునర్జన్మ నుండి బయట పడాలని, మనిషి కేంద్రంగా కవిత్వం ఉండాలన్న మాటలను గుర్తుచేస్తూ నాడు రవీంద్రనాథ్ ఠాగూర్, ములక రాజ్ ఆనంద్, గోపీచంద్, శ్రీ శ్రీ, గురజాడ అప్పారావ్ లాంటి వాళ్ళు చరిత్రను మలపుదిప్పడంలో కీలక భూమిక పోషించారన్నారు .అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ మాట్లాడుతూ దేశంలో నాడు ఏ పరిస్థితులు ఉన్నాయో ఇప్పటికీ అవే పరిస్థితులున్నాయని, మతోన్మాదానికి వ్యతిరేకంగా, ఫాసిజానికి వ్యతిరేకంగా కవులు తమ గళాలను విప్పాలన్నారు. స్వాతంత్ర్యం సాధించి 75 ఏళ్ళు దాటినా ఇంకా అణిచివేత కొనసాగుతుందని, భారత రాజ్యాంగాన్ని ఇంకా పటిష్టం చేయాల్సిందిపోయి దానికి పాలకులు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లేరు వీరస్వామి రచించిన 'వీక్షణాలు', కెవిఎల్ రచించిన 'కామ్రేడ్ లింగమ్మ' పుస్తకాన్నిఅంపశయ్య నవీన్, ఆచార్య బన్న ఐలయ్య ఆవిష్కరించారు. పుస్తకసమీక్ష అరసం ఉపాధ్యక్షురాలు చందనాలు సుమిత్ర చేశారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక కారదర్శి కెవి ఎల్, ప్రముఖరచయిత్రి అనిశెట్టి రజిత, నిధి, బూర బిక్షపతి, బూర విద్యాసాగర్, డాక్టర్ పాంచాల్ రాయ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఏరుకొండ జయ శంకర్, హనుమకొండ భారత్ బచావో చైర్మన్ రామ బ్రహ్మం, వెంగల్ రెడ్డి, కోడేం కుమారస్వామి, డాక్టర్ వెంకటి, కాసర్ల రంగారావు, బండిసూర్యనారాయణ, వెంకటయ్య, గుడికందుల ప్రకాష్, గజ్జెల స్వరూప, మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రం నిర్వాహకులుగా డాక్టర్ మార్క శంకర్ నారాయణ వ్యవహరించారు.

'జిఒ 129'ను సవరించాలి

షరతులు లేకుండా విఆర్‌ఒలను తీసుకోవాలి

మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్కకు వినతిపత్రం అందజేసిన ఉద్యోగ సంఘాల జెఎసి

ప్రజాపక్షం/హైదరాబాద్: రద్దయిన విఆర్‌ఒల సమస్యలను పరిష్కరించాలని, రెవెన్యూ శాఖ జారీ చేసిన జిఒ 129ను సవరించి, ఎటువంటి షరతులు లేకుండా రద్దయిన ప్రతి విఆర్‌ఒను యథావిధిగా రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస రావు, టివిఆర్‌ఒ జెఎసి చైర్మన్ గోల్కొండ సతీష్, జెఎసి ప్రతినిధి బృందం మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ధనసరి అనసూయ సీతక్కలను వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ దాదాపుగా 20 సంవత్సరాల అనుభవం కలిగిన విఆర్‌ఒలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకుంటూ, వారి గత సేవను పరిగణనలోకి తీసుకోకుండా సర్వీసును జీరో చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. గోల్కొండ సతీష్ మాట్లాడుతూ జిఒ 129 సవరణతో ప్రభుత్వానికి ఎటువంటి అదనపు ఆర్థిక భారం ఉండబోదని స్పష్టం చేశారు. చిన్న, చిన్న సాంకేతిక లోపాలను సవరించడం ద్వారా రద్దయిన విఆర్‌ఒలు మరింత చురుకుగా సేవలను అందిస్తారన్నారు. అవగాహన లేని అధికారుల సలహాలతో జిఒలు జారీ చేయడం సరికాదని, ఈ జిఒలో ఉన్న లోపాలను సవరించి, రద్దయిన విఆర్‌ఒలకు న్యాయం చేయాలని కోరారు. మంత్రులను కలిసిన వారిలో జెఎసి కో చైర్మన్ సదానంద గౌడ్, డిప్యూటీ సెక్రెటరీ ముజీబ్, నాయకులు సత్యనారాయణ, మణిపాల్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, కృష్ణ యాదవ్, రామారావు, హరాలే సుధాకర్ రావు, పల్లెపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాల కూట విషం (మొదటి పేజీ తరువాయి)

35 వేల లీటర్ల వరకు అమ్ముతున్నారు. మిగతా పాలు ఎలా సమకూరుతున్నాయంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో అశ్వరావుపేట, ఖమ్మంతో పాటు పలు ప్రాంతాల్లో కల్తీపాల వ్యాపారం గుట్టురట్టయ్యింది. దీంతో కల్తీదారులే పాలను ఎలా తయారు చేసే విధానం చెబుతుంటే విస్తుపోయే నిజాలు వెలుగులోనికి వచ్చాయి. మరో ప్రక్క పొదుగు దగ్గరే పాలు పిండి ఇస్తున్నారంటూ కొనుగోలు చేసేందుకు ఎగబడే వారు కొద్దిరోజుల తర్వాత పాలల్లో తేడా ఉంది శాస్త్రీయంగా వాటిని విగరగొట్టే ప్రయత్నం చేసినా విరగడం లేదని, అవి ఖచ్చితంగా కల్తీయే అని మొత్తుకుంటున్న సందర్భాలు లేకపోలేదు. అన్ని రకాల ఉత్పత్తులకు మించి వినియోగం సుమారు 1 లక్ష లీటర్ల వరకు తేడా ఉండటంతో తీవ్ర అనునాలకు తావిస్తోంది.

కల్తీ జరిగేది ఇలా

కల్తీపాలం కోసం 100 లీటర్ల నీటిలో సుమారు 5 నుండి 6 కేజీల యూరియాను కలుపుతారు. దీంతో ఆ మిశ్రమం పాలలాగా తెల్లగా మారుతుంది. 250 గ్రాముల నుండి 300 గ్రాముల డిటర్జెంట్, 10 గ్రా. రిఫైండ్ ఆయిల్ లేదా పామాయిల్ కలుపుతారు. పాల వాసన రావడం కోసం కొన్ని రకాల రసాయానాతో తయారు చేసిన పౌటర్ కలుపుతుంటారు. ఇలా 40 లీటర్ల విషపూరిత పాలను తయారు చేసుకుని 50 నుండి 60 లీటర్ల అసలైన పాలలో కలిపి కల్తీతో తయారు చేస్తుంటారు. ఇవి కల్తీయా, స్వచ్ఛమైన పాలా అని కనిపెట్టేందుకు సుదీర్ఘ కాలం పాడిపరిశ్రమలో మెలిగిన వారికి కూడా అంత సులువుగా అంతుపట్టదు. మరో ప్రక్క 20 లీటర్ల పల్చని పాలలో సగం ప్రక్కకు పెట్టి మిగిలిన పది లీటర్లలో యూరియా, సన్‌ఫ్లవర్ ఆయిల్ కలిపి గ్రైండ్ చేస్తారు. అవి చిక్కగా మారుతాయి. మిగిలిన పాలను కూడా వీటిలో కలిపేసి చిక్కని పాలంటూ లీటర్ రూ.85 నుండి రూ.90 వరకు అమ్ముతున్నారు. పట్టణస్థాయి అంతకు పై ఉన్న ప్రాంతాల్లో ఈ పాలే అధికంగా అమ్మకాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. నిజమైన పాలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండటంతో ప్రజలు అనుమానించే పరిస్థితి లేదు. ఎక్కువ సమయం నిల్వ ఉండేందుకు కూడా సోడా, హైడ్రోజన్ పెరాక్సైడ్ వంటివి కలుపుతున్నారు. ఈ తరహా పాలు జిల్లాలో నిత్యం 1 లక్ష లీటర్ల పైనే అమ్మకాలు సాగుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వ్యాపారుల కక్కుర్తి కారణంగా ప్రజలు రోజురోజుకి విషపూరితంగా మారి ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఉంది. ఇదిలా ఉండగా జిల్లాల్లో ఎక్కడా పాలతనిఖీలు పెద్దగా జరగడం లేదనే వాదన బలంగా ఉంది.

తనిఖీలు నిర్వహిస్తాం

జిల్లాలోని కొత్తగూడెం, భద్రాచలంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాలు, స్వీట్స్, నెయ్యి తదితరాల వాటిపై తనిఖీలు నిర్వహించాం. వాటిలో ఎక్కడా లోపాలు తారసపడలేదు. ఈ మధ్యకాలంలో ఖమ్మంలో చోటు చేసుకున్న ఉదంతంపై తనిఖీలు నిర్వహించి షాంపిల్స్ పరీక్షలకు పంపించాం. జిల్లా వ్యాప్తంగా మరో నాలుగైదు రోజుల్లో తనిఖీలు నిర్వహిస్తాం. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందేందుకు కృషి చేస్తున్నాం. కల్తీలు చేసే వారిని ఉపేక్షించేది లేదు.

రాయిపూడి కిరణకుమార్
(ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆహారభద్రతాధికారి)

16న విచారణ

(మొదటి పేజీ తరువాయి)

చెల్లుబాటును ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆమ్ ఆద్మీపార్టీ నాయకుడు అమానతుల్లాఖాన్, పౌరహక్కుల రక్షణ సంఘం (ఎపిసిఆర్), అర్షద్ మదానీ, సమస్త కేరళ జమైతుల్ ఉలేమా, అంజుమన్ కదరీ, తయ్యబ్ ఖాన్ సల్మానీ, మహ్మద్ షఫి, మహ్మద్ ఫజ్లుర్ హీమ్, ఆర్ఎఫ్‌డి నాయకుడు మనోజ్ కుమార్ ఝా దాఖలు చేసిన పిటిషన్లపై కూడా సుప్రీంకోర్టు విచారణ జరుపుతుంది. ఐతే ఈ బిల్లును సవాలు చేస్తూ మరికొన్ని పిటిషన్లు కూడా సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. వాటిని కూడా విచారణ పరిధిలోకి తీసుకువచ్చేవిధంగా జాబితాలో చేర్చవలసి ఉందని సుప్రీంకోర్టు వెబ్‌సైట్ పేర్కొంది. ఈనెల 8వ తేదీన కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేవియేట్‌ను దాఖలు చేసింది. ఈ విషయంలో ఎలాంటి ముందస్తు ఉత్తర్వులు జారీ చేయవద్దని సుప్రీంకోర్టును కోరింది. విచారణ చేయకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకూడదనేది కెవియట్ ఉద్దేశం. కేంద్ర ప్రభుత్వం గడచిన మంగళవారంనాడు వక్ఫ్ సవరణ చట్టంపై నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లు–2025 పై ఈనెల 5వ తేదీన రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ బిల్లును లోక్‌సభలో 288 మంది సభ్యుల మద్దతుతో ఆమోదం పొందగా, 232 మంది ఎంపీలు వ్యతిరేకించారు. రాజ్యసభలో ఈ బిల్లుకు 128 మంది మద్దతు తెలియజేయగా, 95 మంది వ్యతిరేకించారు. అఖిలభారత ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్‌బి), జమైత్ ఉలేమా ఇ హింద్, ద్రవిడ మున్నేట్ర కజగం, కాంగ్రెస్‌లకు చెందిన ఎంపీలు ఇమ్రాన్ ప్రతిపగ్ఢి, మహ్మద్ జావేద్ ఇతర ముఖ్యులు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసినవారిలో ఉన్నారు. సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ జమైత్ ఉలేమా ఇ హింద్ తరపున సుప్రీంకోర్టులో వాదనలు చేపడుతున్నారు. ఈ పిటిషన్లను పరిశీలించి విచారణకు తీసుకోవాల్సిందిగా కోరినప్పుడు ఈనెల ఏడో తేదీన భారత ప్రధాన న్యాయమూర్తి సారథ్యానగల ధర్మాసనం ఆయనకు పూర్తి భరోసా ఇచ్చింది. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ, డిఎంకె పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ.రాజా ద్వారా ఆ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దేశవ్యాప్తంగా అనేకమంది వ్యతిరేకిస్తున్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంటులో ఆమోదించింది. ఆదరాబాదరాగా ఈ చట్టాన్ని అమలు చేయడం వల్ల తమిళనాడులో 50 లక్షలమంది ముస్లింల హక్కులకు భంగం కలుగుతుందని డిఎంకెపార్టీ సుప్రీంకోర్టుకు తన పిటిషన్‌లో తెలియజేసింది. ఈనెల 6వ తేదీన అఖిలభారత ముస్లిం పర్సనల లా బోర్డు సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసింది. పార్లమెంటు ఆమోదించిన బిల్లును ఎఐఎంపిఎల్‌బి తీవ్రంగా వ్యతిరేకిస్తోందని బోర్డు అధికార ప్రతినిధి ఎస్‌క్యూర్.ఇలియాస్ చెప్పారు. ఈ బిల్లు కేవలం ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడం మాత్రమేకాకుండా రాజ్యాంగంలోని 25, 26 అధికరణలద్వారా లభించిన హామీలను కూడా కాలరాస్తోందని డిఎంకె పేర్కొంది.

రాజ్యాంగంలోని ఈ రెండు అధికరణలు దేశంలో పౌరుల మానసిక స్వేచ్ఛకు, మత ప్రచార హక్కులకు భరోసా ఇస్తున్నాయి. ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా ఫజ్లుర్ రెహీం ముజద్దిది ద్వారా న్యాయవాదులు ఎం.ఆర్.షంషద్, తల్హా అబ్దుల్ రెహ్మాన్‌లు సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తారు.

అమెరికాతో చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి వైరుధ్యాలూ లేవని, ఎలాంటి సరిహద్దు సమస్యలూ లేవని కూడా ఆయన స్పష్టం చేశారు. యూరప్–చైనా రెండూ అతిపెద్ద వాణిజ్యభాగస్వాములని ఆయన చెప్పారు. అదేవిధంగా ఈ విషయంపై చైనా వాణిజ్యమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి హే యెంగ్ క్విన్ గురువారంనాడు పత్రికాగోష్ఠిలో మీడియా అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. సుంకాల విషయంలో ఎవరికీ భయపడేదిలేదని, ఈ విషయంలో చైనా చాలా స్పష్టమైన, స్థిరమైన వైఖరితో వ్యవహరిస్తుందని క్విన్ చెప్పారు.